7-7Pg1exHMNWJQE.qxd:7-7Pg1exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1

ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 158 పేజీలు: 16 వెల: 8.00

తుపాకితో కాల్చుకొని అగ్నివీర్ ఆత్మహత్య
పిడుగుల వాన.. 24 గంటల్లో 9 మంది మృతి
5లో

అధికారులతో ఓ కమిటీ, మంత్రులతో మరో కమిటీ

రెండు దశల తర్వాత అవసరమైతే సిఎంల చర్చలు

డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికోసం అదనపు డిజలతో సమన్వయ కమిటీ

చంద్రబాబు, రేవంత్ బృందం మధ్య గంటన్నర పైగా సాగిన చర్చలు

మీడియాకు వివరాలు వెల్లడించిన భట్టి విక్రమార్క, సత్య ప్రసాద్


శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సమావేశమైన సిఎంలు చంద్రబాబు, రేవంత్, ఏపి మంత్రి అనగాని సత్యప్రసాద్

## హైదరాబాద్‌లో కొన్ని భవనాలు ఇవ్వండి: చంద్రబాబు
### ఉన్న స్థిరాస్తులన్నీ తెలంగాణవే: రేవంత్
### ఐదు గ్రామాలపై ఎపి సానుకూల స్పందన!
### ఆసక్తికరంగా సాగిన ఎపి, తెలంగాణ సిఎంల సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై6:** శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమా వేశం ఆసక్తికరంగా సాగింది. గంటా 45 నిమిషాల పాటు సాగింది. నిర్ణీత సమయం 6 గంటలకే సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశ ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా ప్రజాభవన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పరిశ్రమలు,ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,సిఎస్ శాంతికుమారి,పలువురు ఐఎఎస్ అధికా రులు వరుసగా చేరుకున్నారు. ఆరు గంటల సమయానికి ఎపి సిఎం చంద్రబాబునాయుడు ప్రజాభవన్‌కు చేరుకోగానే సిఎం రేవంత్,డిప్యూటీ సిఎం భట్టి,తెలంగాణ మంత్రులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బొకేలు అందజేసి నమస్కారాలు చెప్పి ప్రజాభవన్‌లోకి తీసుకెళ్లారు. సమావేశ మందిరంలో ఇరు ముఖ్యమంత్రులు ఒకరినొకరు శాలువలతో సత్కరించుకుని బహుమతులను >>2

# విభజన సమస్యలపై 3 కమిటీలు


మీడియాతో మాట్లాడుతున్న తెలంగాణ డి.సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై6:** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ ఆసక్తికరంగా సాగింది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న విభజన అంశాల పరిష్కారం కోసం ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి సమావేశం కావడం తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఆసక్తిని నెలకొల్పింది. శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో గంటా 45 నిమిషాలపాటు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. సిఎంల సమావేశం ముగిసిన అనంతరం తెలంగాణ,ఏపీ మంత్రులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహిం చారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అనేక అంశాలపై సిఎంల సమావేశంలో లోతుగా చర్చించినట్లు వెల్లడించారు. కమిటీల ద్వారా విభజన సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని తెలిపారు. 'గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై సమావేశంలో మాట్లాడుకున్నాం. ఈ సమావేశంలో అనేక అంశాలపై లోతుగా చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు సంబంధించి ఇరు రాష్ట్రాలకు చెందిన అపరిష్కృత అంశాలపై త్వరితగతిన చర్చించుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచనతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. విభజన చట్టంలోని పెండింగ్ అంశాలకు ఈ సమావేశంలోనే పరిష్కారం అభిస్తుందని మేం ఆశించలేదు. కాకపోతే వీటికి పరిష్కార మార్గాలు చూపించడానికి విధానపరమైన వ్యవస్థలు ఏర్పాటుకు రెండు రాష్ట్రాల సిఎంలు సహా ప్రతినిధుల బృందాలు కూలంకషంగా చర్చించి ఒక నిర్ణయానికి వచ్చామని తెలిపారు. ముందుగా రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీ వేయాలని నిర్ణయించాం. ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల సిఎస్ స్థాయి అధికారులు,రాష్ట్రానికి ముగ్గురు ఉన్నతాధికారుల చొప్పున సభ్యులు ఉంటారని, ఈ కమిటీ మరో రెండు వారాల్లో సమావేశమై వారి >>2

## 23న కేంద్ర బడ్జెట్



### 22 నుంచి పార్లమెంటు సమావేశాలు ఆరంభం

**న్యూఢిల్లీ,జులై 6:** కొత్తప్రభుత్వం కొలువుదీరినవేళ ఎన్డీయే సర్కారు పూర్తికాలపు బడ్జెట్‌ప్రవేశపెట్టేం దుకు సిద్ధం అవుతోంది. బడ్జెట్ సమావేశాలు ఈనెల 22వ తేదీనుంచి ఆగస్టు 12వ తేదీవరకూ జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్‌రిజిజు ప్రకటించారు. 23వ తేదీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడ తారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాద్యతలు స్వీకరించిన నరేంద్రమోడీ ప్రభుత్వంలో తొలి బడ్జెట్ వస్తోంది. గడచిన ఫిబ్రవరిలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. లోక్‌సభ ఎన్నికల కారణంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదించారు. ఏప్రిల్ జూన్ మధ్యకాలంలో జరిగిన సమావేశా ల్లోనే ఈ బడ్జెట్ ఆమోదం పొందింది. కొత్త బడ్జెట్‌లో ఆర్థికలోటును తగ్గించడంపైనే ఫోకస్ పెట్టాలని ఈసందర్భంగా మంత్రికి ఆర్థికరంగ నిపుణులుసూచించారు.

ఉపాధికల్పన మరింత వృద్ధిసాధించేందుకువీలుగా ప్రభుత్వం అనేక కొత్త పాలసీలను కూడా తీసుకు వస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే ఆర్థికలోటు ఈ సారి బడ్జెట్‌లో మరింత తక్కువగానే ఉంటుందని తెలి పింది. మూలధన వ్యయం పెంచడం, ప్రైవేటు రంగ పెట్టుబడులనుప్రోత్సహించడంతోపాటు వినియోగరంగంలో వృద్ధిని నమోదుచేయాలని సూచించారు అలాగే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని కూడా కార్మిక ప్రత్యక్ష సంబంధం ఉన్న రంగాలకు విస్తరించేందుకు యోచిస్తోంది. టెక్స్ టైల్స్, లేబర్‌వంటి శాఖలకు పిఎల్‌ఐను వర్తింప చేయడంద్వారా ఉపాధి కల్పన మరింతపెరుగుతుం దని తెలుస్తోంది.

ఇప్పటికే ఆర్థికశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో వివిధశాఖల కార్యదర్శులు ఈసమావేశాల్లో తమతమ అభిప్రాయాలు వెల్లడించారు. ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ, ఆర్థికసేవలు, కార్పొరేట్ వ్యవహారాలశాఖల కార్యదర్శులతోపాటు ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు కూడా బడ్జెట్ సమా వేశాల్లో పాలుపంచుకుంటున్నారు. ఈసందర్భంగా పారిశ్రామిక సంఘాలు దేశీయ ఉత్పత్తి రంగానికి 15శాతం రాయితీతో కూడిన పన్నురేటును అమలు చేయాలని సిఫారసుచేసాయి. మేకిన్ ఇండియా కార్యాచరణను మరింత పటిష్టంచేసేందుకు పన్ను రాయితీలు పెంచాలనిసూచించారు.


# రహదారులకు మహర్దశ

## రూ. 25 వేల కోట్ల పెట్టుబడులతో రోడ్ల నిర్మాణం, అనుసంధానం

### అమరావతి-హైదరాబాద్ నడుమ ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

### ముప్పవరం, అమరావతి మధ్య 90 కి.మీ. రహదారి నిర్మాణం

### అనుమతి ఇచ్చిన కేంద్రం: సిఎం చంద్రబాబు




**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అమరావతి ఔటరు రింగ్‌రోడ్డుతో సహా పలు కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సముఖ తను వ్యక్తం చేసింది. అమరావతి- హైదారాబాద్ మధ్య ఆరు వరసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి అనుమతినిచ్చింది. రాష్ట్రంలో ఔటం "రింగ్ రోడ్డుతో సహా పలు కీలక రహదారుల ప్రాజె క్టులకు కేంద్రం అనుమతినిచ్చింది. ఈ అంశాలన్నిం టిపై సిఎం చంద్రబాబు నాయుడు కీలక సమాచారాన్ని తెలిపారు. ఈ సమాచారమంతా మీడియాకు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యా లయం అధికార యంత్రాంగం వెల్లడించింది. ఎక్స్ వేదికలో చంద్రబాబు రోడ్ల ప్రాజెక్టులకు, రాష్ట్రంలోని అన్ని కీలక రహదారుల అనుమతి లభించిన విషయాన్ని వెల్లడించారు.

సిఎం చంద్ర బాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి ప్రధాని నరేంద్రమోడీతో సహా పులువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అబి వృద్ధి సహకరించాలని కోరారు. ఈ క్రమంలోనే ఆయన పలు రహదారుల ప్రాజెక్టులను కేంద్రం ముందు ఉంచినట్లు వెల్లడించారు. జాతీయ రహదా రుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో జరిపిన చర్చల్లో ప్రభుత్వ ప్రతిపాదనలకు అనుమతి లభించింది. సిఎం చంద్రబాబు సమాచారాన్ని అనుసరించి అమరావతి ఓఆర్ఆర్ ప్రాజె క్టును భూసేకరణ సహా మొత్తం రూ.20-25వేల కోట్లుకుపైగా నిర్మాణ వ్యయాన్ని భరించేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు ప్రతి పాదనకు ఆమోదంతెలిపింది. అమరావతి, హైదరా బాద్ మధ్య మెరుగైన అనుసంధానం కోసం ఇప్పుడున్న జాతీయ రహదారికి ప్రత్యామ్నయంగా 60-70కిమీటర్లు దూరం తగ్గే విధంగా సిక్స్ లైన్లు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణా >>2



## రేపటి నుంచి ఉచిత ఇసుక

**ప్రభాతవార్త, జులై 6, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** రాష్ట్రంలో ఈ నెల 8వ తేది సోమవారం నుండి నూతన ఉచిత ఇసుక సరఫరా విధానాన్ని అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లలను ఆదేశించారు. విజయవాడ క్యాంపు కార్యాలయం నుండి ఆయన ఉచిత ఇసుక సరఫరా విధానంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు ఈ సమావేశానికి ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డిఎస్పీ డి.మేరీ ప్రశాంతి, పశ్చిమ జిల్లా నుండి కలెక్టర్ సి.నాగరాణి, జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పాల్గొన్నారు. ఇసుక రీచ్‌లు రాష్ట్రంలో అధికంగా పశ్చిమ, ఏలూరు జిల్లాల్లోనే వున్నాయి. పశ్చిమలో ఆరు ఓపెన్ రీచ్‌లు కలవు ఆచంట మండలం కరుగోరుమిల్లి, కోడేరు, పెనుగొండ మండలంలో సిద్ధాంతం వన్ అండ్ టు నడిపూడి వన్ అండ్ టు ఉన్నాయని తెలిపారు. అబ్బిరాజుపాలెం, మాధ వాయపాలెం, యలమంచిలిలంక, దొడ్డిపట్ల, చించి నాడలో ఐదు డీసిలిటేషన్ పాయింట్లు వున్నాయి. పశ్చిమలో భీమవరం, ఉండి, >>2

# 'వైద్యం, ఆరోగ్యం' ప్రక్షాళన

### గత ప్రభుత్వ విధానాల కారణంగా ఈ రంగంలో పెరిగిన అలసత్వం

### వెంటనే గట్టి చర్యలు తీసుకుంటాం: మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,జూలై 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా వైద్యఆరోగ్యరంగాల్లో అలసత్వం నెలకుందని తెలిపారు. రోగుల సేవల పట్ల నిర్లక్ష్యం ప్రబలిందన్నారు. ఈ వ్యవస్థను ప్రక్షాళన చేసి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను సాధిస్తామని ఎపి వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో జరిగిన శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో ఆయన కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మతో కలిసి పాల్గొన్నారు. యనమల కుదురులో ఆరోగ్య కేంద్రాన్ని (ఆయు ష్మాన్ సెంటర్) మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయవాడలో మీడియాతో సత్యకుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను నిలబెట్టే ఆస్పత్రులు నిజమైన దేవాలయాలు అన్నారు. అటువంటి దేవాలయాల పవిత్రను కాపాడే దిశలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి సహక రించిన వెలగపూడి ట్రస్ దాతృత్వం వెలకట్టలేనిద న్నారు. ఆరోగ్యరంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తామన్నారు. నీట్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డయేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు దృష్టి సారించామని వివరించారు. గ్రామాల్లో కలు షిత నీటితో అతిసార కేసులు ప్రబలుతున్నాయ న్నారు. పరీక్షలు నిర్వహిస్తే 240 చోట్ల కలుషిత నీరు కారణమని తేలిందన్నారు, పరిసరాల పరి శుభ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాల న్నారు. ఏ నీరు పడితే అది తాగి పాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. రాష్ట్రంలో గత అయిదేళ్ల ఆర్థిక విధ్వంసం అన్నిరంగాల్లో జరిగిందన్నారు. అన్ని మంత్రిత్వ శాఖలుఈ ఇబ్బందులను ఎదుర్కొంటు న్నాయన్నారు. వైద్యరంగంలో అనేక అక్ర మాలు, అవకతవకలు జరిగాయి. వీటిపై >>2

# మావోయిస్టు దళ కమాండర్ అరెస్టు

### పేలుడు సామాగ్రి స్వాధీనం

### ఓ సానుభూతి పరుని కూడా అరెస్టు చేసిన పోలీసులు

**చింతూరు జూన్ 6 ప్రభాతవార్త:** చింతూరు పోలీసులు సిపిఐ(మావోయిస్టు) పార్టీకి చెందిన పిపిసియం దళకమాండర్ సోడి బామన్, జడ్డి నాగేశ్వరరావు అనే సానుభూతిపరుడిని శని వారం అరెస్టు చేసి,వారి వద్ద నుంచి పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్టు ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. చింతూరు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఒయస్‌డి మాట్లాడుతూ స్పెషల్‌పార్టీ పోలీసులు, సిఆర్‌పియఫ్ బలగాలు కూంబింగ్ నిర్వహి స్తుండగా ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులను ఆను కోనిఉన్న మల్లంపేట అటవి ప్రాంతంలో >>2

# డిఆర్ఎం వినీత్‌సింగ్ అరెస్టు

### ద.మ. రైల్వే గుంతకల్లు డివిజన్‌లో భారీ అవినీతి వ్యవహారం

### మరో నలుగురు రైల్వే సిబ్బంది, ఇద్దరు రైల్వే కాంట్రాక్టర్లను కూడా అరెస్టు చేసిన సిబిఐ


రైల్వే డిఆర్ఎం వినీత్ సింగ్ సహా మరో నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు తీసుకెళ్తున్న సిబిఐ అధికారులు

**గుంతకల్లు రైల్వే, జులై 6 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ చరిత్రలో తొలిసారిగా డిఆర్‌ఎంగా పని చేస్తున్న డివిజనల్ రైల్వే అత్యు న్నత అధికారి వినీత్‌సింగ్ సహా మరో నలుగురు రైల్వే సిబ్బందిని, లంచం ఇవ్వజూపిన ఇద్దరు రైల్వే కాంట్రాక్టర్లను కేంద్ర నిఘా సంస్థ సిబిఐ అరెస్టు చేసింది. ఈమేరకు న్యూఢిల్లీకి చెందిన సిబిఐ అవినీతి నిరోధక విభాగం-111, డిప్యూటీ ఎస్పీ జైకుమార్ భర్టియ అదనపు డిఆర్‌ఎంకు సూచన ప్రాయంగా తెలియజేశారు.

భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 61(2)-బిఎన్‌ఎస్, అవినీతి నిరోధకచట్టం, 1988 (2018సవరణ) లోని సెక్షన్ 07, 08, 09, 10, 12ప్రకారం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివి జనల్ రైల్వే మేనేజర్‌గా పనిచేస్తున్న వినీత్‌సింగ్‌తో పాటు సీని యర్ డిఎఫ్‌ఎంగా పని చేస్తున్న కుందా ప్రదీప్ బాబు, గతంలో గుంతకల్లు సీనియర్ డిఇఎస్ కో-ఆర్డినేషన్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం సికింద్రాబాద్‌లో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ట్రాక్‌గాపని చేస్తున్న యు.అక్కిరెడ్డి, స్థానిక ఇంజినీరింగ్ విభాగంలో ఆఫీస్ సూపరిం టెండెంట్‌గా పని చేస్తున్న ఎం.బాలాజీ, స్థానిక గతిశక్తి విభాగం చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ కార్యాలయంలో అకౌంట్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న డి.లక్ష్మిపతి రాజులతో పాటు రైల్వే అధికారులకు లంచం ఇవ్వజూపిన హైదరాబాద్‌కు చెందిన రహమతుల్లా, బెంగళూరుకు చెందిన రమేష్‌కుమార్‌రెడ్డి అనే రైల్వే కాంట్రాక్టర్లను కూడా అరెస్టుచేసి, కర్నూలు ఎసిబి కోర్టులో హాజరు పరిచేందుకు తీసుకెళ్లారు. >>2



హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వద్ద సిఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న తెలంగాణ సిఎం రేవంత్, డి.సి.ఎం. భట్టి

# రహదారులకు మహర్దశ

>> నికి కేంద్రం ప్రాథమికంగా అనుమతినిచ్చింది. శ్రీసత్యసాయి జిల్లాలోని కొడికొండ నుంచి మేదర మెట్ల వరకు తలపెట్టిన ఎక్స్‌ప్రెస్‌వేని అమరావతితో అనుసంధానిస్తూ, మేదరమెట్ల-అమరావతి మధ్య 90 కి,మీ పొడవైన గ్రీన్‌ఫీల్డ్ హైవేని నిర్మించాలన్న ప్రతిపాదనపై అనుకూలరీతిలో కేంద్రం స్పందించింది. ఓఆర్ఆర్ సహా ఈ రహదారుల నిర్మాణం ఆరంభమయితే రెండు,మూడు ఏళ్లలోనే పలు మార్పులు వస్తాయి. రాజధాని అమరావతితో పాటు,మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో కొత్తదనం శోభిస్తోంది. మౌలిక వసతుల కల్పన కూడా వేగంగా ముందు సాగుతాయి. అభివృద్ధి వేగవంత అవుతుంది. ఆర్ధికకార్యకలాపాలు బలీయమై, ముందుకు సాగుతాయి.అమరావతికి మెరుగైన అనుసంధాన ఏర్పడితే, పెట్టుబడిదారులు వరుసలు కడతారని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. లక్షల సంఖ్యలో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. ఇన్నర్‌రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్) ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ విరమించుకుంది. విజయవాడ - హైదారాబాద్ మధ్య ప్రస్తుతం 270.7 కిమీటర్ల పొడవైన జాతీయ రహదారి ఉంది.దాన్ని ఆరు వరుసలకు విస్తరించేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది.అమరావతి-హైదారాబాద్ మధ్య దూరం తగ్గించేందుకు,నేరుగా కనెక్టివిటీ ఏర్పడేందుకు,గ్రీన్‌పీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దేశంలో ప్రస్తుతం రూ.వేల కోట్ల వ్యయంతో 20కిపైగా ఎక్స్‌ప్రెవేల నిర్మాణం జరుగుతుంది. హైదారాబాద్,అమరావతి మధ్య ఎక్స్‌ప్రెస్ హామీ విభజన చట్టంలోను ఉంది.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు.ఇది కార్యచరణకు నోచుకుంటే ఇప్పుడున్న హైవేపై వత్తిడి తగ్గుతుంది.అమరావతి-హైదారాబాద్ మధ్య దూరం 60-70 కిలో మీటర్లు వరకు తగ్గుతుంది.

విజయవాడ తూర్పు బైపాస్ రహదారి ప్రతిపాదనకు కేంద్రాన్ని అనుమతినివ్వా లని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. విజయ వాడ వెస్ట్‌వైపు నుంచి చిన్న అవుటపల్లి నుంచి కాజా వరకు 47,8 కిలో మీటర్లు ఆరులైన్ల రహ దారి నిర్మాణ దాదాపుగా తుదిదశకు వచ్చింది.ఈ క్రమంలో విజయవాడ ఈస్ట్ బైపాస్ రోడ్డు ప్రతిపాదనకు ఆమోదంతెలపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.ముప్పవరం - అమరావతి మధ్య 90కిలో మీటర్లు రహదారి నిర్మాణ ప్రతిపాదనకు సముఖత వ్యక్తమైంది.వీటిన్నంటికి కేంద్రం అంగీకరించింది. సంబంధింత అంశాలు కార్యచరణకువస్తే రాష్ట్రం పురోగతి దిశలో ముందుకు దూసుకుని పోతుందని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

# కమాండర్ అరెస్టు

>> వీరు ఇరువురు తారసపడటంతో బలగాలు వెంబడించి పట్టుకున్నాయని, వారి వద్ద ఉన్న సంచులను తనిఖీచేయగా ప్రెజర్‌కుక్కర్,గ్రేనేడ్లు 2,వైర్లు, ఇనుపముక్కలు, బ్యాటరీ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సోడె భామన్ దాదాపు 24 ఘటనల్లో పాల్గొన్నట్టు విచారణలో వెల్లడి అయ్యిందని ఆయన తెలిపారు.

ఈ విలేకరుల సమావేశంలో చింతూరు సిఐ గజేంద్ర,యస్.ఐ.శ్రీనివాస్ ,సిఆర్‌పియఫ్ ఎసి యం.రాధ పాల్గొన్నారు.



చంద్రబాబుకు జ్ఞాపికను బహూకరిస్తున్న రేవంత్, భట్టి

# సమస్యలపై 3 కమిటీలు

>> స్థాయిలో పరిష్కారం లభించే అంశాలపై చర్చిస్తుందన్నారు. ఉన్నత స్థాయి అధికారులతో కూడిన కమిటీ ద్వారా అనేక సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. ఈ ఉన్నత స్థాయి అధికారుల కమిటీ ద్వారా కూడా పరిష్కారం కాని అంశాలు ఏమైనా ఉంటే రెండు రాష్ట్రాల మంత్రులతో కూడిన మరో కమిటీని వేయాలని నిర్ణయించామని తెలిపారు. అపరిష్కృత అంశాలపై ఈ మంత్రుల కమిటీ సమావేశమై చర్చిస్తుందని, మంత్రుల కమిటీలో పరిష్కారమైన అంశాలను ముఖ్యమంత్రుల స్థాయిలో అంగీకరించడం జరుగుతుందన్నారు. ఒకవేళ మంత్రుల కమిటీ ద్వారా కూడా పరిష్కారం కాని అంశాలుంటే ముఖ్యమంత్రుల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్కడ పరిష్కారమార్గం కనుగొనాలని నిర్ణయించామని వివరించారు. ఈ విధంగా మొత్తం మూడు దశల్లో సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ సిద్ధం చేశామని, సిఎంల సమావేశంలో ప్రాథమికంగా తీసుకున్న నిర్ణయం ఇదేనన్నారు.

ఇక,ఇదే సమావేశంలో మరో అతి ముఖ్యమైన నిర్ణయం కూడా తీసుకున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా యాంటీ నార్కోటిక్స్ డ్రైవ్ చేపడుతోందని, అడిషనల్ డిజి స్థాయి అధికారి నేతృత్వంలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కఠిన నిర్ణయాలు తీసుకున్నామని, సైబర్ క్రైమ్ అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యాంటీ డ్రగ్స్,సైబర్ నేరాల కట్టడి కోసం రెండు తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాం' అని భట్టి విక్రమార్క వెల్లడించారు. గంజాయి,డ్రగ్స్ ను,సైబర్ నేరాలను అరికట్టేందుకు అదనపు డిజిపిస్థాయి అధికారులతో రెండు తెలుగు రాష్ట్రాలు కలిపి ఒక సమన్వయ కమిటీని వేసుకొని సమర్థవంతంగతా పనిచేయగలిగితే సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నామన్నారు. ఈ మేరకు సమావేశంలో విధానపరమైన నిర్ణయం తీసుకున్నామని, ఇవే సమావేశానికి చెందిన అంశాలు అని భట్టి వివరించారు.

తర్వాత ఎపి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... తెలుగు జాతి హర్షించే రోజు అని వ్యాఖ్యానించారు. విభజన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునేం దుకు సిఎంలు ముందుకు రావడం శుభ పరిణామ మన్నారు. విభజన సమస్యలను పరిష్కరించుకునేం దుకు అధికారులు,మంత్రుల కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎపిలో గంజాయిని అరికట్టడానికి మంత్రులతో కూడిన సబ్‌కమిటీని వేశామన్నారు. ఎపి నుంచే గంజాయి తెలంగాణకు వస్తుందని ఇక్కడి సిఎం అంటున్నారని, అందుకని రెండు రాష్ట్రాల్లో ఈ సమస్యను అరికట్టేందుకు సమన్వయ కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెండు వారాల్లో అధికారుల కమిటీ విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు.విభజన చట్టంలోని అన్ని అంశాలను అధికారుల కమిటీ చర్చిస్తుందన్నారు. మీడియా సమావేశంలో తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రబాకర్, ఏపీ మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం హైదరాబాద్‌లో ఉన్నతస్థాయి భేటీకోసం వచ్చిన ఎపి సిఎం చంద్రబాబుకు కాళోజీ పుస్తకం 'నా గొడవ'ను బహూకరిస్తున్న సిఎం రేవంత్

# హైదరాబాద్‌లో కొన్ని భవనాలు ఇవ్వండి

>> అందజేసుకున్నారు. ఎపి నుంచి సిఎం చంద్రబాబునాయుడుతో పాటు మంత్రులు కందుల దుర్గేశ్, అనగాని సత్యప్రసాద్, బిసి జనార్ధన్‌రెడ్డి, సిఎస్ నీరబ్‌కుమార్, అధికారులు కార్తికేయ మిశ్రా,రవిచంద్ర పాల్గొన్నారు. సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశం 7.45 నిమిషాలకు ముగిసింది. ప్రజాభవన్‌లో జరిగిన భేటీలో విభజన సమస్యలను చర్చించారు. విభజన అంశాలపై లోతుగా చర్చ జరిగింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో కలువబడ్డ 7 మండలాలు తిరిగి తెలంగాణలో చేర్చాలని తెలంగాణ సిఎం రేవంత్ ప్రతినిధి బృందం ఎపిని కోరినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1000 కి.మీ. మేర విస్తారమైన తీర ప్రాంతంలో తెలంగాణకు భాగం కావాలని తెలంగాణ కోరినట్లు సమాచారం. తెలంగాణకు కూడా టిటిడిలో భాగం కావాలని, తెలంగాణకు 558 టిఎంసీ నీటిని కేటాయింపు చేయాలని తెలంగాణ కోరినట్లు సమాచారం. విద్యుత్ బకాయిలపై ఏపీ ప్రస్తావించగా బకాయిలు చెల్లించేది లేదని తెలంగాణ వెల్లడించినట్లు సమాచారం. పైగా తెలంగాణ విద్యుత్ సంస్థలకు,ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు రూ. 24,000 కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నట్లు సమాచారం. విద్యుత్ బకాయి లెక్కలు ఇరు రాష్ట్రాల అధికారులు సిఎంల ముందుంచారని తెలిసింది. తెలంగాణకు ఓడ రేవులు లేవు. అందువల్ల విభజనలో భాగంగా ఆంధ్రాలోని కృష్ణపట్నం,మచిలీపట్నం,గంగవరం పోర్ట్స్‌లో భాగం కావాలంటూ ప్రస్తావన చేసినట్లు సమాచారం. విభజన చట్టంలో ఉన్న ఆస్తులు, అప్పులపై చర్చించినముఖ్యమంత్రులు హైదరాబాద్‌లోని కొన్ని భవనాలు ఎపికి ఇవ్వాలని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. అయితే... హైదరాబాద్‌లో ఉన్నస్థిరాస్థులు మొత్తంతెలంగాణకు చెందుతాయని చెప్పిన రేవంత్ స్థిరాస్తులు ఎపికి ఇవ్వడానికి నిరాకరించినట్లు సమాచారం.అవసరమైతే ఢిల్లీలోని ఎపి భవన్ తరహాలో హైదరాబాద్‌లో భవనం కట్టుకోవడానికి అనుమతి ఇస్తామని రేవంత్ చెప్పారని సమాచారం. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఐదు గ్రామాలను తమకుఇవ్వాలని సిఎం రేవంత్ కోరారు. ఈ విజ్ఞప్తికి చంద్రబాబు నుంచి సానుకూలస్పందన వచ్చినట్లు తెలుస్తోంది. లేని పక్షంలో ఈ వ్యవహారంపై కేంద్ర హోంశాఖకు లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం షెడ్యూల్ 9,1లో పేర్కొన్న ఆస్తుల పంపకాలు, విభజన చట్టంలో పేర్కొన్న సంస్థల పంపకాలు, ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు, ఉమ్మడి సంస్థలు చేసిన అప్పులు,చెల్లింపులపై చర్చించరాని సమాచారం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:06/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NE 847173
2nd Prize Rs.1000000/- 755344
3rd Prize Rs.7000/- 05814
4th Prize Rs.3500/-
01497 15569 21110 25598 43545
44069 45109 45196 75879 79879
5th Prize Rs.200/-
2187 2524 2942 4490 5068
6323 7235 8056 8359 8533
6th Prize Rs.100/-
1032 1039 1479 5768 6380
6741 8065 9205 9299 9655
7th Prize Rs.50/-
094 131 217 354 488
599 663 737 842 995
8st Prize Rs.100000/- 847173
9st Prize Rs. 50000/- 47173
10st Prize Rs. 30000/- 7173
11st Prize Rs. 1000/- 173
12st Prize Rs. 100/- 73
13st Prize Rs. 10/- 3

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SL 724431
2nd Prize Rs.1000000/- 178923
3rd Prize Rs.7000/- 08920
4th Prize Rs.3500/-
04180 13742 28585 33096 49237
55408 68516 71935 76043 84269
5th Prize Rs.200/-
1312 2751 4028 5098 5115
5692 7910 8114 8168 9045
6th Prize Rs.100/-
3310 4676 5011 5268 5320
5382 5714 5793 9694 9832
7th Prize Rs.50/-
078 148 241 318 426
515 641 766 801 934
8st Prize Rs.100000/- 724431
9st Prize Rs. 50000/- 24431
10st Prize Rs. 30000/- 4431
11st Prize Rs. 1000/- 431
12st Prize Rs. 100/- 31
13st Prize Rs. 10/- 1

DrawDate on:06/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KL 135718
2nd Prize Rs.1000000/- 945993
3rd Prize Rs.7000/- 74691
4th Prize Rs.3500/-
02405 25871 39917 44268 57370
60669 61674 71409 74788 90827
5th Prize Rs.200/-
0342 3384 4038 5275 5399
5515 6267 7511 8544 9193
6th Prize Rs.100/-
0649 1009 1020 2282 2508
2756 3192 7703 7846 9063
7th Prize Rs.50/-
085 176 219 389 426
562 653 759 812 922
8st Prize Rs.100000/- 135718
9st Prize Rs. 50000/- 35718
10st Prize Rs. 30000/- 5718
11st Prize Rs. 1000/- 718
12st Prize Rs. 100/- 18
13st Prize Rs. 10/- 8

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- SH 606814
2nd Prize Rs.1000000/- 766967
3rd Prize Rs.7000/- 65333
4th Prize Rs.3500/-
03737 13614 24790 30514 34496
39369 52166 86620 94557 96630
5th Prize Rs.200/-
0327 0527 2617 5024 5687
5820 5882 6915 8706 9640
6th Prize Rs.100/-
0997 2312 4886 5455 6133
7302 8518 8635 9181 9229
7th Prize Rs.50/-
022 111 224 345 474
541 665 753 824 977
8st Prize Rs.100000/- 606814
9st Prize Rs. 50000/- 06814
10st Prize Rs. 30000/- 6814
11st Prize Rs. 1000/- 814
12st Prize Rs. 100/- 14
13st Prize Rs. 10/- 4

DrawDate on:06/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- CC 243292
2nd Prize Rs.1000000/- 511812
3rd Prize Rs.7000/- 24475
4th Prize Rs.3500/-
07387 35059 47340 53854 64622
65295 68297 78690 92314 98767
5th Prize Rs.200/-
0293 0350 0933 1692 3238
3741 4172 6716 7037 9263
6th Prize Rs.100/-
0696 1067 3768 4686 4831
4970 5031 8259 9408 9969
7th Prize Rs.50/-
041 117 275 397 403
587 685 786 864 982
8st Prize Rs.100000/- 243292
9st Prize Rs. 50000/- 43292
10st Prize Rs. 30000/- 3292
11st Prize Rs. 1000/- 292
12st Prize Rs. 100/- 92
13st Prize Rs. 10/- 2

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- BD 817995
2nd Prize Rs.1000000/- 782971
3rd Prize Rs.7000/- 77106
4th Prize Rs.3500/-
12303 20648 40534 44260 56062
56597 56944 65273 74165 93726
5th Prize Rs.200/-
1672 1765 2643 3766 4600
4646 5843 7436 9085 9951
6th Prize Rs.100/-
0908 1137 1711 2942 4650
4662 5082 5151 8657 9513
7th Prize Rs.50/-
021 166 294 330 438
598 674 740 852 965
8st Prize Rs.100000/- 817995
9st Prize Rs. 50000/- 17995
10st Prize Rs. 30000/- 7995
11st Prize Rs. 1000/- 995
12st Prize Rs. 100/- 95
13st Prize Rs. 10/- 5

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:06/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 468408
2nd Prize Rs.7000/- 11485
3rd Prize Rs.3500/-
17979 39361 40617 51758 54513
62146 64888 70671 78566 98138
4th Prize Rs.200/-
0365 4674 5235 5427 5913
6528 6850 7368 9267 9636
5th Prize Rs.100/-
1469 2133 2168 2733 3460
3979 4898 5990 6597 7622
6th Prize Rs.50/-
051 104 292 308 471
511 690 744 832 963

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 279437
2nd Prize Rs.7000/- 75148
3rd Prize Rs.3500/-
04368 17765 31900 33489 44562
57257 80768 81644 81713 83298
4th Prize Rs.200/-
0839 1195 1435 2329 5562
5801 6085 6148 8647 9707
5th Prize Rs.100/-
0907 1310 1783 3697 4217
5058 5173 7016 7809 8872
6th Prize Rs.50/-
014 101 214 390 470
529 682 770 845 968

DrawDate on:06/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 966536
2nd Prize Rs.7000/- 79475
3rd Prize Rs.3500/-
08545 09692 35629 36436 50896
52757 66766 70009 84292 92933
4th Prize Rs.200/-
0186 0506 0873 2223 3256
4358 4498 5527 5708 8369
5th Prize Rs.100/-
2137 2303 2939 3486 4367
5386 7851 8227 8360 8932
6th Prize Rs.50/-
085 145 238 359 409
562 613 714 808 902

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 743425
2nd Prize Rs.7000/- 36847
3rd Prize Rs.3500/-
08003 10361 15989 34526 40802
40939 56067 69671 81644 85246
4th Prize Rs.200/-
0464 0522 2872 3015 3708
3967 5027 6790 7832 8281
5th Prize Rs.100/-
0129 0642 0869 4461 5344
5900 6485 6602 7508 7581
6th Prize Rs.50/-
062 142 291 341 432
513 634 747 854 949

DrawDate on:06/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 527614
2nd Prize Rs.7000/- 73241
3rd Prize Rs.3500/-
16846 38339 38558 38999 49546
51270 73760 84661 84940 95127
4th Prize Rs.200/-
0771 1559 2963 3753 4956
5392 7172 7919 8542 9345
5th Prize Rs.100/-
0419 1587 3235 3567 4740
5960 6684 7766 7789 8094
6th Prize Rs.50/-
043 134 215 358 495
514 628 727 803 938

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 859966
2nd Prize Rs.7000/- 94348
3rd Prize Rs.3500/-
15406 26488 37374 48904 59830
61314 61816 72503 83315 83718
4th Prize Rs.200/-
0513 2246 2254 3168 4008
4036 6367 7563 9301 9381
5th Prize Rs.100/-
1319 1367 2898 2996 3518
4117 4400 6992 7414 9203
6th Prize Rs.50/-
026 173 297 347 492
531 648 740 836 984

# పెండింగ్ అంశాలపై చర్చించాం

## తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

## ఈ భేటీ ద్వారా నమ్మకం కలిగింది: ఎపి సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జులై6:** హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఎపి సిఎం చంద్రబాబుతో సమావేశమయ్యామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రుల సమావేశం దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. ఆ తర్వాత చంద్రబాబు,రేవంత్‌రెడ్డిలు జూబ్లీహిల్స్‌లోని తమ తమ నివాసాలకు చేరుకున్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఏపీ సిఎం చంద్రబాబు,ఆ రాష్ట్ర మంత్రులు, అధికారులతో సమావేశమైనట్లు తెలిపారు. విభజన తర్వాత సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న అంశాలపై పరిష్కారం కోసం చర్చించినట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో సమావేశం అనంతరం ఎపి సిఎం చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో హైదరాబాద్‌లో మంత్రివర్గ సహచరులతో కలిసి సమావేశమై విభజన సమస్యలపై చర్చలు జరిపాను. చాన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ఇరు రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా ఉండే పరిష్కారాలపై ఈ సమావేశంలో చర్చించాం. ఎపి,తెలంగాణ రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునేవిధంగా చర్చలు సాగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు మేలు జరుగుతుందనే నమ్మకం ఈ సమావేశం ద్వారా కలిగింది' అని చంద్రబాబు వివరించారు. ఈ సమావేశం తాలూకు ఫోటోలను కూడా చంద్రబాబు ట్వీట్ చేశారు.

**మంచి వాతావరణంలో సమావేశం జరిగింది: శ్రీధర్‌బాబు**

మంచి వాతావరణంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విభజన అంశాలపై అధికారుల కమిటీని వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు మరోసారి కూర్చొని చర్చిస్తారని తెలిపారు. ఏడు మండలాలు,విద్యుత్ బకాయిలు ఇలా ప్రతి అంశంపై అధికారుల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. అప్పటికీ పరిష్కారం కాకుంటే కేంద్రం వద్దకు వెళతామన్నారు.

# డిఆర్ఎం వినీత్‌సింగ్ అరెస్టు

>> **డిఆర్ఎం ప్రభృతులకు 14 రోజుల రిమాండ్**

దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో రైల్వే టెండర్ల విషయంలో అవినీతికి పాల్పడి సిబిఐ వలలో చిక్కిన గుంతకల్లు రైల్వే డిఆర్ఎం వినీత్ సింగ్‌తోపాటు సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబు, సికింద్రాబాద్‌లోని జోనల్ ప్రధాన కేంద్రంలో ట్రాక్ విభాగం డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా పని చేస్తున్న అక్కిరెడ్డి ప్రభుతులకు కర్నూలులోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం 14 రోజులపాటు రిమాండ్ విధించింది. డిఆర్ఎం వినీత్ సింగ్‌తోపాటు, ప్రదీప్ బాబు, అక్కిరెడ్డి, ఇంజినీరింగ్ విభాగం కార్యాలయం సూపరింటెండెంట్ బాలాజీ, గతి శక్తి సిపిఎం కార్యాలయంలో అకౌంట్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న లక్ష్మిపతి రాజు, సిఎస్ఆర్‌ప్రాజెక్టు కాంట్రాక్టర్లు రహమతుల్లా, రమేష్‌కుమార్‌రెడ్డిలను సిబిఐ అధికారులు అరెస్టు చేసి శనివారం సాయంత్రం కర్నూలు సిబిఐ న్యాయస్థానం ఇన్‌చార్జ్ న్యాయమూర్తి పాండురంగారెడ్డి ఎదుట హాజరు పరిచారు. న్యాయ మూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

# రేపటి నుంచి ఉచిత ఇసుక

>> తాడేపల్లిగూడెం, తణుకు, సిద్దాంత, కొడమంచిలిలో ఆరు ఇసుక స్టాక్ యార్డ్ పాయింట్లు వున్నాయి. ఈ సందర్భంగా డీసిలిటేషన్ పాయింట్లకు గోదావరి హెడ్‌వర్క్స్ కాశీ విశ్వేశ్వరరావును కస్టోడియన్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు గుర్తింపు పొందిన బోట్స్‌మెన్ సొసైటీల జాబితాను సిద్దంగా ఉంచుకోవాలని తెలిపారు. థర్డ్ ఆర్డర్ స్ట్రీములకు పంచాయితీ సెక్రటేరియన్‌లను కస్టోడియన్‌లుగా నియమించడానికి చర్చలు చేపట్టాలని తెలిపారు.

అదనపు డీసిలిటేషన్ పాయింట్లను కూడా ఏర్పాటు చేయడానికి జాబితా తయారు చేయమన్నారు. స్టాక్ పాయింట్‌లకు కస్టోడియన్ అధికారులుగా పోలీస్,రెవెన్యూ అధికారులను నియమించడానికి అవసరమైన చర్చలు చేపట్టమని సీఎస్ ఆదేశించారు. ఉచిత ఇసుక సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ధరల నియంత్రణకు చర్యలు.**

ఏలూరు జిల్లాలో ధరల నియంత్రణకు సంబంధించి చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి ఆదేశించారు ఈ మేరకు అధికారులతో వ్యాపారులతో ఆమె సమీక్ష నిర్వహించారు రైస్ మిల్లర్లు హోల్‌సేల్ బియ్యం వ్యాపారులు పప్పు దినుసులు పంచదార వర్తకులుతో సమావేశం అయ్యారు.

రైతు బజారులలో సూపర్ ఫైన్ వెరైటీ బియ్యం, కందిపప్పు కౌంటర్లను ప్రారంభించి కంట్రోల్ చేయడం మంచిదన్నారు. తక్కువ ధరకు సరుకులను దిగుమతి చేసుకున్నప్పుడు ప్రజలకు కూడా ఆ రేట్లను అమలుచేయడం మంచిదన్నారు సమావేశానికి అధికారులు ఎస్ఎస్.సత్యనారాయణ రాజు, వై.ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రక్షాళన

>> విచారణ చేసి త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు.ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కుడా నిధులు లేకుండా చేసారన్నారు. ప్రధాని మోడీ సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా మన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీతో మాట్లాడుతూ ఆయన స్వాతంత్ర సమరయోధుడు, దార్శనీకుడు, విద్యారంగంలో సంస్కరణలు తెచ్చిన మహానీయుడని కొనియాడారు.

## వారం - వర్జ్యం

తేది : 07-07-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
విదియ తె.5.00
పుష్యమి పూర్తి
వర్జ్యం మ.1.12-2.53
దు.సా.5.05-5.58
శుభసమయం : ఉ.7.30-8.20,
సా.6.50-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృషభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. మిత్రుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మిథునం:** రుణాలు కొంత వరకు తీరుస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**సింహం:** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. గృహ నిర్మాణ యత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలిగి ప్రశాంతత పొందుతారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. వాహనయోగం. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యుల నుండి సహాయసహాకారాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** రుణ బాధలు తొలుగుతాయి. పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం:** మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది.

**మీనం :** చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తెలుగు రాష్ట్రాల మీదుగా గోవాకు బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు

**గుంతకల్లు రైల్వే, జులై 6 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి గోవా వెళ్లే ప్రయాణికుల /యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రస్తుతం నడుపుతున్న వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఇకపై బై వీక్లీ ఎక్ స్ప్రెస్‌పై రైలు సర్వీసుగా నడిపేందుకు రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామా వెళ్లే నెంబర్ 17039 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి బుధ శుక్ర వారాల్లో సికింద్రాబాద్ నుంచి ఉదయం 10-05 గంటలకు బయల్దేరి డోన్‌కు మధ్యాహ్నం 03:20/25, బళ్లారి 06:35/40, వాస్కోడి గామాకు తెల్లవారు జామున 05:45 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వాస్కో డిగామా నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17040 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి గురు, శనివారాల్లో ఉదయం 7:00 గంటలకు వాస్కోడిగామా నుంచి బయల్దేరి బళ్లారి సాయంత్రం 7:25/30, డోన్ రాత్రి 10:40/55, సికింద్రాబాద్‌కు ఉదయం 6:20 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూలు సిటీ, డోన్, గుంతకల్లు, బళ్లారి, హొస్పేట్, కొప్పల్, గదగ్, హుబ్లీ, ధార్వాడ్, లోండా, క్యాసిల్‌రాక్, కులెం, సాన్వోర్డెమ్, మడగావ్ స్టేషన్లలో నిలుస్తోంది.



## పారదర్శకత గురించి మీరు మాట్లాడొద్దు

### - వైఎస్సార్సీ నేత 'బొత్స'కు మంత్రి అచ్చెన్నాయుడు కౌంటర్

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై టిడిపి సీనియర్ నేత, మంత్రి అచ్చెన్నాయుడు కౌంటర్ ఇచ్చారు. భలే జోకులేస్తున్నారు.. బొత్స.. పారదర్శకత గురించి మీరు, జగన్ మాట్లాడితే నవ్విపోతారు అని వ్యాఖ్యానించారు. పారదర్శకతకు పాతరేసింది మీరు అని అన్నారు. మీ పార్టీ, ప్రెస్‌మీట్‌లు కూడా లైవ్ కాకుండా ఎడిట్ చేసి ఇవ్వాలని ఆదేశించే నాయకత్వంలో మీరు పనిచేస్తున్నారు. అంటూ వ్యాఖ్యానించారు. దయచేసి పారదర్శకత, వాస్తవాలు వంటి పెద్దపెద్ద పదాలు మీరు వాడొద్దు.. అని పేర్కొన్నార. ప్రజలకు అన్ని విషయాలు తెలుసునని, సమావేశమయ్యాక అన్నీ తెలుస్తాయని తెలిపారు.



## వ్యర్థాలను వృధాగా వృద్ధిచేయకండి.. వాటిని శాస్త్రీయంగా వినియోగించండి

### - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,జూలై 6,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యర్థాలను వృధాగా వృద్ధి చేయడం సరికాదని,వాటిని వినియోగించే ప్రక్రియను శాస్త్రీయంగా నిర్వహించాలని ఏపీ ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కొణిదెల అధికారులకు సూచించారు.వీటిపై అవగాహన కోసం గ్రామాల్లో ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్‌షాప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.చెత్తాచెదారం వృధాగా పడేసి గార్బేజ్ పెంచడం సరికాదన్నారు.వాటి నుంచి విద్యుత్తు,ఎరువుల తయారీ విధానాలను ప్రోత్సహించాలన్నారు. విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఘన,ద్రవ, వ్యర్థాల నిర్వహణపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన పరిశీలించారు.వ్యర్థాల విషయంలో సృజనాత్మకంగా ఆలోచించి పునర్వినియోగిస్తే పారిశుద్ధ్య అధిగమించవచ్చ న్నారు. గ్రామాల్లో ఘన ,ద్రవ వ్యర్థాల నిర్వహణకు అనుసరించాల్సిన విధానాలు,వాటి నుంచి ఎటువంటి ఉత్పత్తులు సాధించవచ్చన్న అంశాలపై సాలిడ్ లిక్విడ్ రిసోర్సు మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గార్బేజ్ టు గోల్డ్ పేరుతో ఒక ప్రదర్శన నిర్వహించారు. చెట్ల నుంచి రాలే ఆకులను,పోడి చెత్తను ఊడ్చిన తరువాత తగలబెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు.వాటిని కంపో స్టుగా మారిస్తే ఎరువుగా ఉపయోగ పడుతుందన్నారు. ఈ విషయంలో స్థానిక సంస్థలు తగిన రీతిలో చర్యలు చేపట్టాలన్నారు.రీ సైకిల్‌గాని వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించకుండా చూడాలని కోరారు.స్థానిక సంస్థలకు వ్యర్థాలు, పారిశుద్ధ్య నిర్వహణ ఒక సవాల్‌గా మారుతుందన్నారు. శాస్త్రీయ దృక్పథంతో ఘన,ద్రవ, వ్యర్థాలను నిర్వహించడంపై అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు.

పరిసరాల పరిస్థితుల్లో కాలుష్యాన్ని పెంచే చర్యలను నిరోధించడంలో ప్రజలు స్థానిక సంస్థలకు సహకరించాలన్నారు. ప్లాస్టిక్ తదితరాల వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడం మంచిదన్నారు.

వాతవరణ కలుషితంగా కాపాడుకోవాల్సిన కనీస పౌర బాధ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.

## డిజిపిని కలిసిన బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన'

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం డిజిపి ద్వారకా తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు డిజిపికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో బిసి కులాల వారిపై జరిగిన దౌర్జన్యాలు, హత్యలు, మాన భంగాలు తిరిగి పునరావృతం కాకుండా, శాంతి భద్రతలు కాపాడాలని కోరారు. నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణకు మారుపేరైన తిరుమలరావు డిజిపిగా నియమించటం పట్ల సిఎం చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. గత ఐదేళ్లగా కుల,మత,వర్గ బేధం లేకుండా అసాంఘిక శక్తులు, అరాచక పరిస్థితులు కల్పించారని, ఇలాంటి వారిపై ఉక్కుపాదంతో అణచివేయాలని శాంతి భద్రతలకు ఆటంకం కల్గిస్తున్న వారిని చట్టపరంగా శిక్షించాలని కోరారు. చట్టం ఎవరి చుట్టం కాదని, వారి సర్వీసులో రాజకీయ జోక్యం కల్గించరాదని పేర్కొన్నారు.



శనివారం సాయంత్రం డిజిపిని కలిసి అభినందనలు తెలియజేస్తున్న కేసన శంకరావు, క్రాంతికుమార్ ,బిసి నాయకులు

## నన్నయవర్సిటీపై సిఐడి న్యాయ విచారణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 6, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉన్న నన్నయ యూనివర్సిటీలో జరిగిన అవినీతిపై సీఐడీ విచారణ చేయిస్తామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో విలేఖరులతో మాట్లాడుతూ 2019-24 మధ్య కాలంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని ప్రతీ విభాగంలోనూ అక్రమాలకు పాల్పడి పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అనుచరులను బోర్డు సభ్యులుగా వేసి అక్రమాలకు పాల్పడ్డారని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి నన్నయ యూనివర్సిటీ ప్రతిష్టను కాపాడతామన్నారు. జరిగిన అక్రమాలపై అంటే ఉద్యోగ నియమాకాలు, డీడీలు విచారణ చేపట్టి అవినీతిని బయటకు తీస్తామని అన్నారు. ఈరోజు యూనివర్సిటీలో వివరాలను సేకరించి రిజిస్టర్ వద్దకు వెళ్లగా అందుబాటులో లేరని, ఆ వివరాలను కోరినట్లు తెలిపారు. పూర్తి సమాచారం సేకరించి నివేదిక తయారు చేస్తున్నామని అన్నారు.



## శనీశ్వరస్వామికి తైలాభిషేకం విశేష అలంకరణ

**శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీత మైంది. అంతేకాక శనివారం ఆలయంలో నిలువెత్తుగా దర్శనమిస్తున్న అభయవెంకటేశ్వర స్వామికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. ఇక ఇక్కడి ఆలయంలో వెలసిన వెంకన్న స్వామి వచ్చిన భక్తులకు అభయమిస్తున్నట్లు చేయి నిలువుగా ఉంటూ అభయమిస్తున్నట్లు మలచి ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకొని వచ్చిన వెంటనే శనీశ్వరాలయానికి ముందు అభయ వెంకటేశ్వరస్వామి దర్శనమిస్తారు. ఆయనకు అర్చకులు విశేషాభిషేకాలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. శనివారం శనీశ్వరునికి విశేష పూజలు,షోడషాభిషేకాలు జరిపించారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది.శనివారం స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు రాహుకేతుదోష నివారణ పూజలు,శనీశ్వరరాభిషేకం జరిపించుకున్నారు.

## భక్తులను మోసగిస్తే జరిమానా !

### అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌రద్దు: ఇఒ



**తిరుమల,జులై 6ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులకు అధిక ధరలకు మంచినీళ్ల సీసా, ఇతర తినుబండారాలు విక్రయిస్తే దుకాణాల లైసెన్స్ రద్దుచేయడం జరుగుతుందని టిటిడి ఈఓ జె.శ్యామలరావు హెచ్చరించారు. అంతేగాక ఆ దుకాణంనుండి 25వేల రూపాయలు వరకు జరిమానా వసూలుచేయడం జరుగు తుందన్నారు. నిర్ణీత ధరలు, టిటిడి నిర్దేశించిన ధరలకే ఆహార పదార్థాలు, మంచినీటి సీసాలు విక్రయించాలన్నారు. ఇటీవల శ్రీవారిమెట్టుమార్గంలో షాపు నంబర్ 3లో మంచినీళ్ళసీసాను 50 రూపాయలు విక్రయించడం, ఖాళీసీసా ఇస్తే 20రూపాయలు మాత్రమే భక్తులకు వెనక్కు ఇచ్చారని ఫిర్యాదు అందింది. ఈఓ శ్యామలరావు విచారణకు ఆదేశించారు. జెఈఓ వీరబ్రహ్మం రెవెన్యూఅధికారులతో తనిఖీల్లో అధిక ధరలకు విక్రయించినట్లు తేల్చారు. దీంతో 25 వేల రూపాయలు జరిమానా విధించామన్నారు.

## పారదర్శకంగా ఇసుక! - తేడా వస్తే చర్యలు: కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 6, ప్రభాతవార్త :** ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈనెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని జిల్లాలో పటిష్టవంతంగా అమలు చేసేందుకు అధికారులు కృషిచేయాలని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. అమలాపురం కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో శనివారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్సీ) సమావేశం జరిగింది. జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లల్లో నిల్వలు, ఉచిత విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8వతేదీ సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం రావులపాలెం, కొత్త పేట, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల్లో 7 ఇసుక నిల్వ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయా కేంద్రాలకు సంబంధించి ఎంత ఇసుక అందుబాటులో ఉందో ఆదివారం లోపు అధికారులు తిరిగి అంచనా వేయాలన్నారు. ఈ ఏడు స్టాక్ పాయింట్లను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని స్టాక్ పాయింట్లకు ఇంచార్జిలను నియమిస్తామన్నారు. నిల్వ కేంద్రాల వద్ద రెవెన్యూ పోలీస్ సిబ్బంది ఉంటారన్నారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక సరఫరా చేస్తామన్నారు. ఆయా ఇసుక నిల్వ కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. మండల తహసీల్దారు నిల్వ కేంద్రం ఇంచార్జిగా వ్యవహరిస్తాయన్నారు. ఏ స్టాక్ పాయింట్లల్ల ఇసుక ఎంత క్వాంటీటీలో నిల్వ ఉందో భూగర్భ గనుల శాఖ వెబ్‌సైట్లో సమాచారం ఉంటుందన్నారు. భవన నిర్మాణాలకు ఇసుక కావాల్సిన వారు సొంతగా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మొదట వచ్చిన వారికి మొదటగా ఇసుక కేటాయిస్తారు. ఇసుక తవ్వకం, లోడింగ్, రవాణా ఖర్చు, సీనరేజ్ ఫీజు మాత్రమే నామమాత్రంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తామన్నారు.

ఈ ఛార్జీలు ఎంత మొత్తంలో వసూలు చేస్తారో ఆదివారానికి నిర్ణయిస్తామన్నారు. ఈ మొత్తం నేరుగా జిల్లా , మండల పరిషత్‌లు, పంచాయతీలకు వెళ్తుందన్నారు.



## అక్కడుంది జగన్ కాదు... చంద్రబాబు

### - ఆవేశపడొద్దు 'బొత్స': టిడిపి ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై టిడిపి ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి మండిపడ్డారు. ఈమేరకు శనివారం సాయంత్రం ట్వీట్ చేశారు. మీ జగన్ రాగానే.. ఏ చర్చలు లేకుండా.. అప్పనంగా ఎపి భవనాలు అప్పగించింది మర్చిపోలేదన్నారు. ఢిల్లీలో ఎపి భవన్ ఇచ్చేస్తాం, అని చెప్పిన మాటలు మర్చిపోలేదన్నారు. బందరు పోర్టులో వాటా ఇస్తాం అని చెప్పిన విషయాన్ని కూడా మర్చిపోలేదన్నారు. తాళాలు పగులగొట్టి ఎపి ఆయుష్ భవనాన్ని స్వాధీనం చేసుకుంటే నోరు మూసుకున్న విషయం ప్రజలు మర్చిపోలేదని అన్నారు. పోలవరం నీళ్ల కెసిఆర్ తీసుకుని వెళ్తాం అని చెప్పిన మాట మర్చిపోలేదన్నారు. పోలవరం ఎత్తు తగ్గించమని జగన్‌కు చెప్పానని, కెసిఆర్ చెప్పింది మర్చిపోలేదన్నారు. కెసిఆర్ కాళ్ల మీద విజయసాయిరెడ్డి పడిన విషయం ఎపి ప్రజలు మర్చిపోలేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఎపి సిఎంగా ఎపి ప్రయోజనాల కోసమే పనిచేస్తారని, సీనియర్ నేతగా రెండు తెలుగు రాష్ట్రాల బాగు కోసమే పనిచేస్తారని చెప్పారు.

## తీర్థయాత్రలకు వస్తూ అనంతలోకాలకు..

### - ప్రైవేటు టూరిస్టు బస్సుబోల్తా -ఇద్దరు దుర్మరణం, మరో 21మందికి గాయాలు - బసవరాజుకండ్రిగ వద్ద ఘటన

**పెద్దపంజాణి, జూలై 6 ప్రభాతవార్త :** దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు బయలుదేరిన భక్తుల బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో బోల్తాపడటంతో ఇద్దరు మృతి చెందగా, మరో 21మంది గాయపడిన సంఘటన చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం బసవరాజుకండ్రిగవద్ద పుంగనూరు- పలమనేరు జాతీయరహదారిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కర్ణాటక రాష్ట్రం తుముకూరుజిల్లా పావగడతాల్లూకాకు చెందిన బాబు అనేవ్యక్తి ప్రయివేటు టూరిస్టు ఏజెంటుగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో అతని ఆధ్వర్యంలో దక్షణాది రాష్ట్రాల్లోఉన్న పుణ్యక్షేత్రాల సందర్శనకు ఆంధ్ర,కర్ణాటక ప్రాంతాలకుచెందిన భక్తులు సుమారు 50మందితో పేరూరు నుంచి శుక్రవారంరాత్రి పదిగంటలకు బస్సులో బయలుదేరారు.అనంతపురంకు చెందిన రఫీక్ అనేవ్యక్తి ప్రయివేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సులో ఏజెంట్ బాబు,అతని అసిస్టెంట్ చలమారెడ్డి డ్రైవర్,బస్సు ఓనర్ అన్సర్‌ఖన్‌లతో సహా బయలుదేరిన ప్రయివేటుబస్సు శనివారం ఉదయం కాణిపాకం వెళ్ళాలని నిర్ణయించుకుని వేకువజామున సుమారు4.30గంటల ప్రాంతంలో పుంగనూరు- పలమనేరు జాతీయ రహదారిలో ఉన్న బసవరాజుకండ్రిగ వద్ద వస్తుండగా బస్సు డ్రైవర్ వేగంగా నిద్రమత్తులో అజాగ్రత్తగా బస్సు నడపడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు ప్రక్కనేవున్న ఉన్న కరెంటు స్తంబాన్ని ఢీకొని ఒక్కసారిగా బోల్తాపడింది. ఏమిజరుగుందో తెలుసుకునే లోపలే బస్సులోఉన్న సత్యసాయి జిల్లా రొద్దం పంచాయతీ చిన్నగువ్వలపల్లికి చెందిన రామంజమ్మ(58),కర్ణాటక రాష్ట్రం,తుముకూరు జిల్లా,పావగడ తాల్లూక మురరాయనిహళ్ళికి చెందిన నరసింహారెడ్డి(68) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే 21మంది భక్తులకు తీవ్రగాయాలైయ్యాయి.జాతీయ రహదారిలో ప్రమాదం జరిగిన విషయం గుర్తించిన ఇతర ప్రయాణీకులు, స్థానికులు 108కు సమాచారం అందించడంతో 108 వాహనంలో క్షతగాత్రులను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ అన్వర్‌ఖాన్‌కు సైతం గాయాలు కాగా ఆసుపత్రిపాలయ్యాడు. సమాచారం అందుకున్న సిఐ క్రిష్ణమోహన్ ఆయన సిబ్బంది సంఘటనాస్థలం చేరుకుని సంఘటన జరిగిన తీరుపై భక్తులను, ఏజెంట్ బాబును విచారించారు.



బోల్తాపడిన బస్సు

# తిరుపతి సమాచారం

## 'లడ్డూ' నాణ్యతపై ఇఒ శ్యామలరావు విక్రమార్కుడిలా పోరాటం

### - పోటు పై పూర్తిస్థాయి అవగాహన

**తిరుమల,జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదం భక్తులు కోరినట్లు నాణ్యత పెంచేందుకు ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావు పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాటం సాగి స్తున్నాడు. ఇప్పటికే ఆయన లడ్డూప్రసాదం తయారీలో విని యోగిస్తున్న దిట్టంతో బాటు ముడిసరుకులు, ఇతర పదార్థాలు నాణ్యతగా ఉండాలని మార్కెటింగ్ అధికారు లను ఆదేశించారు. ఇప్పటికే పలు దపాలుగా పోటు కార్మికులతో బాటు ఆలయ అధికా రులతో సమీక్షలు చేశారు. లడ్డూ నాణ్యత తీసికట్టుగా తయారవడం వెనుక కారణాలను అన్వేషించారు. ప్రధానంగా లడ్డూ ప్రసాదాల తయారీలో వినియోగించే నెయ్యితోబాటు జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలకులు, చక్కెర శాతం కలపడాన్ని తెలుసుకున్నారు. ఈ పదార్థాలు నాణ్యత లేనివి ఉండటం వల్లే లడ్డూరుచి నాణ్యత తగ్గిపోయిందని పోటు కార్మికులు ఇఒకు విన్నవించారు. దీంతో లడ్డూప్రసాదం నాణ్యత పెంపుపై ఆయన శుక్రవారం పోటు కార్మికులతో సమీక్షించి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటు ఏఇఒ శ్రీనివాసులుకు పలు కీలక సూచనలు చేశారు. పోటులో బూందీ తయారీ నుండి లడ్డూల తయారీ చేసే విధానంపై ఆయన పూర్తిస్థాయి అవగాహన కల్గించుకున్నారు. ఇప్పుడు మరో వారం రోజుల్లో లడ్డూప్రసాదాల నాణ్యత మెరుగ్గా ఉండేలా చూస్తున్నారు. నంబర్‌వన్ క్వాలిటీ ఉన్న ముడిసరుకులు నెయ్యి, శనగపిండి, జీడి పప్పు, ఎండు ద్రాక్ష, యాలకులు తెప్పించి నాణ్యత పరీక్షించ నున్నారు. ప్రస్తుతం తయారవుతున్న 50 రూపాయలు లడ్డూలు భక్తులకు విక్రయిస్తున్న లడ్డూల నాణ్యత తీసికట్టుగా తయారైంది. చక్కెరశాతం ఎక్కువగా ఉందని అధికశాతంమంది భక్తులు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. నాణ్యత ఉన్న నెయ్యి.శనగపిండి, ఎండుద్రాక్ష, జీడిపప్పు, యాలకులు తెప్పించి లడ్డూలకు వాడాలని పోటు అధికారులకు సూచించారు.



అనాది కాలం నుండి ఏడుకొండలస్వామి దర్శనం తరువాత తిరుమల లడ్డూప్రసాదాలను పోటు కార్మికులు ఎంతో భక్తిభావంతో, రుచిగా శుచిగా తయారుచేస్తుంటారు. ప్రస్తుతం లడ్డూ ధర 50రూపాయలు ఉంది.

నాణ్యత ఉన్న వాటితో రుచికరమైన నమూనా లడ్డూలను(శాంపిల్స్) తయారుచేసే దిశగా చర్యలు తీసుకుం టున్నారు. ప్రస్తుతం భక్తుల అవసరాలకు ప్రతిరోజూ 4లక్షల లడ్డూల వరకు తయారవు తున్నాయి. 3.50లక్షల వరకు 50 రూపా యలు లడ్డూలు విక్రయాలు జరుగు తున్నాయి. ప్రతిరోజూ సరాసరి 4.50లక్షల నుండి 5లక్షల వరకు లడ్డూలు అవసరమ వుతున్నాయి. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి.

రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో నూతన విధానంలో నాణ్యతతో కూడిన లడ్డూలు భక్తులకు అందనున్నాయనేది అందరిలోనూ సంతోషం వ్యక్తమవుతోంది.

## ఎల్లుండి విఐపి బ్రేక్‌దర్శనాలు రద్దు

### - ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆణివార ఆస్థానం పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 16వతేదీ మంగళవారం ఆలయంలో ఆణివార ఆస్థానం జరగనుండటంతో 9వతేదీ మంగళవారం ఆలయంలో ఉదయం మహా యజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 5గంటల నుండి 10గంటల వరకు ఆనంద నిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు.

ఈ సందర్భంగా 9వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. 8వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## వెంకన్న సేవలో హంపి మఠం పీఠాధిపతి విద్యారణ్యభారతిస్వామి

**తిరుమల,జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని శనివారం ఉదయం హంపి మఠం పీఠాధిపతి జగద్గురు విద్యారణ్య భారతిస్వామి దర్శించు కున్నారు. ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న స్వామికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి శిష్యులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అందుకున్నారు. జెఇఒ వీరబ్రహ్మం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## భారతీయ జ్ఞానపరంపర కొనసాగించాలి

### - జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విసి ఆచార్య కృష్ణమూర్తి



**తిరుమల,జులై 6 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరభక్తిచానల్‌ద్వారా భారతీయ విజ్ఞాన పరంపర కొనసాగించాలని, మన పూర్వీకులు మనకు అందించిన జ్ఞానాన్ని ప్రచారంలోకి తీసుకురావాలని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఎస్వీబిసి 16వ వార్షికోత్సవం తిరుపతిలోని కార్యాలయంలో జరిగింది. ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఎస్వీబిసి ఆలయంలో జరిగే నిత్య కైంకర్యాలు, సేవలు, పూజలు ప్రపంచంలోని భారతీయులందరికీ ప్రత్యక్షప్రసారం చేసి స్వామివారి ఖ్యాతిని ఇనుమడింపజేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను రూపొందించి భక్తులకు ప్రసారం చేస్తుందని తెలిపారు.

## పెరిగిన వారాంతపు భక్తజనం!

**తిరుమల,జులై 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఉదయం 6గంటల సమయానికి వైకుంఠం-2లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు గోవిందుని దర్శనానికి ఐదుగంటలకుపైగా సమయం పడుతుంది. ఇక సాధారణ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు ఏకంగా 20గంటలు దర్శనానికి వేచి వుండాల్సిన అవసరం వుంది. వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ సమీపంలోని ఏటిసి క్యూలైన్ వద్ద 300 రూపాయలు ఆన్‌లైన్ టిక్కెట్ భక్తులను ప్రత్యేకంగా, 300రూపాయలు ప్రత్యేక కోటా సుపథం ప్రవేశ క్యూలైన్లు, వర్చువల్ సేవల టిక్కెట్ భక్తులను అందరినీ ఇక్కడ నుంచే ఆలయంలోనికి అనుమ తిస్తుండటంతో అంతా గందరగోళంగా మారింది. శనివారం ఉదయం తిరుమలలో సుమారు లక్షమంది భక్తులు ఉంటారు. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘులో వెంకన్న దర్శనం కల్పించారు.



# సమస్యల సుడిగుండంలో విద్యార్థులు

నాగమణీంద్ర పల్లాపు

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అయితే జూన్ 1 నుంచి ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకి తరగతులు ప్రారంభమయ్యాయి. ఇక జూన్ 12 నుంచి రాష్ట్రంలోని పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం 20 శాతానికి మించి రక్షిత త్రాగునీరు అందుబాటులో లేని పాఠశాలలున్నాయి. ఇక మరుగుదొడ్లు లేని పాఠశాలలు కూడా రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రంలోని 28,606 ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో సుమారు 25,26,907 మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. ఇక 11వేల ప్రైవేటు స్కూల్స్‌లో సుమారు 31లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కాగా జూన్ 12నుంచి పాఠశాలలు ప్రారంభమయ్యాయి. డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలు కూడా ప్రారంభమయ్యాయి. అయితే విద్యా సంవత్సరం ప్రారంభంకాగానే విద్యాసంస్థల యాజమాన్యాలు మొదట అడిగేది ఫీజులు. ఫీజులు చెల్లిస్తేనే కాలేజీలు, స్కూల్స్‌కి రావాలంటున్నారు. కొన్ని ప్రైవేటు స్కూల్స్ అయితే ఈ ఏడాది ఫీజు చెల్లించకపోతే విద్యార్థులు బుక్స్, నోట్‌బుక్స్ కూడా ఇవ్వకుండా ఆపిన సందర్భాలను కూడా చూశాము. ఇక ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు అయితే ఫీజు చెల్లించకపోతే కాలేజీకి రావద్దని ఖరాఖండిగా చెప్పేశాయి. దీంతో చేసేది లేక విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులో కొంత మేరకు చెల్లించి మిగిలిన ఫీజు తరువాత చెల్లిస్తామని బ్రతిమిలాడుకుంటే కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను కాలేజీలకు అనుమతిస్తున్నాయి. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన యాజమాన్యాలైతే ఏకంగా విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశాయి. విద్యార్థులయినా ఫీజులు చెల్లించాలని లేకపోతే ప్రభుత్వంనుంచి రావల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల అయినాచేయాలని స్పష్టం చేస్తున్నాయి. తమకు ఫీజులు ఏదో రూపంలో వస్తేనే విద్యార్థులకు వారి సర్టిఫికెట్స్‌ను జారీ చేస్తామని చెబుతున్నాయి. పాఠశాల స్థాయిలో విద్యార్థి 10 సంవత్సరాలపాటు ఉంటాడు. కాబట్టి స్కూల్ ఫీజులపై బాగా ఇబ్బందులు పడుతున్నారు. ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు ఉంటే వారి సంపాదనలో 90శాతం పిల్లల చదువులకు అయ్యే ఫీజుకే చెల్లించాల్సి వస్తుంది.



హైదరాబాద్‌లోని ప్రైవేటుపాఠశాలల్లో ఫీజులు దేశ రాజధాని ఢిల్లీలోని ప్రైవేటు స్కూల్స్ తరువాత హైదరాబాద్‌లోని స్కూల్స్‌లోనే ఫీజులు ఎక్కువగా ఉన్నాయని ఒక నివేదికలో బహిర్గతం అయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితే కమిటీ ప్రతిపాదనలు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్ పేరెంట్స్ ఆరోపించారు. స్కూల్ యాజమాన్యాలు 15శాతం కంటే ఎక్కువగా ఫీజును పెంచాలనుకుంటే ప్రభుత్వం నియమించిన జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ అనుమతులు తీసుకోవాలని సూచించింది. అంటే 15 శాతం కంటే ఫీజులు పెంచుకోవాలనుకుంటే యాజమాన్యాలు తమ ఇష్టం ప్రకారం పెంచుకోవచ్చునేది ప్రతిపాదనగా ఉంది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాలపరిమితిని రెండు, మూడుసార్లు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండు మూడుసార్లు కాలపరిమితి పెంచిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపాదనలపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫీజు నియంత్రణపై ఇప్పటివరకు ఎలాంటినిర్ణయం తీసుకోలేదు. దీంతో తిరుపతి రావు కమిటీ ఏర్పాటైన దగ్గర నుంచి కూడా ప్రైవేటు స్కూల్స్ ప్రతిఏడాది కనీసం 10శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూనే ఉన్నారు. ఈ ఏడాది 2024-25విద్యాసంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూ స్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్‌ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజులు ఇంత వసూలు చేయాలంటూ ఉత్తర్వులు ఏమీలేవు. కానీ ట్యూషన్ ఫీజుగా ఇంటర్ మొదటి సంవత్సరం వారికి రూ. 1940. ద్వితీయ సంవత్సరం వారికి రూ. 1980 వసూలు చేయాలని మాత్రం ఉత్తర్వులున్నాయి. వాటికితోడు ప్రతిఏడాది ఈఫీజును 10 శాతం పెంచాలని ఇంటర్‌బోర్డు నిబంధనల్లో ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి ఇప్పటివరకు 10 శాతం పెంపును ఇంటర్ బోర్డు అమలు చేయలేదు. ఇంటర్ బోర్డు నుంచి కానీ, ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఫీజులపై ఎలాంటి నిర్ణయం లేనందున ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.30,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. ఇక కార్పొరేట్ కాలేజీలు అయితే రెసిడెన్షియల్ పేరుతో రూ.2లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. కొన్ని కాలేజీలు ఏసీ పేరుతో రూ. 5లక్షల వరకు వసూలు చేస్తున్నాయి. రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటుస్కూల్స్ అన్నికలిపి సుమారు 40వేల వరకు ఉంటాయి. వాటిలో 62 లక్షలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక ఇంటర్మీడియట్‌కు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీల్లో కలిపి సుమారు 9.60లక్షల మంది వరకు ఉంటారు. రాష్ట్రంలోమొత్తంగా 1వ తరగతి నుంచి పీజీ, ఇంజనీరింగ్, మెడికల్, ఇతర ప్రొఫెషనల్ కాలేజీల విద్యార్థులు సుమారు 85 లక్షల నుంచి 90 లక్షల మంది వరకు ఉంటారు. దేశంలోని వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకోసం జాతీయ స్థాయిలో నేషనల్ ఎలిజిబిలిటీ కమ్‌ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పరీక్షను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నీట్-2024ను మే 5న నిర్వహించారు. ఈ పరీక్షకి దేశంలో సుమారు 24 లక్షల మంది హాజరయ్యారు. పరీక్షల ఫలితాలను జూన్ 4న ప్రకటించారు. అందులో 99.99పర్సంటైల్ మార్కులతో 67మందికి ఆలిండియా మొదటి ర్యాంక్‌వచ్చింది. దీంతో పేపర్ లీకైందంటూవిద్యార్థులు కోర్టును ఆశ్రయించారు. అలాగే 67మందిలో ఒకేసెంటర్‌లో పరీక్షను రాసిన 8మంది విద్యార్థులకి కూడా 99.99 పర్సంటైల్ మార్కులు వచ్చాయని వాటిలో అనుమానం ఉందని పేర్కొన్నారు. పరీక్షను నిర్వహించిన నేషనల్‌టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సమాధానం ఇచ్చుకోవల్సివచ్చింది. కొన్నిపరీక్ష కేంద్రాల్లో ప్రశ్నాపత్రం ఇవ్వడానికి ఆలస్యమైందని దాంతోవారికి గ్రేస్ మార్కులను ఇచ్చామని ఎన్‌టీఏ ప్రకటించింది. అలా గ్రేస్‌మార్కులుఇచ్చిన 720మార్కులకి గానూ715వచ్చే అవకాశంలేదని విద్యార్థులు చెబుతున్నారు. అయినప్పటికీ 715 మార్కులు వచ్చినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. పేపర్‌లీకైందని పరీక్షను తిరిగి నిర్వహించాలని దేశవ్యాప్తంగా విద్యార్థిసంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ●

కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో సైతం నీట్ పరీక్ష నిర్వహణపై.. జరిగిన అవకతవకలపై పార్లమెంట్‌లో చర్చించాలని పట్టుబట్టాయి. అయితే కేసు సుప్రీంకోర్టులో ఉన్న నేపథ్యంలో గ్రేస్ మార్కులు ఇచ్చిన 1363 మంది విద్యార్థులకి తిరిగి పరీక్షను నిర్వహిస్తామని ఎన్‌టీఏ సుప్రీంకోర్టుకి తెలిపింది. వారికి జూన్ 16న పరీక్షను నిర్వహించి జూన్ 23 ఫలితాలను ప్రకటించారు. వారికి పరీక్షలను నిర్వహించిన అనంతరం తిరిగిఅందరికీ ర్యాంకులను మార్చుతూ ఎన్‌టీఏ ర్యాంకులను ప్రకటించింది. అయితే నీట్ యూజీ-2024 పరీక్షను మే5న నిర్వహించగా మే 4న ప్రశ్నాపత్రం కొందరు లీక్ చేసి తమ వారితో పరీక్షను రాయించినట్టు వెల్లడయింది. లీక్ చేసిన వారు ఒక్కొక్కరి దగ్గర



రూ. 30 లక్షల నుంచి రూ. 32 లక్షల వరకు డబ్బులు తీసుకొని వాటిని వేరేవారికి ఇచ్చినట్టు బీహార్ పోలీసుల విచారణలో తేలింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్‌లోఇప్పటికే కొందరినీ అరెస్టు చేశారు. నీట్-2024 నిర్వహణలో అవకతవకలు జరిగిన నేపథ్యంలో నీట్‌ను తిరిగి నిర్వహించాలని సుప్రీంకోర్టులో కేసుకొనసాగుతోంది. పరీక్షను నిర్వహించడంపై ఈనెల8సుప్రీంకోర్టు విచారణ నిర్వహించనుంది. అంతకంటే ముందు ఈనెల 6నుంచి ప్రారంభంకానున్న నీట్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలని విద్యార్థులు కోరినప్పటికీ సుప్రీంకోర్టు అందుకుఅంగీకరించలేదు. దీంతో ఈ నెల8న జరిగే విచారణలో నీట్-2024 పరీక్ష తిరిగి నిర్వహిస్తారా? లేదా? అనేది స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

---

# మళ్లీ 'హోదా' రొద!

విశ్లేషణ
బీహార్

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికల ముందు రాజకీయం వేరు. అయిన తర్వాత రాజకీయ వేరు. బీహార్‌కు ప్రత్యేకహోదా ఇవ్వాలంటూ జనతాదళ్(యు)జాతీయ కార్యవర్గం తాజాగాచేసిన డిమాండ్ ఎన్నికల అనంతర రాజకీయంలో భాగమే. నిజానికి బీహార్ ఎప్పటి నుంచో ప్రత్యేకహోదా కోసం డిమాండ్ చేస్తోంది. గతంలో అసెంబ్లీలో కూడా తీర్మానం ఆమోదించారు. అటువంటిదే ప్రత్యేక హోదాడిమాండ్ నవ్యాంధ్రనుంచి కూడా రావడంతో మొత్తం అన్ని డిమాండ్లను కేంద్రం పక్కన పెట్టింది. 17వ లోక్‌సభలో కేంద్రం ఈ డిమాండ్లపైస్పష్టమైన సమాధానమే ఇచ్చిందికూడా. ప్రత్యేక హోదా అనేది ఒక ముగిసిన అధ్యాయమనీ, ఏ రాష్ట్రానికి కూడా ఇక ప్రత్యేకహోదా ఇచ్చే అవకాశం లేదనీ తెలియచేసింది. దానికి బదులుగా అవసరమైతే ప్రత్యేకప్యాకేజీ ఇస్తామని చెప్పింది. ప్రత్యేకహోదా కింద ఏ రాష్ట్రానికైనా చాలారకాల అదనపు సౌకర్యాలు, రాయితీలే లభిస్తాయి గనుక దానికోసమే ఎక్కువ డిమాండ్లువచ్చేవి. ఆంధ్ర-తెలంగాణ విభజన తర్వాత గత పదేళ్లుగా ఏపి కూడా పలుమార్లు ప్రత్యేకహోదా కోసం డిమాండ్‌చేసింది. కానీ కేంద్రం అంగీకరించకపోవడంతో ఆ డిమాండ్ చాలావరకు తెరమరుగైనట్లే కనిపించింది. అయితే18వ లోక్‌సభలో ఫలితాలు బిజెపి కంటె దాని మిత్రపక్షాలకు ఎక్కువ ఆశాజనకం కావడంతో కొత్తకొత్త డిమాండ్లు మళ్లీ తెరపైకి రావడం ఆరంభించాయి. జెడియు అధినేత అయిన నితీష్‌కుమార్ అలవాటుగా అనేక పార్టీలు మార్చినా, ఈసారి బిజెపికి ఇచ్చిన మద్దతును శాశ్వతంగా కొనసాగిస్తామని ప్రకటించడంతో ఆపార్టీపై బిజెపి అధికంగా ఆధారపడింది. అయితే లోక్‌సభ ఎన్నికల్లో జెడియుకు వచ్చిన సీట్లు పన్నెండు మాత్రమే. బిజెపి మరో మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీకి 16సీట్లున్నాయి. జనసేనకు ఉన్న నాలుగుసీట్లతో కలిపి ఏపి నుంచి బిజెపికి 20సీట్ల మద్దతు లభిస్తోంది. అందువల్ల బీహార్‌లో జెడియు, ఏపిలో టిడిపి, జనసేనల మద్దతు బిజెపికి చాలా అవసరమైంది. ఎన్డీయేలోని ఈ రెండు భాగస్వామ్యపక్షాల మద్దతుతో కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల సీట్ల బలాన్ని బిజెపి సాధించగలిగింది. తమ మద్దతుతో బిజెపికేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది గనుక, రాష్ట్రంలో తమ పార్టీకి లబ్ధి చేకూరేట్లుగా జెడియు వెంటనే ప్రత్యేకహోదా డిమాండ్‌చేసింది. ఇప్పుడు ఈ డిమాండ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఏదో ఒక ప్రకటన చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. టిడిపి అధినేత, ఏపి సిఎం చంద్రబాబు కూడా తాము ఇస్తున్నమద్దతుకు ప్రతిఫలంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా డిమాండ్ చేయడంతో కేంద్రంలోని ఎన్డీయె ప్రభుత్వానికి ఇది మరో గడ్డుసమస్యలా మారింది. సంకీర్ణ ప్రభుత్వంలో జెడియుకు రెండు మంత్రి పదవులు లభించాయి. అయితే అవి సరిపోవనీ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కూడా ఇవ్వాలనీ గత శనివారం (జూన్, 29) జెడియు జాతీయ కార్యవర్గం డిమాండ్ చేసిన తర్వాత రాష్ట్రంలోని మరి కొన్నిపార్టీల నుంచి కూడా అదే డిమాండ్ వినిపించింది.



నితీష్‌కుమార్

కేంద్రప్రభుత్వంలో పార్టీ భాగస్వామ్యం నేపథ్యంలో తమపార్టీ బాధ్యతతో పాటు ప్రజల అంచనాలు కూడా బాగా పెరిగిపోయాయనీ, ఏ కారణంగానైనా ప్రత్యేక హోదా ఇవ్వలేకపోతే ప్రత్యేక ప్యాకేజీ అయినా ఇవ్వాలనీ జెడియు డిమాండ్ చేస్తోంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదాను డిమాండ్ చేస్తూ గత యేడాది బీహార్ కేబినెట్ తీర్మానాన్ని ఆమోదించింది. అయితేమోడీ ప్రభుత్వానికి జెడియు మద్దతు చాలా అవసరం గనుక ప్రత్యేకహోదా డిమాండ్‌ను పునఃపరిశీలించగలదనే అభిప్రాయం వినిపిస్తోంది. బీహార్‌కు ప్రత్యేకహోదాఇస్తే ఏపికి కూడా ఇవ్వవలసి ఉంటుంది. రెండురాష్ట్రాలకు ఒకేసారి ఇస్తే మరికొన్ని రాష్ట్రాల నుంచి కూడా అటువంటి డిమాండ్లు రావొచ్చు. అది మరింత తలనొప్పికలిగించే విషయం గనుక కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ చేయడం వెనుక జెడియు ఎంత చిత్తశుద్ధితో ఉన్నదనే అంశంకూడా వినిపిస్తోంది. టిడిపి ఇప్పుడు బలమైన పార్టీగా అవతరించింది గనుక ఆ పార్టీఏపికి ప్రత్యేక హోదా కోరడానికి ముందుగా బీహార్ నుంచి డిమాండ్‌వస్తే దానిని కేంద్రం తిరస్కరించగానే టిడిపి డిమాండ్ చేయడం మానేస్తుందనీ, ఆవిధంగా టిడిపికి కూడా సమాధానం చెప్పినట్లవుతుందనీ బిజెపి భావిస్తోంది. అయితే గత గురువారం (4, జులై) చంద్రబాబు ప్రధాని మోడీని ఢిల్లీలో కలిసి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని అనడంతో వ్యవహారం కొత్తమలుపు తిరిగినట్లుగా కనిపిస్తోంది. నిజానికి తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికలలో అటు జెడియు, ఇటు బిజెపి కూడా బీహార్‌లో ఎక్కువే నష్టపోయాయి. 2019నాటి ఎన్నికలకంటె కూడా చాలా తక్కువ ఫలితాలు వచ్చాయి. గతఎన్నికల్లో బిజెపి17సీట్లలో విజయం సాధించగా, ఈ దఫా 12 సీట్లకే పరిమితమైంది. 2014లో బిజెపి 22 ఎంపి సీట్లు గెలుపొందడం గమనించవలసిన అంశం. అదే విధంగా జెడియు 2019లో 16 సీట్లు గెలుపొందగా, తాజాగా 12సీట్లు మాత్రమే సాధించగలిగింది. మరో మిత్రపక్షం 'లోక్ జనశక్తి' పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్)పోటీచేసిన 5 సీట్లలో విజయంసాధించింది. దానితో రాష్ట్రంనుంచిఎన్డీయె ఖాతాలోకి మొత్తం 30సీట్లు చేరాయి. విపక్ష ఇండియా కూటమిలోని ఆర్జేడికి 4, కాంగ్రెస్-3, సిపిఐ ఎంఎమ్‌కు 4సీట్లు వచ్చాయి. ఇవి ఎన్డీయె కంటె చాలా తక్కువే అయినా కాంగ్రెస్, ఆర్జేడి కలిస్తే అది బలమైన కూటమిగానే ఏర్పడుతుంది. వాటిలో ఆర్‌జెడి కూడా ఇప్పటికే బీహార్‌కు ప్రత్యేకహోదాను డిమాండ్ చేసింది. అధికార, విపక్ష సభ్యులు ఒకే డిమాండ్ చేయడంతో కేంద్రం ఇక దిగిరాక తప్పదనే అనుకుంటున్నారు. వచ్చే సంవత్సరం బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో, హోదా డిమాండ్ రాబోయే రోజుల్లో కీలకం కాగలదనే భావిస్తున్నారు. ఇటువంటి ఎత్తుగడలు నితీష్‌కు కొన్ని దశాబ్దాలుగా అలవాటేననీ, కేంద్రంలో బలహీనంగా ఉన్న బిజెపి ఎలాంటి నిర్ణయం తీసుకొంటుందో చూడాలనీ పరిశీలకులు భావిస్తున్నారు. ●

---

# సంస్కరణలవాదికే ఇరాన్ పట్టం

దేశం
ఇరాన్

గన్ని మోహన్

ఆంక్షలతో సతమతం అవుతున్న మధ్యప్రాచ్య దేశం ఇరాన్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికలు అగ్రరాజ్యాలకు ఆసక్తిని రేకెత్తించాయి. ఏడుదేశాలతో సరిహద్దులు కలిగిఉన్న ఆసియా దేశం ఇరాన్‌లో సంస్కరణల వాదిగా ముద్రపడిన మసౌద్ పెజెష్కియాన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో తొలివిడత ఓటింగ్ శాతం తగ్గినప్పటికీ రెండో విడత జరిగిన ఎన్నికల్లో పెజెష్కియాన్‌కు 54శాతం ఓట్లు లభించాయి. ప్రత్యర్థిగా నిలిచిన సాంప్రదాయవాది సయీద్‌జలీలీపై విజయం సాధించారు. మొత్తం మూడుకోట్ల ఓట్లు పోల్ కాగా డాక్టర్ పెజెష్కియాన్‌కు అనుకూలంగా 53.3శాతం ఓట్లు వస్తే జలీలీకి 44.3శాతం ఓట్లు లభించాయి. దీనితో హృద్రోగ నిపుణుడు పెజెష్కియాన్ ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే గత నెల 28న జరిగిన తొలి విడతఎన్నికల్లో కేవలం 40శాతం పోలింగ్ మాత్రమే నమోదుకాగా ఏఅభ్యర్థికి సైతం మెజార్టీ రాలేదు. ఇరాన్‌లో మాజీ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మేనెలలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అకాలమరణం పాలవడంతో ఈ ఎన్నికలు అనివార్యం అయ్యాయి. సంస్కరణల వాదిగా ముద్రపడిన పెజెష్కియాన్ ఇరాన్‌లో మోరల్ పోలీసింగ్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. దీనికితోడు ఇరాన్‌పై అగ్రరాజ్యాల ఆంక్షలు పెరిగిపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. ఆర్థికవృద్ధి క్షీణించింది. ద్రవ్యోల్బణం పెరుగుతూపోతోంది. ఇరాన్ కరెన్సీ గణనీయంగా పతనం చెందింది. ఆర్థికవృద్ధికి ఊతం ఇచ్చే ప్రణాళికలు అమలుకు రాకపోతుండటంతో ఇరాన్ యువత సాంప్రదాయ వాదులకు చెక్‌పెట్టారు. ఆంక్షలతో ఏకాకిగా మారుతున్న ఇరాన్‌ను మళ్లీ ప్రపంచంతో కలుపుతానని ఎన్నికల్లో ప్రచారంచేసిన పెజెష్కియాన్‌కు భారీస్థాయిలోనే మద్దతు లభించిందని చెప్పాలి. పాశ్చాత్యదేశాలు ప్రకటించిన ఆంక్షలు సడలిస్తే తన అణుకార్యక్రమం అదుపులో ఉంచడానికి అంగీకరిస్తూ 2015లో ఇరాన్‌చేసుకున్న అణు ఒప్పందాన్ని మళ్లీ సవరించుకునే దిశగా అగ్రరాజ్యాలతో చర్చలు జరుపుతామని పెజెష్కియాన్ చేసిన హామీలు ఇరాన్ యువప్రజానీకాన్ని అమితంగా ఆకర్షించాయి. ప్రత్యర్థి జలీలీ పాశ్చాత్య దేశాలకు బద్ధవిరోధి. అణుఒప్పంద పునరుద్ధరణకు తీవ్ర వ్యతిరేకి. మొదటిరౌండ్‌లో ఓటు వేయనివారిని జలీలీ అధ్యక్షుడు కాకుండా చూడటానికే ఈసారి పెజెష్కియాన్‌కు ఓటువేసారని అంచనా. ప్రత్యర్థి కరుడుగట్టిన సాంప్రదాయవాది అయిన జలీలీ విజయం సాధిస్తేబాహ్య ప్రపంచంతో మరింత ఘర్షణ పడేలా ఇరాన్‌ను నడిపిస్తారని, దేశానికి ఆయన తీసుకువచ్చేదిఏమీ లేకపోగా మరిన్ని ఆంక్షలతో ఇరాన్‌ని ఎక్కువ ఏకాకిని చేస్తారని ప్రజలు ముఖ్యంగా యువత భయపడ్డారు. ఇరాన్‌లో అత్యంశక్తివంతమైన గార్డియన్ కౌన్సిల్ 12 మంది సభ్యులతో పనిచేస్తుంది. మతపెద్దలు న్యాయనిపుణులు ఉన్న ఈకౌన్సిల్ ఇరాన్ రాజకీయాలపై ఎక్కువ పట్టుతో ఉంటుంది. ఆ కౌన్సిల్ పరిశీలనలోనే 70 మంది పేర్లలో



పెజెష్కియాన్

పెజెష్కియాన్, జలీలీ పేర్లుఎంపికయ్యాయి. ఏళ్ల తరబడి ఉన్న అశాంతి ప్రభుత్వ వ్యతిరేకతగా మారి దేశాన్ని రెండేళ్లక్రితం కుదిపేసింది. అనేక మధ్యతరగతి, యువ ఇరాన్‌ప్రజానీకం అపనమ్మకం పెంచుకుని ఓటువేసేందుకే రాలేదు. అయితే రెండోవిడత జరిగిన పోలింగ్‌లోమాత్రం సంస్కరణల వాదానికే ప్రజలు పట్టంకట్టారు. పైగా పెజెష్కియాన్ అభ్యర్థిత్వానికి మాజీఅధ్యక్షులు హసన్ రౌహని, మహ్మద్ ఖ్వాతామిల మద్దతుకూడా ఉంది. అందువల్లనే ఇరాన్‌ప్రజలు సంస్కరణలు రావాలని కోరుకున్నారు. ఆంక్షల చట్రం నుంచి అభివృద్ధి పథంలోకి ఇరాన్‌ను పయనింపచేయాలన్నదే వారి ప్రగాఢ ఆకాంక్షగా నిలిచింది. అందుకే ఈ సంస్కరణల వాది, హృద్రోగ నిపుణుడికి పట్టం కట్టారని స్పష్టం అయింది. పైగా సరిహద్దుల్లో ఉన్నఉద్రిక్తతలను కూడా సడలించుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇజ్రాయిల్‌నుంచి తరచూ తమకు ముప్పు ఎదురవుతూనే ఉంది. ఇటీవలి కాలంలోనే ఇరుదేశాలు ఒకరిపై ఒకరు క్షిపణులు, డ్రోన్లు కూడా ప్రయోగించుకున్నారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో అగ్రరాజ్యాల జోక్యంతో తాత్కాలికంగా దాడులను ఉపసంహరించుకున్నారు. ఇదేపరిస్థితి ఎదురైతే మళ్లీ అశాంతి తప్పదన్న భావన ప్రజల్లో నెలకొంది. సాంప్రదాయ వాదుల కారణంగా ప్రపంచదేశాల్లో ఇరాన్ మరింతగా ఏకాకి అవుతుందన్న ఆందోళన ప్రజలను సంస్కరణల వాదులవైపు మళ్లించిందని ఈఎన్నికలు రుజువుచేసాయి. గాజా యుద్ధంతో ఘర్షణలు, అణ్వాయుధ కార్యక్రమంపై పశ్చిమ దేశాలతో విభేధాలు, దేశీయంగా ప్రజల్లో పెరిగిపోయిన అసంతృప్తివంటివే మార్పును కోరుకున్నాయి. మొత్తం 6.1కోట్లమంది ఓటర్లకు గానుతొలివిడత 40శాతంమంది మాత్రమే పోలింగ్‌లో పాల్గొన్నారు. 1979 ఇరాన్ విప్లవం తర్వాత అతితక్కువ స్థాయిలో పోలింగ్ జరగడం ఇదే మొదటిసారి. అలాగే రెండేళ్లక్రితం హిజాబ్ ధరించలేదన్న కారణంతో అరెస్టు చేసిన మాషాఅమేని అనేయువత పోలీస్ కస్టడీలో చనిపోయిన సంఘటన ఇరాన్‌ను కుదిపేసింది. మోరల్ పోలీసింగ్‌కు వ్యతిరేకంగా యువత దేశవ్యాప్త నిరసనలు నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన ఈ సంఘటన ఇరాన్‌లోని యువతలో నెలకొన్న వ్యతిరేక భావాన్ని రుజువు చేసాయి. 8.28 కోట్ల జనాభా ఉన్న ఈదేశంలో వ్యవసాయం, హైడ్రోకార్బన్, ముడిచమురు, గ్యాస్ నిక్షేపాలు అత్యధికంగా ఉన్న దేశం. అభివృద్ధికి అపారమైన వనరులున్నా సాంప్రదాయ పిడివాదంతో దేశం వెనుకబడిందన్న వాదన ఉంది. ఇప్పుడు కొత్తగా ఎన్నికైన సంస్కరణల వాది నేతృత్వంలో అయినా ఇరాన్ ప్రపంచానికి చేరువ అవుతుందన్న విశ్వాసం అక్కడి యువతలో పెరిగింది. అందుకు అనుగుణంగా దేశాన్ని ప్రగతిపథంలో నడిపించే విధంగా అటు దౌత్యనీతిని, ఇటు ఆర్థిక స్వావలంబనను సాధించగలనన్న నమ్మకాన్ని ఇప్పుడు పెజెష్కియాన్ ఇరాన్ ప్రజలకు కలిగించాల్సిన అవసరం ఎంతో ఉంది. ●

---

# వ్యవస్థల పటిష్టతే ప్రజాస్వామ్యానికి రక్ష

బి. లలితానంద ప్రసాద్

అటు కేంద్రంలోనూ ఇటు కొన్ని రాష్ట్రాల్లోనూ తాజాగా నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. గత అనుభవాల దృష్ట్యా ఇవి అన్నివిధాల ప్రజాస్వామ్యబద్ధంగా స్వచ్ఛమైన ఆదర్శపాలన ఇస్తాయని ఆశాభావంతో ఉండడం సహజం. గత ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో అది కొత్త వారి సానుకూలత కన్నా ఇంతకుముందున్న వారికి ప్రతికూలంగా ఉండటం సర్వసాధారణమైంది. ఎంతో ఆశాభావంతో మార్చిన ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ప్రజలకు నిరాశనే మిగల్చడం పరిపాటిగా పరిణమించింది. కనీసం ఇక ముందు అయినా మంచి మార్పురావాలని కోరడం అత్యాశకాదు. ఏది దానంతట అదిరాదు. అందుకు సంబంధితులంతా బాధ్యత వహించాలి. గత దశాబ్దంగా ప్రజాస్వామ్య మూలస్తంభాలైన పార్లమెంటు, ఎన్నికల వ్యవస్థ, న్యాయవ్యవస్థ, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, యంత్రాంగం, మీడియా లాంటివి నిర్వీర్యమై అనేక సందర్భాల్లో పరాధీనమై స్వతంత్ర కోల్పోయినట్లు నిష్పాక్షిక, నిష్కర్ష ఆలోచనాపరుల అంచనా. ఇవన్నీ విడివిడిగాను, సమిష్టిగాను. ఎన్నడూ లేని రీతిలో ఇటీవల సమస్తం ఏకవ్యక్తి చుట్టూ పరిభ్రమించు పరిణామం ప్రపంచానికి అంతా పారదర్శకం. ఇవి ఎవరి కారణాలతో వారికి దేశీయంగా మీడియాలో రాకున్నా అంతర్జాతీయ మీడియాకళ్లు కప్పలేదనటం స్పష్టం. ఇందుకు ఎన్నికల ఫలితాలు అనంతరం ఆయా దేశాల్లో అందునా అమెరికా లాంటి అగ్రరాజ్య పత్రికల్లోని స్పందనలే తార్కాణం. వ్యక్తులెంతటి వారైనా వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కారు, కాలేరు. వారి కోసం కాకపోయినా దేశం, పౌరుల, వర్తమానం, భవిష్యత్తు దృష్ట్యా అయినా తప్పనిసరిగా గత దశాబ్దపు పాలనలో ఆయా మౌలిక రాజ్యాంగ వ్యవస్థల పరిస్థితి పునర్ వివేచన చేసుకుంటే గాని సరిదిద్దడానికి అవకాశం ఉండదు. యావత్తు దేశానికి శాసన నిర్మాణ వ్యవస్థ అయిన పార్లమెంటు పనితీరు ఎంతటి అధమ స్థితిలో ఉందో చెప్పనలవి కాదు. సమావేశాలు జరిగింది అతి తక్కువ కాలం. అందులో ప్రధాని లాంటి వారు హాజరైంది మరీ తక్కువ. ఇక ప్రతి బిల్లు ఇంచుమించుగా ఎలాంటి చర్చలు లేకుండా చట్టాలు అయినాయి. అత్యధిక మెజార్టీ పేరుతో ప్రతిపక్షాన్ని నామవశిష్టం చేసేశారు. ఆఖరికి కీలక నేతలను అనర్హులు గావించడానికి వెనుకాడలేదు. అధమస్థాయి అవహేళనతో ప్రజల ముందు చౌకబారుగా మిగిలారు. గత పదిసంవత్సరాలుగా బిల్లులు చట్టాలుగా రూపొందించాల్సిన ప్రతి విధాన నిర్ణయాల ప్రక్రియ పిఎంఒకే పరిమితమైంది. అనేక విషయాల్లో మంత్రి వర్గాన్ని, పార్లమెంటును పూర్తిగా విస్మరించింది. ప్రత్యర్థులమీద వాచాలతతోదాడులు నిత్యకృత్యాలు అయినాయి. అసమ్మతి స్వరాల్ని నలిపివేశారు. ఆర్థిక నేరస్తులు చెంత చేరగానే పవిత్రులు అయ్యారు. నిశ్శబ్ధంగా దేశాన్ని దాటించారు. ఎన్నోఆశలతో ఆకాంక్షలతో మార్పుకోరి ఎంపిక చేసుకున్నవారి పరిస్థితి నానాటికీ తీసికట్టు అన్నట్లు ఉంటే ఇక వారికి దిక్కెవరు?అసంఖ్యాక అట్టడుగు వారి బతుకులు బాగుపడేది ఎప్పుడు? కనీసం ఏనాడైనా ఆలోచిస్తున్నారా ఈ కుబేర ప్రజాప్రతినిధులు. వారి బతుకులని, జీవనాన్ని ఏ కొంతైనా మెరుగుపరచకపోగా భావోద్వేగాలు రెచ్చగొట్టి, పరస్పర విద్వేషాలు రెచ్చగొట్టేది స్వలాభం పంటలు పండించుకోవడానికా?అన్యోన్యంగా ఉండే సభ్య సమాజాన్ని నిట్టనిలువుగా చీల్చడానికా? గతంలో 2016లో డిమానిటైజేషన్, 2017లో జిఎస్టీ, అనంతరం రైతుచట్టాలు లాంటివి ఎన్నో ఎలాంటి సమగ్ర చర్చలు లేకుండానే బిల్లులు చట్టాలైనాయి. మొదటి దానివల్ల నల్లధనం అంతా తెల్లధనం అయింది. రెండో దాని వల్ల రాష్ట్రాల ఆదాయాలు కోల్పోవడంతోపాటు ప్రతిదాని ధరలు ఆకాశాన్నంటాయి. మూడోది ఉద్యమానికి దారితీసి ఉపసంహరణ తప్పనిసరి అయింది. ఇలాంటి దాఖలాలు అనేకం. లక్షలాది ఓటర్లచే ఎన్నికకాబడిన వారు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చకుంటే ఇక ఆ పౌరులకు దిక్కెవరు? శాసన నిర్మాణ వ్యవస్థ ఇలాఉంటే ఇక మిగతావాటి మాటేమిటి? అన్ని పక్షాలకు చెందినవారు ప్రతి బిల్లువిషయంలో సమగ్ర




చర్చల్లో భాగస్వాములు కావాలి. అధికారపక్షం వారిని భాగస్వాములు చేయాలి. తద్వారా వారి మేధా సంపత్తి ప్రజానీకానికి శ్రేయస్కరం కాగలదు. అందుకు తగిన కృషి, అధ్యయనం, ప్రజల ప్రయోజనం పట్ల పూర్తి నిబద్ధత, అంకితభావం, పరస్పర విరుద్ధ అంశాలలో విధానాల సమన్వయ, సంయమనం దృష్టి ఉంటే గాని సాధ్యపడదు. ఇవి ఉన్నవారు సైతం వాటిని నిరంతరం పెంపొందించుకుంటూనే ఉండాలి. లేనివారు అందుకు ఉపక్రమించాలి. అప్పుడే వారు బాధ్యతల్ని, ప్రజలపట్ల విద్యుక్తధర్మాన్ని, కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించగలరు. ఈ 18వ పార్లమెంటులో ఉన్న 90శాతంపైగా కోటీశ్వరులు ఎంతగా ఈపని చేయగలరనేది రాగలకాలం తెలుపుతుంది. రాజ్యాంగం ప్రసాదించిన మరో అత్యున్నత వ్యవస్థ న్యాయవ్యవస్థ. ఇది అనేక సందర్భాలలో కేంద్రం అధికార కనుసన్నలలో మెలుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటుంది. ఆయా రాష్ట్రాల్లో అందునా గుజరాత్ లాంటిచోట్ల జరిగిన మారణహోమం, మతపర విధ్వంసాల తీర్పులపై వాటి నిష్పాక్షికతపై అనేక వర్గాల్లో పలు విధాల అనుమానాలు ఉన్నాయి. అంతేగాక కొందరు ఉన్నత స్థానాల్లో వారు సైతం అత్యున్నత న్యాయస్థానాల తీర్పులు తప్పుపట్టడం, వాటికి వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం, పదవీ విరమణ అనంతరం న్యాయమూర్తులు రాజకీయ పదవుల స్వీకరించడం లాంటివి అనేకం ప్రజల కలవరానికి కారణం అవుతున్నాయి. న్యాయవ్యవస్థ స్వతంత్రత, నిష్పాక్షికత, ప్రతిష్ట, పనితీరు మిగతా వ్యవస్థలను సరిచేయడానికి కాక ప్రజాస్వామ్య పరిరక్షణకు, పరిఢవిల్లడానికి కారణమవుతుంది. ఈవ్యవస్థ అలా ఉండాల్సిన, ఉంచాల్సిన నైతిక బాధ్యత కూడా ఎన్నికైన ప్రభుత్వాలపైన, అందులో శాసన నిర్మాణ కేంద్రమైన పార్లమెంటుపైన అత్యధికంగా ఉంది. లేకుంటే దాని దుష్ఫలితాలు దీర్ఘకాలంగా బహురూపాల్లో యావత్తు సమాజం భరింపక తప్పదు. ఇదిఅన్ని వ్యవస్థలకు వర్తిస్తుంది. ఇందుకు సుప్రీంలో, రాష్ట్ర హైకోర్టులోను సంవత్సరాల తరబడి ఉన్న వేలాది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. వారికి కావాల్సిన సమస్త మౌలికసదుపాయాలు అదనంగా కల్పించాలి. ఉన్నవాటిని మెరుగుపరచాలి. తద్వారానైనా సర్వత్ర పేరుకుపోయి ఉన్న లక్షలాది పెండింగ్ కేసులను పరిష్కరించవచ్చు. గత దశాబ్దంగా కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో గణనీయమైన గుణాత్మక మార్పులు వచ్చాయి. జిఎస్టీతో రాష్ట్రాల ఆదాయాలకు గండిపడింది. ఉమ్మడి జాబితాలో కొన్నింటిని కేంద్రం కబళించింది. ఇలాంటి వాటితో రాష్ట్రాల స్వేచ్ఛను హరించే కేంద్రం గుత్తాధిపత్యం చెలాయించడం ప్రజాస్వామ్యంలో, ఫెడరల్ వ్యవస్థలో సరైంది కాదు. దీని కారణంగా రాష్ట్రాలు తమ స్వతంత్రతను కోల్పోతున్నాయి. పరస్పర ఆరోపణలకు తావిస్తున్నాయి. అనేక అంశాలపై కేంద్రంపై ఆధారపడాల్సివస్తుంది. వీటి పరిధి విస్తరించే కొలదీ సమస్యలు సంక్లిష్టం అవుతున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ 'నీట్' పరీక్షల ఉదంతం. సంక్లిష్టత తగ్గితే సమస్య ఉధృతి విస్తృతి తగ్గుతుంది. ఇవన్నీ ఒకఎత్తయితే గతదశాబ్దంగా దేశవ్యాప్తంగా విపక్షాలు అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో ప్రతిచోట గవర్నర్ వ్యవస్థపాత్ర పరమ జుగుప్సాకరంగా తయారైంది. ఒక రాష్ట్ర రాజ్యాంగ అధినేత ఇంతలా దారుణంగా దయనీయంగా ప్రవర్తిస్తారనినాటి రాజ్యాంగ నిర్మాతలు ఎవరు కనీసంఊహించిఉండరు. ఈ వ్యవస్థలో వారు ఎవరైనా వారి ఆలోచనాసరళి, పనితీరు మార్చుకుని సరైన పంథా అవలంబించకుంటే అదిప్రజల్ని, ప్రజాస్వామ్యాన్ని తమస్థాయిని కించపరుచుకున్నట్లు. రాజ్యాంగరీత్యా ప్రతివ్యవస్థకు దాని హక్కులు, బాధ్యతలు దానికిఉంటాయి. వ్యక్తిలేకుండా వ్యవస్థలుండవు. వ్యవస్థ పటిష్టతకు సక్రమవర్తనకు అందరుపూర్తి బాధ్యులు. వారివ్యక్తిత్వం, విజ్ఞత, వివేకం, వివేచన, నిబద్ధత, సమర్థత, అంకితభావం, లాంటి సమస్త లక్షణాలు వారి పనితీరుపై ప్రతిఫలిస్తాయి. వీటిలో ఏకొంతైనా మార్పువస్తేనే అధికార మార్పిడికి అర్థంపరమార్థం. లేకుంటే ఎప్పటిలా పేరుమార్పు, సంవత్సరాల్లో మార్పు తప్పపరిస్థితులు అన్ని ఎక్కడ వేసినగొంగళి అక్కడే అన్నట్లుఉంటాయి. ఇదివ్యవస్థల పటిష్టత ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ద్వారానే సాధ్యం. ఇందుకు నిజాయితీగా సమిష్టి కృషి అవసరం. ●

# అయోధ్య తరహా ఓటమి బిజెపికి గుజరాత్‌లోనూ తథ్యం

### అహ్మదాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ



**అహ్మదాబాద్, జులై 6:** గుజరాత్‌లో అధికారంలో ఉన్న బిజెపికి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్య తరహా ఓటమి తప్పదని, ఈసారి ఎన్నికల్లో గుజరాత్‌లోని అధికారపక్షానికి అదే ఓటమి ఎదురవుతుందని ఇండియా కూటమి లోక్‌సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ హెచ్చరించారు. గుజరాత్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ మాట్లాడుతూ పార్టీప్రతి కార్యకర్త కూడా రాష్ట్రంలో బిజెపిని ఓడించేందుకే పని చేస్తారని అన్నారు. సాహసికులయిన బబ్బర్‌షేర్ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు ఈసారి బిజెపిని ఓడించి తీరుతారన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు బిజెపి అయోధ్యలో అంటే ఫైజాబాద్ నియోజకవర్గంలో చవిచూసిన ఓటమి ఇపుడు గుజరాత్‌లో కూడా తప్పదని రాహుల్ పేర్కొన్నారు. గుజరాత్‌ప్రజలు నిర్భయంగా ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడితే బిజెపి కచ్చితంగా ఓటమి పాలవుతుందని, ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గుజరాత్ అసెంబ్లీలో కాంగ్రెస్ విజయం సాధించి తీరుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యాలయంపై బిజెపి కార్యకర్తల దాడిపై ఆయన స్పందిస్తూ మా ఆఫీసులోకి దూసుకువచ్చి ధ్వంసంచేసి మాకు సవాల్ విసిరారని, ఇపుడు మేం చెపుతున్నాం ఆపార్టీకి గుజరాత్‌లో ఓటమి తప్పదని అన్నారు. వారి ఇదేవిధంగా మా కార్యాలయాలను ధ్వంసంచేస్తే మేం ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసానతమని హెచ్చరించారు. అహ్మదాబాద్‌లోని పాల్డి ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై ఈ నెల ఒకటవ తేదీ విహెచ్‌పి, బరుగంగ్‌దళ్ కార్యకర్తలు గాంధీ పోస్టర్లను పాడుచేసారని వాచ్‌మాన్ గర్భిణీ కూతురిపైనా దాడిచేసారని రాహుల్ ఆరోపించారు. ఈ సంఘటన జరిగిన మరుసటి రోజే రాహుల్ అక్కడి సమావేశానికి రావడం జరిగింది. అంతకుముందే బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలమధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగాయి. పోలీసుల కథనం ప్రకారం రెండు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయని, ఐదుగురు పోలీసు సిబ్బంది తోపాటు ఒక అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కూడా గాయపడినట్లు తేలింది. మహాత్మాగాంధీ జన్మస్థలం గుజరాత్ అని కాంగ్రెస్ పార్టీ అహింసా విలువలకు కట్టుబడి పనిచేస్తుందని, పార్టీ కార్యకర్తలు సంయమనంతో ఉండాలని రాహుల్ పిలుపునిచ్చారు. ఎవ్వరికీ భయపడవద్దని వారికి సరైన రీతిలో గుణపాఠం చెబుతామని రాహుల్ ధైర్యం చెప్పారు. అలాగే సమావేశంలో గుజరాత్ కాంగ్రెస్‌లో తలెత్తుతున్న కొన్ని లోపాలను ఎతినతచూపించారు. భవిష్యత్తులో ఇలాంటివి పున రావృతం కాకుండా చూసుకోవాలన్నారు. గుజరాత్ కాంగ్రెస్‌లో రెండురకాల నాయకులున్నారని, ఒకరు రేసుగుర్రాల్లా దూసుకుపోతుంటే మరోటి పెళ్లిళ్లకు వెళుతున్న గుర్రంలా ఉందని పేర్కొన్నారు. కొన్నిసార్లు కాంగ్రెస్‌పార్టీ ఈ పెళ్లిళ్ల గుర్రాలను కూడా రేసుగుర్రాల్లా మారుస్తుందని అయితే ఈరెండు గుర్రాలను సమన్వయం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారన్నారు. అయోధ్యలో బిజెపి ఓటమి అనివార్యం అయిం దని, ప్రజలనుంచి భూమిని లాక్కున్నారని, వారి షాపులు, ఇళ్లు అన్నీ బుల్‌డోజర్‌తో నేలమట్టం చేసారని, ఇప్పటికీ వారికి పరిహారం చెల్లించలేదని రాహుల్ ఆరోపించారు. అధ్వానీజీ ప్రారంభించిన ఈ ఉద్యమం అయోధ్యను కేంద్ర బిందువు చేసిందని, ఇపుడు ఇండియా కూటమి ఓడించిందని గాంధీ అన్నారు. బిజెపి యువజన విభాగం ఇచ్చిన ఫిర్యాదుపై ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసారు. వీరిని కలిసేందుకు రాహుల్ గాంధీ వెళ్లాలనుకుంటే వెంటనే వాస్నా పోలీస్ స్టేషన్‌నుంచి వారిని సబ ర్మతి సెంట్రల్‌జైలుకు తరలించారు. ఐదుగురిని సీజెఎం బిజి రాథోడ్ ఎదుట హాజరుపరిచామని, పోలీస్ రిమాండ్ గడువు నేటితో ముగియడంతో మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరిచామని వెంటనే జైలుకు తరలించాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇమ్రాన్ ఖేడావాలా మాట్లాడుతూ రిమాండ్ సమయం సాయంత్రం నాలుగు వరకూ ఉంటే పోలీసులు హడావిడిగా కార్య కర్తలను తరలించారని అన్నారు. పార్టీ లీగల్‌సెల్ సబర్మతి సెంట్రల్‌జైలు అధికారులను సంప్రదించి అనుమతి కోరిందని అన్నారు. జైలులో కార్య కర్తలను కలవలేనిపక్షంలో రాహుల్ వారి కుటుంబాలను కలుస్తారని ఖేడావాలా తెలిపారు. పోలీసులు రెండుగ్రూపుల పైనా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసారు.

ఒక ఎఫ్ఐఆర్‌లో 450 మంది బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలపై నమోదుచేస్తే మరోటి బిజెపి యూత్‌వింగ్‌చేసిన ఫిర్యాదుపై నమోదుచేసారు. ఈ ఎఫ్ఐఆర్‌తోనే ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేసారు. రాహుల్ తన పర్యటనలో రాజ్‌కోట్ గేమింగ్ జోన్‌ప్రమాదంలో మృతుల కుటుంబాలను కూడా కలవాల్సి ఉంది, అలాగే వదోదరలో పడవమునిగిన సంఘటనలో బాధితులు, మోర్బి వంతెన కూలిన సంఘటనలో బాధితుల కుటుంబాలను కలుస్తారని పార్టీ కార్యవర్గం వెల్లడించింది.

### కోట్లలో ఆస్తులు.. ఆడి కారు.. విమానంలో చెక్కర్లు!

# గుజరాత్‌లో చిక్కిన అంతర్రాష్ట్ర దొంగ





**గాంధీనగర్, జులై 6:** కాలం కలిసొచ్చినంత సేపు.. మనం ఏం చేసినా చెల్లుతుంది. అదే కాలం కొద్దిగా కలిసి రాకుంటే.. ఎక్కడ పడాలో అక్కడే పడేటట్లు చేస్తుంది. అదే జరిగింది. రోహిత్ కనుబాయి సోలంకి విషయంలో. ఒక ఊరు, ఒక ప్రాంతం, ఒక రాష్ట్రమన్నట్లుగా కాకుండా.. చాలా రాష్ట్రాల్లో తన చోరకళను ప్రదర్శించాడు. అలా అతగాడు ఇటీవల గుజరాత్ పోలీసులకు చిక్కాడు. ఆ క్రమంలో 'అతడిని' ఖాకీలు తమదైన శైలిలో విచారణ చేశారు. దీంతో చోర కళలోని అతడి హస్తప్రావీణ్యాన్ని చూసి కనిపించని నాలుగో సింహం సైతం ఆశ్చర్యపోయింది. దీంతో అతడిని.. అతడిలోని టాలెంట్‌ను చూసి పోలీసులు సైతం ఈ సందర్భంగా ముక్కున వేలేసుకున్నారు.

పోలీసులు విచారణలో.. తనకు ముంబైలో విలాసవంతమైన ప్రాంతంలో ముంబ్రాలో ఒక ప్లాట్ ఉందని ఒప్పుకున్నాడు. దాని విలువ రూ. కోటి ఉంటుందని చెప్పాడు. అలాగే ఆడి కారు సైతం తనకుందన్నాడు. అయితే చోరీల కోసం విమానంలో ప్రయాణాలు చేస్తూ.. ఫైవ్‌స్టార్ హోటళ్లలో దిగేవాడినని విచారణలో సోలంకి అంగీకరించాడు.

ఇక మొత్తం 19 చోరీ కేసుల్లో సోలంకి నిందితుడిగా ఉన్నాడు. వలసద్‌లో మూడు, సూరత్ లో ఒకటి, పోర్‌బందర్‌లో ఒకటి, సెల్వాల్‌లో ఒకటి, తెలంగాణలో రెండు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు, మధ్యప్రదేశ్‌లో రెండు, మహారాష్ట్రలో ఒకటి చొప్పున అతడిపై చోరీ కేసులు నమో దయ్యాయని పోలీసులు వివరిం చారు. ఇక మహా రాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో సైతం పలు చోరీలకు సోలంకి పాల్పడినట్లు అంగీకరిం చాడని పోలీసులు తెలిపారు. ముస్లిం మహిళతో వివాహం కోసం సోలంకి తన పేరును అర్హాన్‌గా మార్చు కున్నాడని పోలీసులు పేర్కొన్నారు. అయితే సోలంకికీ డ్రగ్స్ అలవాటు ఉందన్నారు. ముంబైలోని నైట్‌క్లబ్బులు, డ్యాన్స్ బార్లలో గడుపుతూ.. అతడు జీవితాన్ని ఖుషీ ఖుషీ చేసేవాడని గుజరాత్ పోలీసులు తెలిపారు. ఇక అతడి ఒక నెల ఖర్చు రూ. 1.50 లక్షలు ఉందని సోలంకి చెప్పాడని పోలీసులు వివరించారు. మొత్తం 64 కళల్లో చోర కళ కూడా ఉంది. ఆ కళకు.. వేష భాషలు, ప్రాంతాలతో పట్టింపు లేదని రోహిత్ కనూబాయి సోలంకి.. తన చర్యల ద్వారా రుజువు చేశాడనే విషయం స్పష్టమవుతుంది. వాపీలో రూ. లక్ష చోరీ జరిగింది. ఈ కేసులో అతడిని గుజరాత్ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. అ క్రమంలో అతడు.. తన గత చరిత్రను పోలీసుల ముందు వివరించాడు.

# ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా మసౌద్ పెజెష్కియాన్

### సంస్కరణవాదికే పట్టం..



**టెహరాన్, జులై 6:** ఇబ్రహీం రైసీ (63) హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఇరాన్‌లో కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేసేందుకు ఎన్నికలు నిర్వహించారు. వాటిలో మసౌద్ పెజెష్కియాన్ విజయం సాధించారు. పిడివాదిగా పేరు పొందిన సయీద్ జలిలితో పోటీపడి గెలుపొందారని ఆదేశ హోంమంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ ఎన్నికల్లో 30 మిలియన్ల మంది ఓటు వేయగా పెజెష్కియాన్‌కు 16 మిలియన్లు.. జలిలికి 13మిలియన్ల ఓట్లు వచ్చాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. సంస్కరణవాదిగా పేరున్న మసౌద్.. హృద్రోగ నిపుణుడు. ఇరాన్‌ను ఆంక్షల చట్రం నుంచి బయటకు తీసుకురావడానికి పాశ్చాత్య దేశాలతో సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తానని తన ప్రచారంలో పేర్కొన్నారు. ఆయన అభ్యర్థిత్వానికి మాజీ అధ్యక్షులు హసన్ రౌహానీ, మహమ్మద్ ఖాటామి మద్దతు ఉంది. ఇదిలా ఉంటే.. జూన్ చివర్లో అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి పోలింగ్ జరిగింది. అయితే నాటి పోలింగ్‌లో దాదాపు 60 శాతం మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోకపోవడంతో జులై 5న రెండో బ్యాలెట్ (రన్ ఆఫ్ పోలింగ్)ను నిర్వహించారు. గత కొన్నేళ్లుగా ఇరాన్ ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టాల నేపథ్యంలో ఆగ్రహంతో ఉన్న ప్రజలు ఈ ఓటింగ్ పట్ల ఆసక్తి చూపలేదు. ఇద్దరు అభ్యర్థులను, వ్యవస్థను తిరస్కరించడానికే వారు ఇలా చేశారని మునుపటి ఓటింగ్ గురించి రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పోలైన ఓట్లలో 50 శాతంపైగా వచ్చిన వారే విజేతఅవుతారని ఇరాన్ చట్టాలు చెబుతున్నాయి. అలా రానప్పుడు అగ్రస్థానంలో ఉన్న ఇద్దరు అభ్యర్థుల మధ్య వారంరోజుల తర్వాత రన్ ఆఫ్ పోలింగ్ నిర్వహించాలి. ఇలా 2005లో ఒకే ఒక్కసారి జరిగింది. ఇప్పుడు కూడా రన్ ఆఫ్ పోలింగే.



## తొక్కిసలాట బాధ్యులు తప్పించుకోలేరు..

### హత్రాస్ ఘటనపై భోలేబాబా

**న్యూఢిల్లీ, జులై 6:** ఉత్తరప్రదేశ్‌లో జరిగిన హత్రాస్ తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. దాంతో భోలే బాబా పేరు దేశమంతా మారుమోగిపోయింది. ఈ నేపథ్యంలో ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఆ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జులై2 ఘటనతో మేం చాలా వేదనకు గురయ్యాం. ఈ క్లిష్ట సమయంలో ఆ భగవంతుడు బాధను భరించే శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. తొక్కిసలాటకు బాధ్యులైన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని నేను నమ్ముతున్నాను. నాకు ప్రభుత్వంపై విశ్వాసం ఉంది. మృతులు, గాయపడిన కుటుంబాలకు అండగా ఉండాలని కమిటీ సభ్యులకు సూచించాను అని మీడియా ముందు మాట్లాడారు. అలీగఢ్‌తో పాటు హత్రస్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో సత్సంగ్ పేరుతో బాబా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతుంటారు. వేల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. కొన్నిసార్లు లక్షల్లో జనం వస్తుంటారు. జులై 2న హత్రస్‌లో నిర్వహించిన సత్సంగ్‌కు 80వేల మందికి ఏర్పాట్లు చేయగా రెండున్నర లక్షల మంది హాజరయ్యారు. సేవాదర్ ఆర్మీగా పిలిచే బృందం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇక ఆ రోజు ముఖ్య సేవాదర్‌గా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్ పోలీసుల ముందు లొంగిపోయాడు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో అతడే ప్రధాన నిందితుడిగా ఉన్నాడు.

## కొత్త ప్రధానికి బాధ్యతలు అప్పగించి సైకిల్‌పై సాధారణ పౌరుడిగా మాజీ ప్రధాని నిష్క్రమణం

**హేగ్, జులై 6:** నెదర్లాండ్స్ ప్రధానమంత్రిగా 14 ఏళ్లు సేవలందించిన మార్క్ రుట్టే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. అయితే కొతనత ప్రధానిగా ఎన్నికయిన డిక్‌షూఫ్‌కు అధికారికంగా బాధ్యతలు అప్పగించి రుట్టే సాధారణ పౌరుడిగా సైకిల్ తొక్కుకుంటూ వెళ్లిపోయారు. అయితే ఇలా చేయడం ఆదేశ ఆచారంగా చెపుతున్నారు. ఎలాగైతే ఖాళీ చేతులతో ప్రజలకు ప్రాతినిధ్యం వహించడానికి వచ్చారో అలాగే వెళ్లిపోవడం అక్కడ జరుగుతుందని స్థానికులు చెపుతున్నారు. అలా మాజీ ప్రధాని రుట్టే సైకిల్‌పై వెళ్లిన విడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విడియోలో ఆయన సైకిల్‌పై అధ్యక్ష భవననుంచి బయటకు వస్తున్న సమయంలో కొంతమంది రుట్టేను చప్పట్లు కొట్టి ప్రశంసిస్తున్న విడియోలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. అయితే రూట్టేకు సైకిల్ రైడ్‌చేయడం ఇదే తొలిసారి కాదు. అంతకుముందు కూడా సభలకు



సైకిల్‌పై వచ్చి తన నిరాడంబరతను అంకిత భావాన్ని ప్రజలకు చాటిచెప్పారు. 14 ఏళ్లపాటు నెదర్లాండ్స్ ప్రధానిగా సేవలు అందించిన మార్క్ రుట్టే వచ్చే ఏడాది నాటో కొత్త సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

# హత్రాస్ తొక్కిసలాట కేసులో ప్రధాన ముద్దాయిని అరెస్టు చేశాం

### జిల్లా ఎస్‌పి నిపుణ్ అగర్వాల్




**లక్నో, జులై 6:** ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై విచారణ వేగవంతంగా కొనసాగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ క్రమంలో హత్రాస్ జిల్లా ఎస్పి నిపుణ్ అగర్వాల్ శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించారు. 'కేసులో ప్రధాన నిందితుడైన దేవ్ ప్రకాశ్ మధుకర్‌ను అదుపులోకి తీసుసుకున్నాం. అంతకుముందు అతనిపై లక్ష రూపాయల రివార్డు ప్రకటించాం. ఢిల్లీలోని నజఫ్‌గఢ్‌లో నిందితుడు పట్టుబడ్డాడు. అతడిని అరెస్టు చేసి హత్రాస్‌కు తీసుకువచ్చాం. కేసు తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నది. సత్సంగ్ కార్యక్ర మానికి విరాళాలు ఎక్కడి నుంచి వస్తున్నాయనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నాం. కేసును ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్టుమెంట్ దృష్టికి కూడా తీసుకెళ్తాం. విరాళాల సేకరణలో అవకతవ కలుంటే వాళ్ల వదిలిపెట్టరు' అని ఎస్పీ నిపుణ్ అగర్వాల్ చెప్పారు. కేసుకు సంబంధించి ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న ప్రధాన నిందితుడు దేవ్ ప్రకాశ్ మధుకర్.. నారాయణ్ సకార్ హరి అలియాస్ భోలేబాబాకు ప్రధాన సహాయకుడు. తొక్కిసలాటకు కారణమైన సత్సంగ్ కార్యక్రమానికి ఏర్పాట్లు చేసింది మధుకరే అని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా, హత్రాస్ తొక్కిసలాటలో మొత్తం 121 మంది ప్రాణాలు కోల్పోయారు.

## తుపాకితో కాల్చుకుని అగ్నివీర్ ఆత్మహత్య



**ఆగ్రా, జులై 6:** ఆగ్రాలోని తాజ్‌నగరిలో ఉన్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కాంప్లెక్స్‌లో 22 ఏళ్ల అగ్నివీర్ తుపాకితో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం రాత్రి తన ఇన్సాస్ రైఫిల్‌తో కాల్చుకుని చనిపోయాడని కాంప్లెక్స్ అధికారులు వెల్లడించారు. అయితే ఆతడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. యుపిలోని బల్లియా జిల్లాకు చెందిన శ్రీకాంత్ కుమార్ చౌదరిగా మృతుడిని గుర్తించారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు వెంటనే విచారణకు ఆదేశించారు. చౌదరి మరణానికి గల కారణాలను వెలికితీయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. తన స్వస్థలం నారాయణ్‌పూర్‌లో గురువారం అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను పూర్తి చేసారు. షాగంజ్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఒ అమిత్‌కుమార్ మాన్ మాట్లాడుతూ కుటుంబసభ్యులు ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదుచేయలేదని దర్యాప్తు మాత్రం కొనసాగుతున్నట్లు తెలిపారు. 2022 డిసెంబరులో చౌదరి ఐఎఫ్‌లో చేరాడు. ఆగ్రాకు ఆరునెలలక్రితమే వచ్చాడు. ఈనెల 3వ తేదీ ఇంటికి వచ్చి పదిరోజుల తర్వాత మళ్లీ విధుల్లోకి వెళ్లినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

# బిభవ్‌కుమార్ జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ, జులై 6:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై దాడి కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహచరుడు బిభవ్‌కుమార్‌కు మరోసారి నిరాశ ఎదురైంది. ఆయన జ్యుడిషియల్ కస్టడీని జులై 16వ తేదీ వరకూ ఢిల్లీ తీస్ హజరే కోర్టు శనివారం పొడిగించింది. ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతిమలివాల్‌పై దాడి కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగిసింది. దాంతో ఢిల్లీ పోలీసులు ఆయనను తీస్ హాజరీ కోర్టులో హాజరుపర్చారు. తదుపరి విచారణ కోసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరారు. దీంతో కోర్టు బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 16 వరకు పొడిగించింది. కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన తనపై బిభవ్ కుమార్ భౌతిక దాడికి పాల్పడ్డాడని స్వాతి మలివాల్ ఈ ఏడాది మే 16న పోలీసులకు ఫిర్యాదు చేసింది. మే 13న తనపై దాడి జరిగిందని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. మే 18న పోలీసులు బిభవ్‌ను అరెస్టు చేశారు. అప్పటి నుంచి ఆయను ఢిల్లీ పోలీసులు విచారిస్తున్నారు. కాగా, స్వాతి మలివాల్‌పై తాను ఎలాంటి భౌతిక దాడికి పాల్పడలేదని, తనపై ఆమె తప్పుడు కేసుపెట్టారని బిభవ్ కుమార్ చెబుతున్నారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సహా ఆప్ నాయకులంతా కూడా బిభవ్ నిర్దోషి అని నమ్ముతున్నారు. స్వాతిమాలివాల్ బీజేపీ ట్రాప్‌లో పడి తప్పుడు కేసు పెట్టిందని ఆరోపిస్తున్నారు. ఆ



మేరకు మే 13న స్వాతిమలివాల్ కేజ్రీవాల్ నివాసం దగ్గర సిబ్బందికి వార్నింగ్ ఇస్తున్న దృశ్యాలను ఆప్ షేర్ చేసింది.


## పేపర్ లీక్ ఆరోపణలతో ప్రిన్సిపల్‌ను కుర్చీతో సహా బయటకు తోసేసిన సిబ్బంది

**లక్నో, జులై 6:** పేపర్ లీక్ కుంభకోణంలో ప్రమేయం ఉందన్న ఆరోపణలతో ఒక ప్రిన్సిపల్‌ను సిబ్బంది అంతా కలిసి బయటకు తోసేశారు. ఆమెఫోన్ లాగేసుకుని, కుర్చీ నుంచి లేపి, బలవంతంగా బయటకు పంపారు. విద్యాసంస్థ ఛైర్మన్ కూడా సిబ్బందితో జతకలిశారు. ఫిబ్రవరిలో జరిగిన యుపిపిఎస్‌సి రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ ప్రశ్నాపత్రం లీకేజి వ్యవహారంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయా గరాజ్‌కు చెందిన బిషప్ జాన్సన్ గర్ల్స్ స్కూల్‌పై ఆరోపణలు వచ్చాయి. పరీక్ష ప్రారంభం కావడానికి ముందు పేపర్ లీక్ జరిగిందని అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఆ విద్యాసంస్థకు చెందిన ఉద్యోగి వినీత్ జస్వంత్‌ను అదుపులోకి తీసు కుంది. ఆ వ్యవహారంలో ప్రిన్సిపల్ పారుల్ పాత్ర కూడా ఉందని వెలుగులోకి వచ్చిందని యాజమాన్యం ఆరోపించింది. దాంతో ఆమె స్థానంలో కొత్త ప్రిన్సిపల్‌గా షిర్లే మాస్సేను నియమించింది. షిర్లే రావడం చూసి, పారుల్ ప్రిన్సిపల్ గదికి వెళ్లి గడియపెట్టుకున్నట్లు తెలుస్తోంది. తర్వాత



మిగతా సిబ్బంది తలుపు తెరిచి, ఆ గది నుంచి ఆమెను బయటకు పంపారు. ఆ క్రమంలో ఆమె ఫోన్ బలవంతంగా తీసేసుకున్నారు. కుర్చీ నుంచి పైకి లేపేశారు. తర్వాత షిర్లే వచ్చి బాధ్యతలు చేపట్టగా సిబ్బంది అంతా కొత్త హెడ్‌కు అభినందనలు తెలిపారు. అయితే ఈ ఘటనపై పారుల్ పోలీస్ కేసు పెట్టారు. తనను లైంగికంగా వేధించారంటూ ఫిర్యాదు చేశారు. సిసిటివి దృశ్యాల్లో ఎక్కడా కూడా ఆమెను భౌతికంగా తాకినట్లుగా లేదని యాజమాన్యం వాదించింది. తమ విద్యాసంస్థ నుంచి ఆమె రూ.2.40 కోట్ల అక్రమ లబ్ధి పొందిందని ఆరో పించింది. మరోపక్క ఆమె చేసిన ఫిర్యాదుతో పోలీసులు పలువురు సిబ్బందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తు న్నారు. ఈ దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్ అవు తున్నాయి. ఒక విద్యాసంస్థలో ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తుల వ్యవహారశైలికి నెటిజన్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# 15వరకూ సిసోడియా కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ,జులై 6:** ఢిల్లీ ఎక్సైజ్‌పాలసీ కేసులో జైలుపాలయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా జ్యుడిషియల్‌కస్టడీని మరోసారి పొడిగించారు. సిసోడియా కస్టడీ నేటితో ముగియడంతో సిబిఐ అధికారులు శనివారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఆయన్ను హాజరుపరిచారు. కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉన్నందున సిసోడియాకు మరికొన్ని జ్యుడిషియల్‌కస్టడీని పొడిగించాలని దర్యాప్తు అధికారులు కోర్టును కోరారు. దాంతో సిసోడియా కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరో పదిరోజులు పొడిగించింది. ఈపొడిగింపుతో సిసోడియా ఈనెల 15వరకూ జ్యుడిషియల్ కస్టడీలోనే కొనసాగుతారు. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కూడా జైల్లో ఉంటూ విచారణ ఎదుర్కొంటున్నారు. అంతకుముందు సిసోడియా కస్టడీని ఈడీకేసులో కోర్టుజులై 25వరకూ పొడిగించింది. 2023 మార్చిలో సిబిఐ, ఈడీ అధికారులు సిసోడియాను అరెస్టు చేసారు. సిబిఐ తన దర్యాప్తును ముగించినరా కోర్టులో తప్పుడు ప్రకటనలు చేస్తోందని సిసోడియా న్యాయవాదులు ఆరోపించారు. దీనిపై సిబిఐ స్పందిస్తూ తమ నివేదికలను తప్పుగా చూపిస్తున్నారరని అన్నారు. కేసులో అందరు నిందితుల విచారణ పూర్తి చేసామని అయితే ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను మాత్రం చేయలేదని, ఇదే కేసులో ఆయన జులై 12 వరకూ తీహార్‌జైలులో ఉన్నారని ఆయన్ను కూడా విచారణ చేయాల్సి ఉందని వివరించింది.

## అగ్నివీరుల వయోపరిమితిని పెంచాలి: కేంద్రాన్ని కోరిన సైన్యం

**న్యూఢిల్లీ, జులై 6:** అగ్నిపథ్‌లో చేరేవారి వయోపరిమితిని 23 ఏళ్లకు పెంచాలని, నాలుగేళ్ల తర్వాత కనీసం 50శాతం మంది అగ్నివీర్‌లను కొనసాగించాలని కేంద్రాన్ని సైన్యం కోరనున్నట్లు తెలుస్తోంది. సైనికుల నియామకం కోసం అగ్నిపథ్ పథకం రెండు సంవత్సరాల క్రితం అమల్లోకి వచ్చింది. అయితే ప్రతిపక్షాలు, ఆర్మీ అభ్యర్థులు దీనిని వ్యతిరేకించారు. అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దుచేసి, పాత పద్ధతిలోనే సైన్యం నియామకం చేపట్టాలని దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. నిరసనల మధ్య రెండేళ్ల క్రితం కేంద్రం ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. 17 నుంచి 21 సంవత్సరాల వయసున్న యువతీయువకులు మాత్రమే అగ్నివీర్‌లుగా విధులు నిర్వహించేందుకు అర్హులుగా కేంద్రం పేర్కొంది. నాలుగేళ్లు ముగిసిన అనంతరం సర్వీస్ నుంచి తప్పుకున్న అగ్నివీర్‌లకు ఎటువంటి ఆర్థిక



సాయం, పెన్షన్ సౌకర్యాలు ఉండవు. వారిలో 25 శాతం మందిని మరో 15 సంవత్సరాల పాటు రెగ్యులర్ సర్వీస్‌లో కొనసాగిస్తారు. అగ్నివీర్‌లుగా నియమించిన వారిలో కేవలం 25 శాతం మందినే తిరిగి విధుల్లో కొనసాగించడం వల్ల సైనిక బలం తగ్గే అవకాశం ఉంటుంది. దీనిని నివారించడానికి మరికొంత మందిని కూడా తిరిగి సర్వీస్‌లో చేర్చుకోవాలి. ఎంతో శ్రమపడి సైనికులకు శిక్షణ ఇచ్చినప్పుడు వారి సేవలను పూర్తి మొత్తంలో ఉపయోగించుకోవాలి అని నేవీ విశ్రాంత అధికారి కెబిసింగ్ తెలిపారు. ఇటీవల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ జమ్మూకశ్మీర్‌లోని నౌషేరాలో జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో మరణించిన అగ్నివీర్ తండ్రికి ఎటువంటి పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. అగ్నివీర్ తండ్రి వీడియోను విడుదల చేశారు. అగ్నివీరులకు అమరవీరుల హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. అయితే సైన్యం దీనిపై వివరణ ఇచ్చింది. పరిహారంలో కొంత భాగాన్ని అగ్నివీర్ అజయ్‌కుమార్ బంధువులకు చెల్లించామని, మిగిలిన మొత్తాన్ని త్వరలో పంపిణీ చేస్తామని పేర్కొంది.

# బీహార్‌లో పిడుగుల వర్షం.. 24 గంటల్లో 9 మంది మృతి

**పాట్నా,జులై 6:** ఓ వైపు వరుస వంతెనలు కుప్పకూలుతుండటం బీహార్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతుండగా మరోవైపు గత 24 గంటల్లో పిడుగుపాటుకు 9 మంది దుర్మరణం పాలయ్యారు. ఆరు జిల్లాలో ఈ పిడుగుల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు.

ఆరు జిల్లాల్లో ఈ పిడుగుల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు. జెహ్నాబాద్, మాథేపుర, ఈస్ట్ చంప రాన్, రోహ్టాస్, శరణ్, సుపౌల్ జిల్లాల్లో పిడు గుల భీభత్సం సంభవించినట్టు చెప్పారు. జహానాబాద్ జిల్లాలో ముగ్గురు, మదేపుర జిల్లాలో ఇద్దరు, ఈస్ట్ చంపారన్, రోహ్‌తాస్, సరాన్,సుపౌల్ జిల్లాలలో నుంచి



ఒక్కొక్కరు చొప్పున పిడుగుపాట్లకు బలయ్యారు. ఘటనపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించారు. ప్రజలు విపత్తు నిర్వహణ విభాగం అధికారుల సూచనలు పాటించాలి సీఎం సూచించారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# టిడిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్‌రామ్ వర్ధంతి



శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నేతలు

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతిని శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరిత విప్లవంలో, వ్యవసాయాన్ని ఆధునీకరిం చటంలో జగ్జీవన్‌రామ్ అందించిన సహకారం అనితర సాధ్యం అని అన్నారు. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు మహాసభలకు పునాది వేసి ఎన్నో ఉద్యమాలు నడిపారని అన్నారు. ప్రజల కోసం బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహాను భావుడు జగ్జీవన్‌రా మ్ అని ప్రస్తుతించా రారు. వెనుకబడిన, అణగారిన వర్గాలవారి అభ్యున్నతికికృషి చేసిన అవిశ్రాంత శ్రామికు డుగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. మచ్చలేని నిస్వార్ధ నాయకునిగా నిలిచిన జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. టిడిపి నాయకులు ఎఎస్ రామకృష్ణ, విజయ్‌కుమార్, బొండా జగన్నాథం, అఖిల్, రాజశేఖర్, షేక్ లాల్ వజీర్, హసన్ బాషా, సైదావలి పాల్గొన్నారు.

# అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన జగన్‌రెడ్డి

### - మీడియా సమావేశంలో మాజీ మంత్రి పీతల సుజాత



**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** పచ్చకామెర్ల వ్యక్తికి లోకమంతా పచ్చగా కన్పించినట్టు ..అన్నట్టుగా జగన్‌రెడ్డి, ఆయన నీలి మీడియా తీరు ఉందని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, అరాచకాలు, అత్యాచారాలు, గంజాయి, డ్రగ్స్‌కు ఎపిని కేరాఫ్‌గా మార్చారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నెల కూడా గడవకముందే అపుడే హామీలన్నా అమలు చేయాలంటూ పెడబొబ్బలు పెట్టటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో సుజాత మీడియాతో మాట్లాడారు. మాట తప్పడం , మడమ తిప్పటం జగన్‌రెడ్డికి మాత్రమే తెలుసు అని అన్నారు. మా నాయకుడు చంద్రబాబు మా ఇస్తే తప్పరు అని కచ్చితంగా ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తారని అన్నారు. ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. ప్రజలు ఛీకొట్టినా జగన్‌కు బుద్ధి రాపోవటం శోచనీయమని పేర్కొన్నారు. సిఎంగా చంద్రబాబు బాధ్యతలు తీసుకుని నెలకూడా కాకుండానే జగన్ తన నీలిమీడియాలో తప్పుడు రాతలు రాయటం సిగ్గుచేటని అన్నారు. వైకాపా, ఆ పార్టీ పత్రిక దిగజారుడు తనానికి నిదర్శనం అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో అన్నివిధాలుగా ప్రజలు ఇబ్బంది పడ్డారని తెలిపారు. ప్రజలకు వైఎస్సార్సీ కల్పించిన ఇబ్బందులను చంద్రబాబు తొలగిస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే ఐదు సంతకాలు పెట్టారని చెప్పారు. దాదాపు రూ.65 లక్షల మందికి రూ.4,408 కోట్లు అట్టహాసంగా రికార్డుస్థాయిలో సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయటం జరిగిందని అన్నారు.. పెంచి వెయ్యితో కలిపి రూ.7వేల పింఛన్ ఇంటి వద్దే అందించారని గుర్తుచేశారు. ఇవి మీ కంటికి కన్పించటం లేదా? అంటూ నిలదీశారు. వాలంటీర్లు లేకుంటే పింఛన్ల పంపిణీ చేయలేని మీరు 60 మంది అవ్వతాతలను చంపిన మీరు తప్పుడు రాతలు రాయటం సిగ్గుచేటని అన్నారు. ప్రజలకు మంచి చేయాలనే చిత్తశుద్ధి మీకు లేదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పామని, కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు.

**వైఎస్సార్సీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది:** వైఎస్సార్సీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని సుజాత అన్నారు. అరాచకాలు, హత్యలు, గంజాయి, మాదక ద్రవ్యాలకు రాష్ట్రాన్ని కేరాఫ్‌గా మార్చారని అన్నారు. దమ్ము, ధైర్యంతో ప్రజలను జగన్‌రెడ్డి కలవలేరన్నారు. ప్రజల్లోకి వెళ్లాలంటే జగన్‌రెడ్డికి పరదాలు కావాలని అన్నారు.

# డా. బాబూ జగజ్జీవన్‌రాంకు భారతరత్న ఇవ్వాలి: ఎంఆర్‌పిఎస్



**విజయవాడ, జూలై 6, ప్రభాత'వార్త' :** దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నేత డా బాబూ జగజ్జీవన్‌రాంకు భారతరత్న ఇవ్వాలంటూ ఎంఆర్‌పిఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ పెరెల్లి ఎలిషా మాదిగ డిమాండ్ చేశారు. డా బాబూ జగజ్జీవన్‌రాం 38వ వర్ధంతి సందర్భంగా విజయవాడ జింఖానాగ్రౌండ్స్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం పేరెల్లి ఎలీషా మాదిగ మాట్లాడుతూ 32 సంవత్సరాల పాటు వివిధ శాఖలకు కేంద్రమంత్రిగా, 2 సంవత్సరాలు భారతదేశ ఉప ప్రధానిగా పనిచేసిన డా బాబూ జగజ్జీవన్‌రాం విద్యార్థి దశ నుండే స్వతంత్ర్య పోరాటంలో మహాత్మాగాంధీ నేతృత్వంలో పాల్గొని జైలుకు కూడా వెళ్ళారని, అతి పిన్న వయస్సు కలిగిన మంత్రిగా బేబీ మినిస్టర్ అని పిలువబడ్డారన్నారు. నేపాల్, బీహార్ భూకంపం సమయంలో అక్కడ ఎన్నో సేవలందించారని, కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను కార్మికుల శ్రేయస్సు కోసం ప్రవేశ పెట్టారని, వ్యవసాయ ఆహార శాఖ మంత్రిగా హరిత విప్లవం ప్రారంభించి ఆహారధాన్యాల అధిక దిగుబడికి కృషి చేశారని కొనియాడారు. కేంద్ర రక్షణ మంత్రిగా డా బాబూ జగజ్జీవన్ రాం 1971లో ఇండియా పాకిస్థాన్ యుద్ధంలో భారత సైన్యానికి తన నైపుణ్యంతో దిశా నిర్దేశం చేశారని ప్రస్తుతించారు. 1997 ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఫర్ డెమోక్రస్ పార్టీని స్థాపించిన మహనీయునికి భారతరత్న ఇవ్వాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్రాధ్యక్షులు మందా కృష్ణ నాయకత్వంలో డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఎంఆర్‌పిఎస్ నేతలు కె వెంకటేశ్వరరావు మాదిగ, డిటోని మాదిగ పాల్గొన్నారు.

# విద్యార్థులు బాల్యం నుండే ధ్యానం, సానుకూల ధోరణి అలవర్చుకోవాలి

### ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ కుమారి వాణి



సభలో ప్రసంగిస్తున్న ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ

**జగ్గయ్యపేట, జూలై 6, ప్రభాతవార్త :** సమకాలీన సమాజంలో విద్యార్థులు బాల్యం నుండే ధ్యానం సానుకూల ధోరణి అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ కుమారి వాణి అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన యోగా మెడి టేషన్, పాజిటివ్ థింకింగ్ అవ గాహన సదస్సులో కుమారి వాణి పాల్గొని ప్రసం గించారు. నెగిటివ్ ఎమోషన్స్‌ను తగ్గించుకుని పాజిటివ్ ఎనర్జీని పెంపొందించుకునే విధానాల గురించి ఆమె సోదాహరంగా వివరించారు. మానవ స్వాభావిక గుణాలను అనుసరిసు_్తన్నామా, విద్యా దదాతి వినయం అన్నట్లు సబ్జెక్టు స్కిల్స్, లెర్నింగ్ స్కిల్స్, హ్యూమన్ వాల్యూస్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని ఆమె సూచిం చారు. మనసు ఆత్మశక్తిల పాజిటివ్ ఆలోచనల వలన ఆత్మనిగ్రహ శక్తి పెరుగుతుందని, శాంతిని కోరేవారు తప్పకుండా కోపాన్ని విడివడాలని, ప్రశాంత స్థితిలోనే సత్ఫలితాలు వస్తాయని వివరించారు. పగ, ఈర్ష, కోపం పతనానికి దారి తీస్తాయన్నారు. విద్యాభివృద్ధికి నిత్యం కనీసం ఐదు నిముషాలపాటైనా యోగాను ఆచరించాలన్నారు. కాగా సమావేశంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కె హనుమంతరావు, ఎస్‌డి మౌలాలీ, కె శంకరరావు, శేషగిరిరావు, పిడి సునీత, బాదే నాగేశ్వరరావు, 8 నుండి 10వ తరగతుల విద్యార్థినులు పాల్గొన్నారు.

# పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఓఎస్డీపై కేసు నమోదు, డాక్యుమెంటుల దగ్ధం ఘటనలో ఆయన పాత్రపై అనుమానం

**విజయవాడ.జూలై 6,ప్రభాతవార్తప్రతినిధి:** పొల్యూషన్ కంట్రోలు బోర్డు(పీసీబీ) రికార్డుల దగ్ధం కేసులో ఆ బోర్డు ఓఎస్డీ రామారావుపై పోలీసులు కేసు నమోదు చేసారు.ఇటీవల విజయవాడ-అవనిగడ్డ కరకట్టపై పెనమలూరు నియోజకవర్గ పరిధిలో యనమలకుదురు సమీపంలో పీసీబీకి చెందిన రికార్డులను ధ్వంసంచేసారు.ఈ ఘటనపై పోలీసులు 328,316,31(పీడీపీపీ) సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు.ఘటన జరిగిన రోజునే పీసీబీ ఉద్యోగులు నాగరాజు,రూపేంద్రల మీద పోలీసులు కేసు నమోదు చేసారు.ఇప్పుడు ఓఎస్డీ రామారావుపై ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసారు.గతంలో నమోదు చేసిన 106 సెక్షనను మార్చి కొత్తగా అదనపు సెక్షన్లను కలిపి ముగ్గురిపై కేసు నమోదు చేసారు.పీసీబీ. ఫోరెన్సిక్ శాఖల సహకారంతో ఫైల్స్‌లో ఏముందనే అంశంపై నివేదిక సిద్ధం చేస్తున్నారు.ఇక ఫైల్స్ దహనం కేసును ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి విచారణ చేపట్టింది. ముఖ్యంగా ఈ అంశంపై ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అసహనంతో ఉన్నారు.కేసు విషయంలో నిర్లక్ష్యం వద్దని ఆయన పోలీసులను హెచ్చరించారు.ఈ క్రమంలో ఈ కేసుపై డీజీపీ ద్వారకా తిరుమలరావు ఎప్పటికప్పుడు పోలీసుల నుంచి సమాచారం తీసుకుంటున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్లల్లో కొన్ని కాలుష్యనియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో ఓపెన్ డాక్యుమెంట్స్‌గా ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటిని ఎందుకు దగ్గం చేయాలనుకున్నారు. కాలిపోయిన వాటిలో ముఖ్యమైన డాక్యుమెంట్లు ఉన్నాయా ? అనే దిశలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ బోనాలు నిర్వహణకురూ. 20 కోట్లు

**హైదరాబాద్ (బేగంపేట), జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ ఆషాఢ మాస బోనాల దశాబ్ది ఉత్సవాలను ఆర్భాటంగా, అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం బేగంపేట హరిత టూరిజం ప్లాజాలో బోనాల దశాబ్ది ఉత్సవాలు-2024 ఏర్పాట్లకు సంబంధించిన చెక్కులను దేవాలయాల కమిటీలకు పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యేటా జరిగే బోనాల జాతరను గత సంవత్సరం కంటే ఈ యేడాది మరింత ఆర్భాటంగా,అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బోనాలు, దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం 20కోట్లు నిధులు కేటాయించిందన్నారు. ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఈ నెల 15 డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి (ఎంసీహెచ్ఆర్‌డీ)లో రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశంతో మరో మూడు సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల7 నుంచి ఆగస్టు 4 వరకు నిర్వహించే బోనాలు ఏ దేవాలయంలో ఏ రోజు నిర్వహిస్తారు అనే వివరాలతో కూడిన కరపత్రాన్ని వాట్సప్ ద్వారా, ఇతర మార్గాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ నెల 7న గోల్కొండ శ్రీజగదాంబ మహంకాళీ దేవాలయంలో బోనాలు, తొట్టెల రథం ఊరేగింపు, మెట్ల పూజ, సికిందరాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 8న బల్కంపేట శ్రీఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో ఎదుర్కోలు ఉత్సవం, శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాయలయంలో ఘటోత్సవం, 10న బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో చండీహోమం, రథోత్సవం, 11న గోల్కొండ జగదాంబ మహాంకాళీ ఆలయంలో బోనాలు, శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 12, 13న సికిందరాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 14న గోల్కొండ మహంకాళీ దేవాలయంలో బోనాలు, అంబర్‌పేట శ్రీమహంకాళీ దేవాలయంలో, 15 నుంచి 17వరకు శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయం, అంబర్‌పేట శ్రీమహంకాళీ దేవాల యంలో ఘటోత్సవం, 18న గోల్కొండ జగదాంబ మహంకాళీ ఆలయంలో బోనాలు చండీహోమం, పూర్ణాహుతి, ఉజ్జయినీ మహాకాళీ దేవాలయం, అంబర్‌పేట శ్రీమహంకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 19న లాల్‌దర్వాజా శ్రీసింహవాహిని మహంకాళీ దేవాలయం, ఉప్పుగూడ శ్రీమహంకాళీ దేవాలయం, శ్రీబంగారు మైసమ్మ దేవాలయం హరిబౌలి శ్రీఅక్కన్న మాదన్న దేవాలయం, శాలిబండ, మిరాలంమండి శ్రీమహంకాళేశ్వర దేవాలయం, గౌలిపుర శ్రీమహంకాళీ దేవాలయం, శ్రీభారత మాత కోట మైసమ్మ దేవాలయం, హైదరాబాద్, మురాద్ మహల్ శ్రీనల్ల పోచమ్మ దేవాలయం, శ్రీబంగారు మైసమ్మ దేవాలయాలు ఉన్నాయి.

# చీనీ తోటలను పరిశీలించిన శాస్త్ర వేత్తల బృందం

### - మర్తాడులో రైతులతో భేటి - డ్వామా హాల్‌లో అధికారులతో సమాలోచనలు



ఉద్యాన వన శాఖ అధికారులతో శాస్త్ర వేత్తల బృందం సమాలోచనలు

**అనంతపురం, జులై 6 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రస్థాయి శాస్త్ర వేత్తల బృందం శనివారం అనంతపురం జిల్లాలో పర్యటించింది. చీనీ రైతులు చీనీ పంట సాగులోనూ, చీనీ మొక్కల ఎంపికలోనూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాస్త్ర వేత్తల బృందం పరిశీలిం చడంతో పాటు రైతులతో చర్చా ఘోష్టి నిర్వహించింది. అధికారులతో కూడా ఆ బృందం సమాలోచన చేసింది. అనంతపురం శివారులోని రేకుల కుంటలో పండ్ల తోటల పరిశోధన కేంద్రం ప్రిన్సిల్ సైంటిస్ట్ డా.సుబ్రహ్మణ్యం నేతృత్వంలో వివిధ రాష్ట్రాలకు చెందిన శాస్త్ర వేత్త బృందం పర్యటించింది. ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యాన వన శాఖ జిల్లా అధికారులు ఫిరోజ్‌ఖాన్, చంద్రశేఖర్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి తదితర ఉద్యాన వన శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉద్యాన వన శాఖ పరిశోధన కేంద్రాల సైంటిస్టులు, మాజీ సైంటిస్టులు ఈ బృందంలో పాల్గొన్నారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం మర్తాడు తదితర గ్రామాల్లో చీనీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తలు తెలుసుకున్నారు. వారికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. అదే సమయంలో అనంతపురంలోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ సమావేశ భవనంలో ఉద్యాన వన శాఖ అధికారులతో శాస్త్రవేత్తల బృందం సమాలోచనలు చేశారు. అధికారుల అభిప్రాయాలను తీసుకుని చీనీ రైతులకు తగిన సూచనలను, సలహాలను శాస్త్రవేత్తలు తెలియజేశారు. చీనీ తోటలకు వేరుకుళ్లు రావడానికి అధిక నీరు ఇవ్వడం, డ్రిపర్ల వద్ద మోతాదుకు మించి ఎరువులు వేయడమే ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు సమావేశంలో అభిప్రాయ పడ్డారు. అదే విధంగా నమ్మకం ఉన్న నర్సరీల వద్ద మాత్రమే మొక్కలు తెచ్చుకుని నాటాలని శాస్త్ర వేత్తలు రైతులకు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలోని నిమ్మ పరిశోధన కేంద్రం సలహాలు పాటించాలని నిమ్మ పరిశోధన కేంద్రంలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారని శాస్త్ర వేత్తలు తెలియజేశారు. చీనీ రైతులు వేరుకుళ్ళ, తొలుచు పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజేశ్వర్ సింగ్, ఢిల్లీలోని ఐసిఏఆర్ మాది అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ వాస్కా సింగ్ దిల్లోన్, బెంగుళూరులోని ఐసిఏఆర్ సాయిల్ సైన్స్ మాజీ హెడ్ గణేష్ మూర్తి, న్యూ ఢిల్లీలోని ఏఎస్ఆర్‌బి మాజీ సభ్యుడు పీకే చక్రవర్తి, సోలాపూర్‌లోని ఐసిఏఆర్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్‌రామకృష్ణ పాల్, నాగపూర్‌చెందిన ప్రిన్సిపాల్ సంఐటిస్ట్ డాక్టర్‌ఏకె దాస్, అనంతపురంలోని రేగులకుంట హార్టికల్చర్ పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, తిరుపతి, కడప ప్రాంతానికి చెందిన సీనియర్ సైంటిస్ట్‌లు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కేటి వెంకటరమణ ఈ బృందంలో ఉన్నారు.

# దుర్గమ్మకు ఆషాఢమాసం మొదటి సారె

### - వెల్లువలా తరలివచ్చిన భక్తబృందాలు



**ఇంద్రకీలాద్రి, జూలై 6, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు మొదటి ఆషాడం సారెను దుర్గమ్మ ఆలయ సిబ్బంది, వైదిక సిబ్బంది తమ కుటుంబసభ్యులతో కలిసి శనివారం అందించారు. కనకదుర్గానగర్ నుండి ఊరేగింపుగా వారంతా సారెను మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ దుర్గమ్మ ఆలయానికి తీసుకురాగా అక్కడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఆలయమర్యాదలతో స్వాగతంపలికారు. అనంతరం వారు అమ్మవారి దర్శనం చేసుకుని తదుపరి మహామండపం 6వఅంతస్థుకు చేరుకుని అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు ఆశీర్వచనమందించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాద్, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, కార్యనిర్వహక ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వహణాధికారులు, అన్ని విభాగాల సిబ్బందిపాల్గొన్నారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రఆర్థికశాఖకార్యదర్శి:** దుర్గమ్మను శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్, రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ లు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.

**- శ్రీ సహస్ర విద్యల పరిమళం దుర్గమ్మ అనుగ్రహమే:** మానసిక భయాందోళనలనుండి పరమ వాత్సల్యంతో కాపాడే వారాహీదేవికి దేశమంతటా నవరాత్రోత్సవాలకు తెరలేచిన పవిత్రవేళలో ప్రముఖ రచయిత శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ అపూర్వ రచనా సంకలనం, మంత్రపేటి ను దుర్గమ్మ సన్నిధిలో ఆవిష్కరించడం దశమహావిద్యల అనుగ్రహమని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు అన్నారు. దుర్గమ్మ ఆలయంలోని కళావేదికపై శనివారం మంత్రపేటిక గ్రంథాన్ని ఇఓ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ హయగ్రీవ భగవానుని ద్వారా ఈ జాతికి అంకితం చేసిన లలితా విద్యతో పాటు భీష్మ పితామహుని వల్ల ప్రపంచానికి అందిన విష్ణు సహస్ర నామం విద్య, ఈ మంత్ర వైభవంలో పరమశక్తి సంపన్నంగా వందకు పైగా వేదాది విద్యల స్తోత్ర పుష్పాలుగా పరిమళిస్తున్నాయన్నారు. తరతరాల వారసత్వాన్ని పురాణపండ శ్రీనివాస్ సంప్రదాయ విలువలతో కొత్తపుంతలు తొక్కిస్తూ నిస్వార్థ యజ్ఞ భావనతో ప్రయాణించడానికి వెనుక దుర్గమ్మ అనుగ్రహం పుష్కలంగా వుందని, ఈ వారాహి నవరాత్రుల్లో విశేషార్చనలు చేసుకునే ముత్తయిదువలకు ఈ పవిత్ర గ్రంథాని ఉచితంగా దేవస్థానం సమర్పిస్తుందన్నారు.

**- దుర్గమ్మకు శివస్వామి ఆషాడం సారె:** దుర్గమ్మకు తాళ్లాయపాలెం నుండి శ్రీశ్రీ శివ స్వామిజీ ఆషాడం సారె ను శనివారం అందించారు. ఆయన ఆషాడం సారెను తీసుకుని ఆలయానికి రాగానే ఇఓ కెఎస్ రామారావు స్వాగతం పలికి మేళతాళాలు, మంత్రపఠనాలతో శ్రీ అమ్మవారి సన్నిధికి ఆషాడం సారెను తోడ్కొని వెళ్ళారు. శ్రీ అమ్మవారి దర్శనం చేసుకున్న శివస్వామిజి భక్తులకు దుర్గమ్మ అనుగ్రహం, ఆషాడమాసం విశిష్టత అంశాలపై అనుగ్రహ భాషణం చేశారు. శ్రీ శివ స్వామికి ఇఓ కెఎస్‌రామారావు ప్రసాదాలు అందించారు.

# డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం విజయవాడలో వాక్‌థాన్



**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** "డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్" పేరుతో విజయవాడ నగరంలో వాక్‌థాన్ నిర్వహించారు.ఒక సామాజిక ఆధ్యాత్మిక సేవా సంస్థ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని నగర ప్రధాన కూడలి నుంచి ప్రారంభించారు.హోంమంత్రి వంగలపూడి అనిత ఈ వాక్‌థాన్‌ను ప్రారంభించారు.ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు.ఆయన స్వయంగా వాక్‌థాన్ పాల్గొన్నారు.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత,మత్తుపదార్థాలు వద్దు. సమాజం పట్ల పూజనీయతే ముఖ్యం,జీవన గమ్యాలను చేరడమే మన లక్ష్యం, మాదక ద్రవ్యాలను సేవించడానికి కాదు,గంజాయి,మత్తు పదార్థాలను సంకెళ్ళతో బందిద్దాం,మత్తుకు బానిసలు కాకుండా నిలుద్దాం, మత్తుకు దూరంగా ఉండు, సంతోషంతో జీవించు వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులను యువత ఈ సందర్భంగా ప్రదర్శించారు.నగరంలోని వివిధ కళాశాలనుంచి విద్యార్దిని, విద్యార్దులు, స్వచ్ఛందంగా వచ్చిన యువతీ.యువకులతో వాక్‌థాన్ నగర వీధుల్లో ఆకర్షనీయంగా నిలిచింది.రాష్ట్రంలో గంజాయి.మాదక ద్రవ్యాల విక్రయ.రవాణాదారులను అత్యంత కఠినంగా అణచివేస్తామని హోంమంత్రి అనిత.,ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు ఈ సందర్భంగా ప్రకటించారు.ప్రతి పౌరుడు మాదక ద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడాన్ని బాధ్యతగా భావించాలన్నారు. డ్రగ్స్ వాడకం దారులు. విక్రయాలను గుర్తిస్తే సంబంధిత కాల్ ఫ్రీ నెంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు.సమాచారం అందించిన వారి పేరు పూర్తి గోప్యంగా ఉంచాలన్నారు.మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి,పలువురు స్వామిజీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నామ్ హైవే పనులు వెంటనే పూర్తిచేయాలి : మంత్రి గొట్టిపాటి రవికుమార్



మునిసిపల్‌శాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం అద్దంకి నగర పంచాయతీలో మునిసిపల్, పలుశాఖల అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత స్వాతంత్ర్యసమరమోధుడు , దళితనేత మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. పట్టణంలో మంచినీటి సౌకర్యం కోసం అంతర్గత సిమెంట్‌రోడ్డు, ఎడా పెడా పగలగొట్టి పనులు పూర్తిచేయకుండా అసంతపూర్తిగా వదిలివేయటం బాధ్యతారాహిత్యమని వెంటనే పనులు పూర్తిచేయాలని అన్నారు. అంతేకాక పలుచోట్ల రోడ్లు, డ్రైనేజీ కాలువల మధ్యలోవిద్యుత్ స్తంభాలు ఉన్నాయని వాటిని తొలగించాలన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సింగరకొండ వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాలు త్వరగా పూరినతచేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే టిడ్కో ఇళ్లకు విద్యుత్, మంచినీరు అందేలా వెంటనే ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత శాఖఅధికారులను ఆదేశించారు. నామ్ హైవే రోడ్డు పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని డ్రైనేజీ కాలువలు సక్రమంగా నిర్మించాలని, గోపాలపురం,ఏల్చూరు గ్రామాల పరిధిలో రోడ్డు విస్తరణ లేకపోవటంతో ఎదురుఎదురుగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులకు నష్టపరిహారం చెల్లించి యుద్ధప్రాతిపదికన నామ్ హైవే పనులు పూర్తిచేయాలని అన్నారు. పట్టణంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాహనాల రాకపోకలకు వీలుగా పోలీసు అధికారులు సమన్వయం చేసుకుని సిగ్నల్ లైట్‌లను ఏర్పాటుచేయలని నామ్ హైవే అధికారిని ఆదేశించారు. అదేవిధంగా అగ్నిమాపక కేంద్రానికి స్థలం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులు, ప్రజాపతినిధులు సమన్వయం చేసుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని అద్దంకి పురపాలక సంఘం అభివృద్ధి పథంలో నడిపేలా సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి తెలిపారు.

## సంపత్ వినాయగర్ హుండీ లెక్కింపు



10లో

## ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద సిసి కెమెరాలు

- అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



12లో

### రేపటి నుంచి ఉచిత ఇసుక

## విధానం అమలు కావాలి

- వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ నీరబ్ కుమార్



10లో

## ఎమ్మెల్సీగా గండి బాబ్జీ ?



10లో

- పేరును ఖరారు చేయాలంటూ టిడిపి శ్రేణుల డిమాండ్
- బలం ఉన్నా బరిలోకి దిగేందుకు భయపడుతున్న వైసిపి

## ఆదర్శనీయుడు.. జగ్జీవన్‌రామ్

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



10లో

## అమ్మ పేరుతో ఒక మొక్కను నాటుదాం

- అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సిఎం రమేష్



12లో



రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను అనకాపల్లి జిల్లా నూతన కలెక్టర్ విజయకృష్ణన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేశారు. అనంతరం వారిద్దరు కొద్దిసేపు జిల్లా అభివృద్ధి విషయంపై చర్చించారు.
- నక్కపల్లి, ప్రభాతవార్త

## బాబుజగ్జీవన్‌రామ్ చిరస్మణీయుడు

- విశాఖ లోక్‌సభ సభ్యుడు ఎం. శ్రీభరత్



10లో

### అంతరాలను తొలగించడమే..

## సహకార బ్యాంకుల ఉద్దేశం



12లో

- కో ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు
- విశాఖలోని ప్రధాన కార్యాలయంలో జెండావిష్కరణ

## రూ. 600 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధి

విశాఖ- పూరీకి ప్రత్యేక రైలును ప్రారంభించిన ఎంపి శ్రీభరత్



12లో

## అందరూ సమష్టిగా కృషి చేస్తే అభివృద్ధి

- ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్



12లో

## వెంకటేశ్వర మెట్ట స్థల సమస్య పరిష్కరిస్తా

- దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హామీ



10లో

## పలు కార్యక్రమాల్లో వంశీకృష్ణ బిజీబిజీ



10లో

## ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి



10లో



విశాఖ నగర నూతన సిపి శంఖబ్రత బాగ్చీని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేశారు. ఈయనతోపాటు జనసేన నేతలు వేణు, శివప్రసాద్ రెడ్డి, వసంతలక్ష్మి, సునీల్, జగన్, తదితరులున్నారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఇదేందయ్యా.. ఇది..!

- ఆర్డీవో, తహసీల్దార్ ఆదేశాల బేఖాతరు- అక్రమ నిర్మాణాల తొలగింపులో మళ్లీ మమ
- మంగమారిపేట 314 సర్వేనెంబర్‌లో తూతూమంత్రంగా ఆక్రమణల తొలగింపు
- కిందిస్థాయి సిబ్బంది వింత ధోరణి


వార్త ప్రభావం



10లో

## తప్పుడు ఆరోపణలు తగవు

- ఎలమంచిలి నియోజకవర్గ కూటమి నేతలు



10లో

## బాదంపప్పుతో చర్మానికి సంపూర్ణ పోషణ

**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త**

బాదంపప్పుతో చర్మానికి సంపూర్ణ పోషణ లభిస్తుందని చర్మం ముడతలను తగ్గించడంలో బాదంపప్పు గణనీయంగా తోడ్పడుతుందని స్కిన్ ఎక్స్‌పర్ట్ కాస్మోటాలిజిస్ట్ గీతికా మిట్టల్ గుప్తా తెలిపారు. జూలై 8వ ప్రపంచ చర్మ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కారించుకుని ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన కొవ్వులు విటమిన్ ఉన్న బాదం చర్మ ఆరోగ్యానికి మేలు చేసే యాంటీ ఏజింగ్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది.



















## వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి ఇంకా జీతాలు పడలేదు



**మధురవాడ, జూలై 6, ప్రభాతవార్త**

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి 5వ తేదీ వచ్చిన ఇంకా జీతాలు అందలేదు రాష్ట్రంలో సుమారుగా 22వేల మంది నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 186రకాల క్యాడర్లో ఉన్న వాళ్లకి జూన్ నెల జీతం 5వ తేదీ వచ్చిన అందలేదని ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో అందరికీ ఒకటి రెండవ తేదీల్లో జీతాలు పడ్డాయి నేషనల్ పనిచేస్తున్న సిబ్బంది ఏ పాపం చేశారు కానీ ఏ నెల ఇన్ టైంలో జీతంపడటం లేదు కానీ వైద్య ఆరోగ్యశాఖ పనిచచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి సెంట్రల్ గవర్నమెంట్ నుంచి 60శాతం స్టేట్ గవర్నమెంట్ 40శాతం నిధులతో నేషనల్ హెల్త్ సమస్యలను పనిచుస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి ఎలాగా చెప్పాలి, ఇంకేమి రాకపోతే ఉద్యోగస్తులు ఎలాగా ప్రభతకాలి ఎలా ఇంటి రెంటులు టైంలో కట్టాలని వాపోయారు. పిల్లాలకి స్కూలు ఫీజులు, బుక్స్ కొనే టైంలో జీతాలు పడకపోవడం వల్ల వైద్యారోగ్య శాఖ నేషనల్లో పనిచేస్తున్న సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఇందులో యుపిహెచ్‌సిలో పనిచేస్తున్న సిబ్బంది సుమారు 6వందలతకు పైగా ఉన్నారు అలాగే టీడీ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వారు ఉమ్మడి జిల్లాలతో కలిపి 120మంది పైగా ఉన్నారు వీరందరూ ఇన్ టైంకి చాలిచాలని జీతాలు లాబ్ టెక్నీషియన్ ఫర్మాసిస్ట్, స్టాఫ్ నర్స్, సెంకడ్ ఏఎన్ఎం వీళ్లకి సమానంగా పనిచేస్తున్న 300ఓచర్స్ అంటే డిఎంహెచ్ఓ సైడ్ కాంట్రాక్ట్ వాళ్ళకి ఒకలాగా నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఈ నాలుగు క్యాడర్‌కి వాళ్లకు వేరే విధంగా చేసి శాలరీస్ ఇస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అలాగే సమాన కేడర్ ఒక్కే లాపాటించకుండా గవర్నమెంట్ సైడ్ కాంట్రాక్ట్ వాళ్ళకి వేరే విధంగా జీతాలు ఇవ్వడం జరుగుతుంది దానివల్ల ఒక్క ఒక్క క్యాడర్ వాళ్ళ ఇంచుమించు 10వలేకు పైనే నష్టపోతున్నారు. దీన్ని పరిఘణించి జీతలు పెంచేటట్లు ప్రతి సంవత్సరం 5శాతం ఇంక్రిమెంట్ ఇచ్చేటట్లు అలాగే నేషనల్ కూడా 100శాతం గ్యాస్ శాలరీ ఇచ్చేట్లు చేయాలని నేషలన్ హెల్త్ మిషన్ తరుపున కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘ నాయకులు జిల్లా ప్రెసిడెంట్ ఎంవీవడీ గోపీనాథ్ జిల్లా జనరల్ సెక్రటరీ వి.వీరబ్రహ్మాం కోరుచున్నారు.

## ఎల్వీ ప్రసాద్‌లో ఇన్ఫోర్ మయోపియా సెంటర్ ప్రారంభం

**ఆరిలోవ, జూలై 6, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఇన్ఫోర్ (ఇండియా) మద్దతుతో ఇన్ఫోర్ మయోపియా సెంటర్‌ను ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో శనివారం గీతం యూనివర్శిటీలో స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రొఫెసర్ డాక్టర్ రాజా పి. పప్పు ప్రారంభించారు. 2020లో ఎల్వీపిఇఐ హైదరాబాద్ క్యాంపస్‌లో మొదటి సదుపాయాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ఇన్ఫోర్ భాగస్వామ్యంతో ఇది మూడవ అంకితమైన మయోపియా సదుపాయాన్ని సూచిస్తుంది. ఈ సందర్భంగా డాక్టర్ వీరేంద్ర సచ్‌దేవా, ఇన్ఫోర్ సెంటర్ నెట్‌వర్క్ హెడ్ డాక్టర్ పవన్ వర్కిచర్ల మాట్లాడుతూ ఈ కేంద్రం దీర్ఘకాలంలో విశాఖ ప్రజలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుంద



న్నారు. ప్రారంభోత్సవంతో పాటు మయోపియా గురించి అవగాహన పెంచడానికి బహిరంగ ఉపన్యాసం నిర్వహించారు.

## మత్తుకోరల్లో చిక్కుకోకుండా చిన్నారులను రక్షించాలి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు




**జగదాంబ, జూలై 6, ప్రభాతవార్త**

మత్తుకోరల్లో చిక్కుకోకుండా చిన్నారులను రక్షించాలని, వారికి బంగారు భవిష్యత్తును అందించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు పేర్కొన్నారు. పిల్లల్లో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నివారణ అనే అంశంపై ఎంవిపి కాలనీలోని డిఆర్‌డిఏ ప్రగతి భవన్‌లో వివిధ జిల్లాస్థాయి అధికారులతో శనివారం ఉదయం కమిషన్ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వంటి విషయాల్లో చిన్నారులు భాగస్వామ్యం కాకుండా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవల ఢిల్లీ తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సమావేశాల సారాంశాన్ని కేసలి అప్పారావు వివరించారు. కమిషన్ సభ్యుడు గొండు సీతారంతో కలిసి అధికారులతో సమావేశమైన ఆయన భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. వసతి గృహాలు, విద్యా సంస్థల్లో విద్యార్థులు చాలామంది ప్రమాదకరరీతిలో ఉన్నారని వారి భవితవ్యం చూస్తే ఆందోళనగా ఉందని చైర్మన్ కేసలి అప్పారావు, గొండు సీతారాం అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారంపై దృష్టి సారించాలని వీటిపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్త్రీ, శిశుసంక్షేమశాఖ అధికారి జి.జయదేవి, దిశా ఏసిపి వివేకానంద, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి.సుధీర్, డిఇఒ ఎల్.చంద్రకళ, బిసి వెల్ఫేర్ అధికారిణి కె.శ్రీదేవి, ఎస్ఎస్ఎ.ఎపిసి శ్రీనివాసరావు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాసరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్‌పర్సన్ ఎంఎల్.లలిత, సభ్యులు, సెబ్, జువైనల్, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏఐ - ఆధారిత డిజిటల్ ఉపకరణాలపై బెస్పోక్ ఏఐ డేస్ ఆఫర్‌లను ప్రకటించిన శామ్సంగ్

**ఆరిలోవ, జూలై 6, ప్రభాతవార్త**

ఏఐ ఆధారిత డిజిటల్ ఉపకారణాలపై శాంసంగ్ బెస్పోక్ ఏఐ డేస్ ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ఈ ఆఫర్లు జూలై 5 నుండి పది రోజులపాటు అందుబాటులో ఉంటాయని, రానున్న సాంకేతిక రంగంలో ఈ ఏఐ- ఆధారిత ఉపకారణాల సహాయంతో అన్ని వయసుల వారు స్నేహపూర్వక నియంత్రణలను సాధించవచ్చని సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా సాంసంగ్ డిజిటల్ ఉపకారణాల సీనియర్ డైరెక్టర్ సౌరబ్ బైసాఖియా మాట్లాడుతూ బెస్పోక్ ఏఐ డేస్ ఆఫర్ల ద్వారా గృహోపకరణాల ప్రీమియం విభాగానికి అభిప్రాయం అనుకునే కస్టమర్లకు ఆకర్షణీయమైన క్యాష్ బ్యాక్ జీరో డౌన్ పేమెంట్ వంటి సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నా మని, ఆధునిక భారతీయ గృహాలకు స్మార్ట్ హోమ్‌లుగా రూపొందిం చడానికి వీలు కల్పిస్తూ ఏఐ కల్పిస్తూ ఏఐ పవర్డ్ డిజిటల్ ఉపకరణాల శ్రేణిపై అద్భుత ఆఫర్లను జూలై 5 నుండి 14 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండ బెస్పోక్ ఏఐ డేస్ సమయంలో శామ్సంగ్ ఏఐ- ఆధారిత డిజిటల్ ఉపకరణాలను కొనుగోలు చేసే కస్టమర్‌లు రూ 20వేల వరకు క్యాష్‌బ్యాక్ మరియు జీరో డౌన్ పేమెంట్ వంటి ముఖ్యమైన ప్రయోజనాలనను పొందవచ్చునన్నారు.

## శ్రీవారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

**జగదాంబ, జూలై 6, ప్రభాతవార్త**

నగరంలోని ప్రియాంక విద్యోదయ సమీపంలో గల సాయిశ్రీమేరు ట్రస్టసాయి దర్బార్ ప్రాంగణంలో శ్రీవారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు శైవాగమ సాంప్రదాయంఠ మంగళధ్వని వేదమంత్రాలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా విఘ్నేశ్వర పూజ కలశస్థాపన పుణాయహవాచనం మత్స్యం గ్రహణం రుత్విక్ వరుణ ఆచరించి తదుపరి శ్రీవారాహి అమ్మవారికి అష్టోత్రాలు, విశేష పూజలు, ప్రత్యేక పూజలు సామూహికంగా పుణ్యస్త్రీలచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యదర్శి శ్రీనివాస్ భక్తులనుద్దేశించి మాట్లాడుతు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు తిరిగి సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8గంటలవరకు పూజాదికార్యక్రమాలు విశేషంగా జరుగుతాయన్నారు. అనంతరం ఏకాదశి హారతులు అమ్మవారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రశన్న, ఆలయ కార్యదర్శి పి.శ్రీనివాస



సు బ్రహ్మణ్యశాస్త్రి, గ్రంధిరమా, రూపాదేవి, ప్రముఖ ఆద్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాలికలకు ఉచిత సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ : పివిజి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ వెంకట్

**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త**

పివిజి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ నిర్వహిస్తున్నాము అని ట్రస్ట్ డైరెక్టర్ వెంకట్ వెల్లడించారు. ఈమేరకు శనివారం నగరంలోని శ్రీ విశ్వస్కూల్ ఆవరణలో జరిగిన సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బీజేపీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ హాజరై సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ ప్రారం భించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్న తనం నుంచే ఆత్మ రక్షణ విషయంలో శిక్షణ భవష్యత్తులో ఎంతగానో ఉపయోగపడు తుంది. మహిళలకు ఆత్మరక్షణ విషయంలో కోసం నిత్యంజియో ట్యాగ్ ద్వారా ఆపద సమయంలో రక్షణ పొందే అవకాశం పుష్కలంగా ఉంటుంది అన్నారు. ఇలాంటి సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ పిల్లల భవిష్యత్తు లో ఎంతగానో ఉపయోగపడుతుంది. అనంతరం కార్యక్రమ నిర్వాహకుడు పివిజి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ వెంకట్ మాట్లాడుతూ తన తండ్రి శ్రీనివాస్ స్థాపించారు. విద్య ఆహారం రక్తదానం వంటి కార్యక్రమంలుతో పాటుగా తమ సంస్థ ద్వారా మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నాము అన్నారు. పిల్లలకు చిన్న



తనం నుంచే ఆత్మరక్షణ విషయంలో శిక్షణ భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. త్వరలో జీవీఎంసీకి సముద్రములో స్నానాలు చేసే వారికి రక్షణ నిమిత్తం లైఫ్ జాకెట్లు అందజేస్తున్నామున్నారు. ఈకార్యక్రమంలో శ్రీ విశ్వఎడ్యుకేషన్ చైర్మన్ ధర్మరాజుతో పాటుగా మార్షల్ ఆర్ట్ కోచ్ సందీప్, కళ్యాణ్ అధిక సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు.

## కుమారుడి అనుమానాస్పద మృతిపై నిజానిజాలు తేల్చండి


**జగదాంబ, జూలై 6, ప్రభాతవార్త**

తమ కుమారుడి అనుమానాస్పద మృతిపై పోలీసులు సరిగ్గా స్పందించడం లేదని, కుమారుడు మృతిచెంది దాదాపు ఆరు నెలలు కావస్తున్నా, పోస్టుమార్టం రిపోర్టుతోపాటు సెల్‌ఫోన్‌కూడా ఇవ్వకుండా కేసును నీరుగారుస్తున్నారని, గుంటూరుజిల్లా కొల్లిపర మండలం దావులూరుగ్రామానికి చెందిన బేతాళ విద్యావతి, బేతాళరవి చంద్ర పౌరగ్రంధాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలోఆవేదన వ్యక్తం చేసారు. మా అబ్బాయి మృతిపై నిజానిజాలు తేలాలని, అనుమానితులు పేర్లు చెప్పినా విచారణ చేపట్టకపోవడంపై తమకు అనుమానాలున్నాయన్నారు. తల్లిదండ్రులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. తమ కుమారుడు ఆదిత్య తెనాలిలో ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాలలో చదువుతు జనవరి 7వ తేదీ అర్ధరాత్రి నుంచి కనిపించకుండా పోయాడని, 10వ తేదీన చెరువు వద్ద మృతదేహం లభ్యమయ్యిందని మా అబ్బాయి సెల్‌ఫోన్ తీసుకున్నారని ఆరోపించారు. ఇంత వరకు ఇవ్వలేదన్నారు. చెముడుబాడు గ్రామానికి చెందిన గల్లె బాబితో చివరిసారిగా ఫోన్‌లో మాట్లాడినట్టు ఉందని, అనుమానితులు పేర్లు చెప్పినా పోలీసులు దర్యాప్తు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయమై తెనాలి సిపి దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకపోయిందని, మీరు చెప్పిన వారందర్ని పిలిపించి అడగాలా అని ప్రశ్నించారని తెలిపారు. ప్రస్తుతం తమ కుటుంబం విశాఖలోనే నివాసం ఉంటున్నామని, తనకు న్యాయం చేయాలని, కుమారుడి మృతిపై నిజానిజాలు తేల్చాలని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు, హోంమంత్రి అనితకు లేఖ పంపినట్టు తెలిపారు.




































# జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాలు

**మధురవాడ, జూలై 6, ప్రభాతవార్త**

జిలా లవైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు, రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కేజీహెచ్, విజిహెచ్, పిహెచ్సి, యుపిహెచ్సి, ఏహెచ్సి స్పెసలిస్ట్ డాక్టర్స్, మెడికల్ ఆఫీసర్స్, సిహెచ్ స్టాఫ్నర్స్లు, సూపర్వైజరస్లకు పుట్టుకతో వచ్చు లోపలపై జిల్లా అరోగ్య శాఖాధికారి కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం వారంరోజుల పాటు నిర్వకించబడును ఈ శిక్షణలో ముఖ్యంగా పిల్లల తో పుట్టుకతో వచ్చే లోపాలూ గుర్తించుట తలనుంచి కాళ్లు వరకు చేసే పరీక్ష విధానం అప్పుడే పుట్టిన నవజాతి శిశువు వయసు నుంచి అంగన్వాడీ కాలేజీ విద్యార్థుల వరక పరీక్షలు నిర్వహించి పోషకాహార పెరుగుదల లోపాలూ జన్యు పరమైన లోపాలు, వైకల్యాం లు బరువు తక్కువ పిల్లలు నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు మెల్ల కన్ను, పెదవి చీలక లేదా అంగటి చీలిక వంకర పెదాలు, కంటి శుక్లలు వినికిడి లోపాలు, గుండె సంబందిత వ్యాధులు వివిధ రకాల అంటువ్యాధులు గురించి సత్వర చికిత్స అందించుట ముఖ్యాలక్షణంగా శిక్షణ ఇవ్వబడుతుంది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స చేయాలేని వారికి కేజీహెచ్ లోని సత్వర చికిత్స కేంద్రం 33కేంద్రానికి రిఫర్ చేయలని తెలియజేశారు. తదుపరి స్క్రీనింగ్ నిర్వహించి తగు సర్వీసులను అందించబడును శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఆపరేషన్ చేయ బడతాయి అని వివరించారు. ఈకార్యక్రమలో ఆర్బిఎస్కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్వి సమతా పర్యవేక్షణలో డిఈఎల్సి పిల్లల వైద్యులు డాక్టర్ వి సంధ్యారాణి, మెడికల్ ఆఫీసర్ బి.సాయికిరణ్, డిఈఐసి మేనేజర్ ఈ శాంతిప్రియ, ఆర్బిఎస్కె కన్స్టలెంట్ డాక్టర్ హీనదీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.




# 8న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వజ్రోత్సవ జయంతి కార్యక్రమాలు

## -కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు సత్యారెడ్డి

**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త**

పేదల గుండెచప్పుడు పేదప్రజల ఆరోగ్య ప్రధాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ వజ్రోత్సవ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్‌లో ఈనెల 8న అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని విశాఖ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పి సత్యారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మీడియా సమావేశంలో కార్యక్రమం పోస్టర్ ను నియోజకవర్గం ఇంచార్జి లు వాసుపల్లి సంతోష్ లక్కరాజు రామారావు, భగత్ కేవి సూర్యనారాయణ రాందాస్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సత్యారెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు మంగళగిరితో పాటు వాడవాడల నిర్వహిస్తామన్నారు. జయంతి వేడుక నాందిగా కాంగ్రెస్ పార్టీ కొత్త ఉత్సాహంతో ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సేవలో ముందుకు వెళ్తుందన్నారు. ప్రజా సేవలో ముందుకు వెళ్తుందన్నారు, మంగళగిరి కార్యక్రమం పీసీసీ చీఫ్ షర్మిల ఆధ్వర్యంలో జరుగుతుందని వెల్లడించారు. విశాఖ బీచ్ రోడ్డు గల




రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు నివాళులు అర్పిస్తారని తెలిపారు. మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు, కస్తూరి వెంకటరావు, మూల వెంకట్రావు పాశర్ల ప్రసాద్ అచ్చిబాబు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.




# మాదిగ జనసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబుజగజీవన్ రావు వర్ధంతి కార్యక్రమాలు



**మధురవాడ, జూలై 6, ప్రభాతవార్త**

గాయిత్రీ నగర్‌లతో సాయంకాలం 6గంటలకు మాదిగ జనసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాయిత్రి నగర్‌లో బాబు జగజీవన్‌రావు వర్ధంతి మాదిగ జనసంక్షేమ సంఘ అధ్యక్షులు వై జెనెహెమ్యాఅధ్యక్షతన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తాతపూడి ప్రదీప్ కుమార్ భారతీయ జనతా పాఈర్ట స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాల్గొనడం జరిగినది బాబు జగ్జీవన్‌రావ్ వర్ధంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి వన్నెల ప్రసాదరావు సెక్రటరీ చిన్నారావు సత్యనారాయణ రావు పూలమాలవేసి అనంతరం బాబు జగజీవన్ రావు అట్టడుగు నున్న వర్గాల కొరకు ఆయన జీవితన్నా త్యాగం చేసిన మహానీయుడనని కొనియాడారు. ప్రసాదరావు మాదిగల ఐక్యత కొరకు బాబు జగజీవన్ రావు వర్ధంతి గురించి తెలియజేస్తూ రానున్న దినాల్లో మాదిగల ఐక్యత కావాలని చెప్పి ఆయన పిలుపునివ్వడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ శేఖర్ రాము ప్రవీణ్ కార్తీక్ గోపి పుష్పమమ మంగమ్మ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




# జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మర్యాధపూర్వకంగా కలిసిన జిల్లా పరిషత్ సిఈఒ పోలినాయుడు

**పాడేరు, జూలై 6, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్‌ను విశాఖపట్నం జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్(సిఇఒ) ఎం.పోలినాయుడు కలెక్టరేట్‌లో శనివారం మర్యాధపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అల్లూరి పలు అంశాలపై చర్చించుకున్నారు. అంతకు ముందు ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని సిఈఒ పోలినాయుడు దర్శించుకునా న్నరు. దీంతో ఆలయ మర్యాధలతో స్వాగతం పలికి ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేసారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న జిల్లా పరిషత్ సిఈఒ పోలినాయుడుకు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపిడిఒ సాయి నవీన్ తదితర ఎంపిడిఒలు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పాడేరులో పర్యటించిన సిఈఒ పోలినాయుడుపాడేరు ఎంపిడిఒ చాంబర్‌లో వివివ మండలాల ఎంపిడిఒలతో బిపిడిపి మరియు పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేసారు.






# పాడేరులో అంతర్జాతీయ జోనోసిస్ దినోత్సవం

## శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా రెవెన్యూ అధికారి పద్మవతి

**పాడేరు, జూలై 6, ప్రభాతవార్త**

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు ప్రాంతీయ పశువైద్యశాలలో అంతర్జాతీయ జోనోసిస్ దినోత్సవ సందర్భంగా పాడేరు పట్టణంలో ఉన్న పెంపుడు కుక్కలకు ఉచిత పిచ్చికుక్క వ్యాధి నివారణ టీకా శిబిరం కార్యక్రమం జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ నరసింహులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి ముఖ్యఅతిధిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిచ్చికుక్క వ్యాధి నివారణ టీకాలను జంతువులను పెంచే ప్రతీ ఒక్క యజమానులు వాటిని టీకాలు వేయించాలన్నారు. ఈ శిబిరాన్ని అందరూ సద్వినియెగం చేసుకోవాలని డిఆర్ఒ పిలుపు నిచ్చారు. ఈ శిబిరంలో 159 పెంపుడు కుక్కలకు ఉచితంగా పిచ్చికుక్కల వ్యాధి నిరోధిక టీకాలను సిబ్బంది వేసారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జరీన్స్, లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ పశుసంవర్ధక సహాయకులు, పశుసంవర్ధక వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా 9500 పెంపుడు కుక్కలకు 15,600 టీకాలను వేయడం జరిగిందని డాక్టర్ నరసింహులు తెలిపారు.




# పదవ తరగతి పాఠ్యపుస్తకంలో పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి జాతర



**పాడేరు, జూలై 6, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతరను రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ముద్రించిన 10వ తరగతి పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చి అమ్మవారి గొప్ప తనాన్ని కీర్తిని చాటింది. పాఠ్యపుస్తకంలో పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్స వాన్ని ప్రముఖంగా ముద్రించడం తో పాడేరు ఏజెన్సీలో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో ఆంధ్రప్రదేశ్- తెలంగాణ తెలుగు రాష్ట్రాల అమ్మవారి భక్తులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మ వారిని ఏ కోర్కెలైనా అడిగినా అమ్మవారు కరుణిస్తూ.. ఆశీర్వదిస్తూ భక్తుల కోర్కెలను తీర్చే కల్పవల్లిగా శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఎంతో కీర్తి సంపా దించారు. 2014 సంవత్సరంలో తెలుగు దేశం ప్రభుత్వం హాయాంలో పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతరను రాష్ట్ర ప్రభుత్వం గిరిజన జాతరగా గుర్తించి నిధులు కూడా విడుదల చేసింది. ఈ పాఠ్యాంశాల్లో అమ్మవారి జాతర మే నెలలో నిర్వహిస్తారని మోదం అంటే సంతోషం.. కొండలలో వెలసిన దేవత కనుక కొండమ్మ అని పిలిచారు. కోర్కెలకు మూలమైన సంతోషాన్ని ప్రసాదించడం అమ్మవారి ప్రత్యేకత.ప్రతీ ఏటా మే నెలలో అమ్మవారికి మూడు రోజులపాటు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాం.ఇది రాష్ట్రంలోనే అతిపెద్ద వేడుకగా పేరొందిన గిరిజన జాతర. ఈ జాతరలో గిరిజన సంప్రదాయ నృత్యం థింసా ఒక ప్రత్యేక ఆకర్షణ. ఈ జాతరకు విశాఖ, గోదావరి జిల్లా నుండే కాక ఒడిస్సా, చత్తీస్ఘడ్ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం 2014 లో దీనిని రాష్ట్ర జాతరగా గుర్తించింది'.




# కొండలు ఎక్కుతూ..వాగులు దాటుతూ..!

## అతిమారుమూల అంగన్వాడి కేంద్రాలు సిడిపిఓ తనిఖీ

**కొయ్యూరు, జూలై 6, ప్రభాతవార్త**

కొండలు ఎక్కుతూ, అతికష్టంమీద కొండవాగులు దాటుతూ ఎట్టకేలకు శనివారం మండలంలోని అతిమారుమూల గ్రామాల్లో గల అంగన్వాడికేంద్రాలను సిడిపిఒ విజయకుమారి, సూపర్ వైజర్లు బృందం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. కొయ్యూ రు ఐసిడిఎస్ సిడిపిఒ విజయకుమారి, పలువురు సూపర్‌వైజర్లు మండలంలోని అతి మారుమూల మఠంభీమవరం పంచాయితీ పరిధిలోని పిఎల్‌కొత్తూరు, పుట్టకోట తదితర గ్రామాల్లోని అంగన్వాడికేంద్రాలను సందర్శించి ఈ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందుతున్న సేవలను ఆరాతీసారు. 3సం.లు నిండిన పిల్లలను అంగన్వాడీల్లోని ప్రీస్కూళ్లలో చేర్పిండంపైపా, అలాగే ప్రీస్కూళ్లలోని 5సం.లు నిండిన పిల్లలను దగ్గరలోని ప్రాధమిక పాఠశాలలకు తరలించడంపైనా కార్య కర్తలకు సూచనలు, సలహాలు అందించారు. అటుపై పలుగ్రామాల్లో గిరిజనులతో మాట్లాడుతూ-అంగన్వాడిసేవలపై అవగాహన కల్పించి, సద్దినియోగపర్చుకోవాలని కోరారు. కాగా ఈ గ్రామాలకు అతిమారు మూల కావడంతోనూ, అందునా వర్షాకాలం కావడంతోనూ కాలినడకన చేరుకోవడానికి సిడిపిఒ విజయ కుమారి, సిబ్బంది ఎన్నో అవస్థలు పడాల్సి వచ్చింది. అయితే అంగన్వాడికేంద్రాల పనితీరు మరింత మెరుగుపడుతుందన్న ఉద్దేశ్యంతోనే క్రమం తప్పకుండా కేంద్రాలను తనిఖీలు చేస్తున్నట్టు సిడిపిఒ విజయకుమారి అభిప్రాయపడ్డారు.





## బాబు జగజ్జీవన్‌రామ్ చిరస్మరణీయుడు

విశాఖపట్నం,జూలై 6 ప్రభాతవార్త

బాబు జగజ్జీవన్‌రామ్ చిరస్మరణీయుడు అని విశాఖ లోక్‌సభ సభ్యులు ఎం.శ్రీభరత్ అన్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధులుబాబు జగజ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గండిబాబ్జి అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి భరత్ ,బాబ్జీ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ ఆయన స్వతంత్రానికి పూర్వం స్వతంత్రం అనంతరం చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. కేంద్రంలో ఆయన కొన్ని ఏళ్లుగా మంత్రి పదవులే కాకుండా భారతదేశానికి ఉపప్రధానిగా చేశారని కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గండిబాబ్జి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే మంత్రి పదవి వరించిందని చెప్పారు. దేశం మొట్టమొదటి కేంద్ర కార్మిక మంత్రిగా పనిచేశారని భారతదేశం కరువు సమయంలో ఉన్నప్పుడు వ్యవసాయ మంత్రిగా ఆహారసంక్షోభాన్ని నివారించడానికి హరిత విప్లవం తీసుకొచ్చిన యోధుడు అని చెప్పారు. దక్షిణ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సీతంరాజు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమరశెట్టి శ్రీనివాసరావు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు జిల్లా నాయకులు అనుబంధసంఘాల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సంపత్ వినాయగర్ ఆలయ హుండీ లెక్కింపు

విశాఖపట్నం,జూలై 6, ప్రభాతవార్త:

ఆశీల్‌మెట్టలో వేంచేసియున్న శ్రీ సంపత్‌వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపును శనివారం నిర్వహించారు. గత 21 రోజులకు గాను రూ13,93,548 నగదు వెండి 142 గ్రాముల 600 మిల్లీగ్రాములు తోపాటు యుఎస్‌ఏ డాలర్స్ 104 ,ఎబిఐచెక్ 2 రూ111 వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ ,కార్యనిర్వహణాధికారిని కె.శిరీషా తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అయినా టీ.ఆర్ చోళన్ కూడా హాజరైయ్యారు. వీరితోపాటు శివజ్యోతి, శ్రీ వెంకటేశ్వరసేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా బి.వసంతకుమార్ ,దేవాలయ సిబ్బంది డి.ఎస్.ప్రసాద్ ,జి.గోవిందరెడ్డి, భక్తులు,బ్యాంకు ఆఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.600 కోట్లతో విశాఖ రైల్వేస్టేషన్ అభివృద్ధి

విశాఖపట్నం,జూలై 6 ప్రభాతవార్త:

రథయాత్ర సందర్భంగా పూరీకి వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక రైలు సేవలను శనివారం ఎంపీ శ్రీభరత్ జెండా ఊపీ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం విశాఖపట్నం రైల్వే స్టేషన్ నుండి పూరీకి ప్రత్యేక రైలు నడపుతున్నారు. వాల్తేరు డివిజన్ తో కూడిన రైల్వే జోన్ కోసం కట్టుబడి ఉన్నాం అని, అందుకోసం కేంద్ర ప్రభుత్వం , కేంద్ర రైల్వే శాఖతో మాట్లాడుతాం అనిఆయన అన్నారు. 600కోట్ల తో విశాఖ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను డీఆర్ఎం సౌరభ ప్రసాద్ ను ఈసందర్భంగా ఆయన అడిగి తెలుసుకున్నారు. విశాఖ విజయవాడ మధ్య రైల్వే ట్రాక్ పనులను త్వరగా పూర్తి చేసి రద్దయిన రైళ్లను త్వరితగతిని పునరుద్దరించాలి అని ఆయన డీఆర్ఎం సౌరబ్ ప్రసాద్ ను కోరారు. పేద మధ్య తరగతి కుటుంబాలను సురక్షితంగా గమ్యాలను చేరుస్తున్న రైల్వే శాఖను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పేద మధ్య తరగతి ప్రజల సౌకరా ర్యర్థం మరిన్ని రైళ్లను విశాఖ నుంచి రానున్న రోజుల్లో ప్రారంభిస్తాం అని ఆయన ప్రత్యేకంగా అభినందించారు పేద మధ్య తరగతి ప్రజల సౌకరా ర్యర్థం మరిన్ని రైళ్లను విశాఖ నుంచి రానున్న రోజుల్లో ప్రారంభిస్తాం అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో విశాఖపట్నం టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఆయనతోపాటు విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ , డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీసౌరభ్ ప్రసాద్ ఇతర ఉన్నతాధికారులు, అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్‌లోని విశాఖపట్నం గుణుపూర్, జగదల్‌పూర్ తోసహా వివిధ ప్రాంతాల నుండి పూరీకి 315 ప్రత్యేక రైళ్ల కార్యకలాపాలను ప్రాంభిం చింది. ఎంపీ శ్రీరత్‌మాట్లాడుతూ ఈ ప్రత్యేక రైళ్ల ద్వారా భక్తులు పూరీకి హాయిగా ప్రయాణించి ఎలాంటి ఆందోళనలు లేకుండా పవిత్ర రథయాత్ర ఉత్సవాల్లో పాల్గొనేందుకు వీలు కల్పిస్తున్న సౌకర్యాన్ని వివరించారు. ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడంలో వందేభారత్ వంటి హైస్పీడ్ సేవలను ప్రవేశపెట్టడంలో ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంలో భారతీయ రైల్వేలు చేస్తున్న కృషికి కూడా ఆయన ప్రశంసించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పవిత్ర రథయాత్ర కోసం ఈ ప్రత్యేక రైలు సర్వీసులను ప్రవేశపెట్టడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నిబంధనలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశాఖ-పూరీ రథయాత్ర ప్రత్యేక రైలులో భక్తులకు సాఫీగా సౌకర్యవంతంగా ప్రయాణాన్ని జరగాలని కోరారు.

## 8 నుంచి ఉచిత ఇసుక విధానం అమలుకావాలి

విశాఖపట్నం,జూలై 6, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఈ నెల 8 నుంచి నూతన ఉచిత ఇసుక సరఫరా విధానం అమలుకావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఉదయం విజయవాడలోని క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ఉచిత ఇసుక సరఫరా విధానంపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేందిర ప్రసాద్ వర్చువల్ గా పాల్గొనగా వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ జిల్లా నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జులై 8 సోమవారం నుంచి ఉచిత ఇసుక సరఫరా విధానం ప్రాధరంభం కావాలన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఏర్పాటు చేసి ధరలను నిర్ణయించాలన్నారు. ఆన్‌లైన్ ద్వారానే వినియోగదారుడు చెల్లింపులు చేయాలని ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. అందుబాటులో ఉన్న ఇసుక నిల్వలను బట్టీ సరఫరాకు ఎటువంటి ఆటంకం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఇసుక రీచులతో పాటు కొత్త ఇసుక రీచులను గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇసుక రవాణాకు అవసరమైన ఇంటర్నల్ కన్స్యూమర్‌పెర్మిట్‌ల విషయంలో చాలా జా గ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మర్చువల్‌గా హాజరైన జిల్లాకలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో గాజువాక, భీమిలీ ప్రాంతాల్లో ఇసుక నిల్వకేంద్రాలు ఉన్నాయన్నారు. శ్రీకాకుళం ,రాజమండ్రి నుంచి ఇసుక లభ్యం అవుతున్నందున గాజువాక,భీమిలీ ధరలలో వ్యత్యాసం ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. సోమవారం నుంచి ఉచిత ఇసుక అమలుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ శనివారం సాయంత్రానికి జిల్లస్థాయి ఇసుక కమిటీ ఏర్పాటుకావాలని ఇసుక ధరలను నిర్ణయించి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఉదయం 6 గంల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇసుక రవాణా కావాలని స్పష్టం చేశారు. ఇసుక సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో భీమిలీ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎస్.భాస్కర్‌రెడ్డి ,భూగర్భ గనుల శాఖ ఉపసంచాలకులు డి.ఇవి.ఎస్. ఎస్‌రాజు, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వివిఎస్ శ్రీనివాసరావు, నీటిపారుదల శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ చరణ్, పొల్యూషన్, కంట్రోల్ బోర్డు సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు పి.శ్రీలక్ష్మి, ఎస్ఆర్‌సి మూర్తి, ఉప రవాణా కమిషనర్ జీసీ రాజారత్నంతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర మెట్ట స్థల సమస్య పరిష్కరిస్తా

విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు డా. విల్లూరి చక్రవర్తి ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి బిశెట్టి శ్రీనివాస్ నాయకత్వం లో శివాజీ పాలెంలో ఉన్న క్యాంప్ ఆఫీసులో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ను కలిసి ఆయనను అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించినందుకు గాను పుష్పగుచ్చము సాలువతో సత్కరించడం జరిగింది. అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొశెట్టి శ్రీను ఎమ్మెల్యేతో మాట్లాడుతూ జీవీఎంసీ 33వ వార్డు వెంకటేశ్వరమెట్ట మీద ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం సర్వేనంబర్ 1450లో గత 130సంవత్సరాలు పైన రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్‌తో మేము అక్కడ జీవిస్తున్న ఆ స్థలాలు మవని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు దేశించడంపై మా వేదన విన్నవించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ఈరోజు ఈసమస్యపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వారితో మీ సమస్యపై మాట్లాడి తర్వాత గతిన మీ సమస్యను పరిష్కరిస్తానని మాకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు మెట్ట వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్ శరగడం కన్నారావు, కొరుబిల్లి త్రినాథ్, కోరిబిల్లి ఆది, అప్పారావు, సత్యారావు, శ్రీవెంకటగౌరి సంఘం అధ్యక్షురాలు కాండ్రేగుల మంగరత్నం మహిళా పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ బిజీ

విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం పరిధిలోగల పూర్ణామార్కెట్ మెయిన్‌రోడ్డులో 36వ వార్డు రంగరీజు వీధి, శ్రీనూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద గల ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ బాబు జగజ్జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి సంఘ సంస్కర్తగా అనేక కార్యక్రమాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా వార్డ్ నాయకులు పాల్గొన్నారు. దక్షిణ నియోజక వర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ గవర్నమెంట్ విక్టోరియా హాస్పిటల్‌లో పర్యటించారు. హాస్పిటల్లో సూపరింటెండెంట్ సిబ్బంది ని కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌కు సంబంధించిన అభివృద్ధి పనులు, చేపట్టవలసిన పనులను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్‌లో వైద్యసేవలపట్ల పేసెంట్లను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ ఆధునీకరణకు త్వరలో చర్యలు చేపడతానని తెలిపారు. సూపర్డెంట్ ఉషా, ఆర్‌వోలు డాక్టర్లు, వైద్య సిబ్బంది కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పూరీ జగన్నాథస్వామి దర్శనం కోసం భక్తులకు ఇబ్బందులు కలగకుండా పూరీకి ప్రత్యేక ట్రైన్ ఏర్పాటు చేశారు.

## ట్రైనీ ఐపిఎస్‌లతో సీపీ శంఖబ్రత బాగ్చి సమావేశం

విశాఖక్రైమ్, ప్రభాతవార్త



కోస్టల్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ నగరానికి మేరీటైమ్ సెక్యూరిటీ మాడ్యూల్ నిమిత్తం ఈ నెల 5, 6, తేదీలలో 28మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు నగరానికి వచ్చారు. ఈసందర్భంగా శనివారం నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ట్రైనీ ఐపిఎస్ అధికారులతో పరస్పర సమావేశం నిర్వహించారు. బీచ్‌రోడ్డు పోలీసు, ఆఫీసర్స్ మెస్‌లో నిర్వహించిన సమావేశంలో మేరీటైమ్ సెక్యూరిటీ పలు అనుభవాలను మెళకువలను పంచుకున్నారు. దేశ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన విధుల పై అవగాహన కల్పించారు.

## అంతరాలను తొలగించడమే.. సహకార బ్యాంకుల ఉద్దేశం

విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త

అంతరాలను తొలగిచడమే సహకార బ్యాంకుల ఉద్దేశం విశాఖసహకారం లేనిదే మనిషి మనుగడ సాగదని విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈసందర్భంగా రాఘవేంద్రరావు మాట్లాడుతూ సహకార దృక్పథం తోనేవ్యవస్థలు అభివృద్ధి చెందుతాయన్నారు. వస్తుమార్పిడి ద్వారా సహకారం అందించుకున్నరోజుల నుంచి మారుతున్న కాలానికి అనుగుణంగా సహకార వ్యవస్థలోనూ మార్పులు వచ్చాయన్నారు. సమాజంలో అంతరాలను తొలగించేందుకు వీలుగా వెనుకబడిన వర్గాలకు బ్యాంకింగ్ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సీనియర్ డైరెక్టర్లు డైరెక్టర్లు, ప్రధాన కార్యదర్శి జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొని సహకార బ్యాంకింగ్ వ్యవస్థ విశిష్టతను తెలియజేశారు. ప్రపంచ జనాభాలో 12శాతం మంది పలు సహకార సంస్థలతో అనుబంధం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. సహకారం ఒక జీవన విధానమని వివరించారు. అంతర్జాతీయ సహకార కూటమి స్థాపన యొక్క శతాబ్దికి గుర్తుగా జూలై 1995 మొదటి శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం ప్రకటించారని తెలిపారు. అప్పటి నుంచి ప్రతీ ఏటా జూలై మొదటి శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఐక్యరాజ్యసమితి 2025ను 2వ అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించి సహకారరంగ విశిష్టతను ప్రచారం చేయాలని సభ్య దేశాలకు పిలుపు నిచ్చిందన్నాఉ. సహకార రంగం మరింతగా బలోపేతం కావడానికి బాధ్యత గా వ్యవహరించాలన్నారు. సీనియర్ డైరెక్టర్లు సిరివూరి రామచంద్రరాజు, జీవీ సత్యనారాయణ మూర్తి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ రామకృష్ణ సంస్థ సీఈఓ పివి నరసింహమూర్తి డిప్యుటీ కార్యదర్శి వివి బి వరలక్ష్మి, జనరల్ మేనేజర్ ఏ వి రామకృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అందరూ సమిష్టిగా కృషి చేస్తే మండలం అభివృద్ధి

ఎలమంచిలి, జూలై 6, ప్రభాతవార్త

ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనా వారు ప్రతి విషయం తెలుసుకోవాలి అలా తెలుసుకున్నప్పుడు ప్రజలకు మీరు ఏం చేస్తున్నారు. అన్నది అర్దమవుతుందని అలా కాకుండా వచ్చేమా సమావేశాలకి ఆలకించేమా వెళ్లిపోయామా అన్నట్లు ఉండరాదని సర్పంచులకు ఎంపీటీసీలకు ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సూచించారు. అచ్యుతాపురం మండల సర్వసభ్య సమావేశాన్ని ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన అదికారులను మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల గురించి పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జలజీవన్ మిషన్ గురించి ప్రజా ప్రతినిధులకు పూర్తిస్థాయిలో సమాచారం ఉండాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ అదికారులను తమ తమ పరిధిలోగల గ్రామాలలో చేయుచున్న పనులను గురించి పూర్తిగా తెలుసుకున్నారు. అనంతరం అధికారులను ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరం సమిష్టిగా పనిచేస్తే మండలం అభివృద్ధి చెందుతాయని తద్వారా నియోజకవర్గం అబివృద్ధి దిశగా ముందుకు వెలుతుందని అన్నారు. అచ్చుతాపురం మండలంలో గంజాయి అన్న వాళ్ళు ఎక్కడ ఉండరాదని అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇప్పటికే అందరి అధికారులతో తాను ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలనిఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ, ఎంపీడీవో, అధికారులు సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా గండి బాబ్జీ ..?

అనకాపల్లి, జూలై 6, ప్రభాతవార్త:

త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యలో అధికార కూటమిలో సందడి మొదలైంది. గతంలో స్థానిక సంస్థల కోటా నుంచి వైసీపీ ఎమ్మెల్సీగా ఎన్నికల్లో జనసేన పార్టీలో చేరి విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా బరిలోకి దిగి విజయం సాధించడంతో ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయింది. దీనికోసం అధికార ప్రతిపక్షాలలో అశావహులు పోటీ పడుతున్నారు. వైసీపీ నుంచి కోలాగురువులు గుడివాడ అమర్‌లు పోటీ పడుతున్నారు. కానీ పార్టీ అధినేత జగన్ మాత్రం పోటీకి సుముఖంగా లేనట్లు తెలుస్తుంది. వాస్తవానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు వైసీపీకి పుష్కలంగా ఉన్నాయి. సుమారు 500పై చిలుకు స్థానిక సంస్థల ఓటు బ్యాంకు పక్కాగా ఉంది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైసీపీ నుంచి పార్టీ ఫిరాయింపులు ఊపందుకున్నాయి. ఈనేపథ్యంలో బరిలోకి దిగి అభాసుపాలు అయ్యేకంటేపోటీ చేచకూడదని జనగ్‌భావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అయితే ఎన్ని కొట్లు అయినా ఖర్చు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని తనకు అవకాశం ఇవ్వాలని మాజీ మంత్రి గుడివాడ అమర్ పటుట్పడుతున్నట్లు తెలిసింది. కాగా గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సొంత పార్టీ వారు క్రాస్ ఓటింగ్ కు పాల ్పడిన కారణంగా కోలా గురువులు అపజయం పాలయ్యారు. ఎన్నికల్లో గెలుపు కోసం చతిచమురు వదిలించుకున్న గురువులు సొంత పార్టీ నేతలు వెన్నుపోటు పొడవడంతో త్రీవ మనస్థాపంకు గురయ్యారు. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా అవకాశం కల్పిస్తానని జగన్ హామీ ఇచ్చి ఓదార్చారు ఇప్పుడు సమయం వచ్చేసరికి అమర్‌సైంధవుడిలా అడ్డుతగలడంతో కోలా గురువులు కలత చెంది పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

### అండగా మద్దతు తెలుపుతున్న కేడర్

టీడీపీ నగర పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలంటూ పార్టీ కేడర్ ముక్త కంఠంతో మద్దతు తెలుపుతున్నారు.పార్టీ కోసం సొంత నియోజకవర్గం పెందుర్తిని వదలి విశాఖ దక్షిణనియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి పార్టీని బలోపేతం చేశారు. ఈ నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో అనుచరగణాన్ని కూడా తచారు చేసుకున్నారు. దురదృష్టవశాత్తు సదరు నియోజకవర్గం జనసేన కేటాయించడంతో తీవ్రంగా నిసృహ చెందారు. అయినప్పటికీ పొత్తు ధర్మాన్ని పాటిస్తూ నిస్వార్థంగా జనసేన గెలుపు కు కృషి చేశారు. కనుకనే 64వేల పైచిలుకు మెజారిటీ సాధించగలిగారు ఒక దశలో బాబ్జీ కి సీటు లేకపోవడంతో టీడీపీ శ్రేణులు నిరుత్సాహం చెంది ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉన్నారు. వారిని బుజ్జగించి తీసుకువచ్చి జనసేన గెలుపుకు పనిచేసాలా చేయడంలో బాబ్జీ కృషి ఎంతో ఉంది. అందుకే ఎమ్మెల్సీ స్థానాన్ని గండి బాబ్జీకి ఎమ్మెల్సీ ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కష్టపడి పనిచేసే నాయకులకు తప్పక గుర్తింపు ఉంటుందని మంత్రి వర్గ విస్తరణలో చంద్రబాబు నిరూపించారు. ఈ నేపథ్యంలో గండి బాబ్జీకి ఎమ్మెల్సీ ఖాయమని రాజకీయ విశ్లేషకులు సైతం భావిస్తున్నారు.

## తప్పుడు ఆరోపణలు తగవు ... కూటమి నేతలు

ఎలమంచిలి , జూలై 6, ప్రభాతవార్త

సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్న పత్రిక విలేకరి లక్షలాదిమంది ప్రజలకు ప్రతినిధి అయిన ప్రజా ప్రతినిధి పై తప్పుడు ఆరోపణలు చేయడం ప్రజలు హార్షించరని ఇది మంచి పద్దతి కాదనికూటమి నేతలు అన్నారు. రాంబిల్లి మండలం హరిపురం జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు దిన్‌బాబు జనసేన పార్టీ అధ్యక్షుడు పప్పుల అప్పన్న దోర కూటమి నాయకులు ఆధ్వర్యంలో విలేకరులసమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కార మార్గంలో వార్తలు రాసే ఓ విలేకరి తప్పుడు ఆరోపణలు చేయడం ఇటీవల పరిపాటిగా మారిందని విమర్శించారు. సమాజంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులకు ప్రజల పట్ల నిబద్ధత సేవ చేసే వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు విశ్వాసించరని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే ఇటువంటి ఒ ప్రతిక విలేఖరి ఆరోపణలనుతోటి జర్నలిస్టు లు మద్దతు ప్రకటించకకోవడం ఆ పత్రిక విలేకరి పనితీరు కు నిదర్శనమని చెప్పవచ్చునని అన్నారు సమాజంలో ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేలా చొరవ చూపుతే బాగుంటుందని లేనిపోని ఆరోపణలు చేసే పద్ధతి మంచిది కాదని అన్నారు. కార్యక్రమంలో జనసేన టీడీపీ, బిజెపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల విజయం ప్రజా విజయం

అనకాపల్లి, జూలై 6, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన లోకసభ శాసనసభ ఎన్నికలలో ఎన్డీయే కూటమి అయిన టీడీపీ, జనసేన, బిజెపీ అభ్యర్థులు విజయం సాధించి ప్రధానిగా మోదీ మూడవసారి అధికారంలోకి రావడం అటు దేశానికి ఇటు రాష్ట్రానికి మంచి పరిణామామని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అన్నారు. శనివారం అనకాపల్లి నూకాంబికా అమ్మవారి గుడి దగ్గరలో శ్రీ లక్ష్మీ సత్యగ్రాండ్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో అనకాపల్లి కూటమి అభ్యర్థులను భారీ మోజారిటీతో గెలిపించిన సందర్భంగా ప్రజలకు కూటమి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ అత్యధిక మోజార్టీతో గెలిచిన ప్రజా ప్రజాప్రతినిధులను అతిధులను సత్కరించి అబినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపి సీఎం రమేష్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ కూటమి అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించడమే గెలిపించడమే కాకుండా ఈ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7శాషన సభా నియోజకవర్గాల్లో కూడా కూటమి అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు బుణపడి ఉంటామని అన్నారు. అందుకే ఈ విజయాన్ని ప్రజా విజయంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

తాము ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఏ ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన టీడీపీ జనసేన బిజెపీ పార్టీల నాయకులకు కార్యకర్తలకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ ఒక్కరినీ గుర్తించుకుని ప్రాధాన్యత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అనకాపల్లి ఎంపీ గా ఉండటం వల్ల అనకాపల్లి పట్టణమే కాకుండా పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని శాసనసహభ నియోజకవర్గాల అభివృద్ధి చెందుతున్నాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, CHINIGA ASWINI W/O KALIGITHI RAKESH R/O D.NO. FLAT NO. 211, SVLN TOWERS-1, SUJATHA NAGAR, PENDURTHI, VIZAG, changing my name from CHINIGA ASWINI to CHINIGE ASWINI W/O KALIGITHI RAKESH henceforth being called as CHINIGE ASWINI for all purposes.
(Ro.No. 14278)

★ I,SAYAD ALISHA BEGAM W/O SYED AZAM ZIA R/O D.NO. 2-24-3,LIG:B-106, MVP COLONY, VIZAG, changing my name from SAYAD ALISHA BEGAM to SYED SHAKILA W/O SYED AZAM ZIA henceforth being called as SYED SHAKILA for all purposes.
(Ro.No. 14280)

★ I, V SUNITHA W/O JELEMU RAJENDRA PRASAD R/O D.NO. 50-40-16/3, TPT COLONY, SEETHAMMADHARA, VIZAG, changing my name from V SUNITHA to JELEMU SUNITHA W/O JELEMU RAJENDRA PRASAD henceforth being called as JELEMU SUNITHA for all purposes.
(Ro.No. 14287)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఇదేందయ్యా ...ఇది...!

విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త



జీవీఎంసీ నాలుగో వార్డు కాపులుప్పడా రెవెన్యూ పరిధి, మంగమారిపేట 314సర్వేనెంబర్‌లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవ్వడంతో ప్రభాతవార్త పలు కధనాల ద్వారా అదికారుల దృష్టికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఈ మేరకు భీమిలి ఆర్డీవో భాస్కరరెడ్డి ఎమ్మార్వో టి. గోవింద అక్రమాలను తొలగించాలని సిబ్బందికి ఆదేశాలను జారీ చేశారు. ఈమేరకు శుక్రవారం ఆర్ ఐ మల్లేశ్వరరావు నేతృత్వంలో విఆర్ఓ అప్పారావు ఇతర సిబ్బంది మంగమారిపేట 314సర్వేనెంబర్ లోని ఆక్రమణలను పూర్తిస్థాఇలో తొలగించకుండా చిన్నచిన్న రెండు రంధ్రాలు వేసి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించినట్లు చేతులు దులుపుకున్నారుజ ప్రభుత్వ స్థలంలో అనధికార నిర్మాణాలను తొలగించడంలో సిబ్బంది అలసత్వం ప్రదర్శించడంతో స్థానికులు ముక్కున వేలుసుకున్నారు. అంతే కాకుండా కాపులపాడ రెవెన్యూ 314సర్వే నెంబర్లు సమారు అర ఎకరం ప్రభుత్వ స్థలాన్ని ముక్కముక్కలుగా చేసి ఆక్రమించినా ఆక్రమణలు తొలగింపలు మమ అనిపించడం సర్వత్రా విమర్శలు గుప్పుమంటున్నాయి ఈమేరకు సిబ్బంది తీరుపై ఆర్డీవో ఎమ్మార్వో లు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పూర్తి స్థాయిలో ఆక్రమణలను తొలగించాలనంటూ సిబ్బందికి మరోసారి ఆదేశాలు ఇవ్వడంతో శనివారం కూడా అక్రమణలను తొలగించారు కానీ ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలు ప్రకారం స్థాయి సిబ్బంది వ్యవహరించేందుకు వెనకడుగు వేశారు. తూతూ మంత్రంగా ఆక్రమణలను తొలగించి మమ అనిపించుకున్నారు. ఓ చోట ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి చేతులు దూపుకున్నారే తప్పా పూర్తి స్థాయిలో ఆక్రమణలను తొలగించలేదు ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ కాసుల మైకంలో పడి లేక స్థానిక నాయకుల ప్రలోభాలకి లోబడి తూతు మంత్రంగా నిర్మాణాలను తొలగిస్తున్నట్లు సిబ్బందిపై ఆరోపణలు వెలువెత్తుతున్నాయి దీన్ని బట్టి చూస్తే అధికారుల ఎంతో కొంత పైకం చెల్లించమని ఎంతటి విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాజేయొచ్చుఅన్న సంకేతాన్ని ఇక్కడి అదికారులు చెప్పకనే చెబుతున్నారు కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు అక్రమాలతో అన్యక్రాంతమైపోతుంటే అధికారులు మమ అని నిర్మాణాలను పాక్షికంగా తొలగించడం విమర్శలకు దారీ తీస్తుంది ఇది విశాఖ జిల్లాలోని చూడని ఓ వింత ఆచారమే అనిపిస్తుంది నిర్మాణాన్ని తొలగిస్తామని పదిమందిని తీసుకువెళ్లి హంగామా చేసి తీరా చూస్తే వచ్చిన రంధ్రం వేసి తిరిగి వచ్చేస్తున్నా అధికారులు తీరని చూసి స్థానిక ప్రజలు విస్తబోతున్నారు.సాక్షాత్తు ఆర్డీవో ఎమ్మార్వో లు పూర్తి స్థాయిలో ఆక్రమాలను తొలగించమని చెప్పినా కింద స్థాయి రెవెన్యూ అధికారులు మాత్రం ఆక్రమణదారులపై సానుభూతి చూపించడంలో ఆంతర్యం ఎంతో తెలియడం లేదు. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు గ్రహించి మంగమారిపేట 314 సర్వే నెంబర్ లో కబ్జాకు గురవుతున్న అరెకరం ప్రభుత్వ భూమిని పరిరక్షించి అందులో అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## ఇసుక డిపోల వద్ద పటిష్టమైన భద్రతు జాయింట్ కలెక్టర్ జాహ్నవి..



నక్కపల్లి, జులై 06,, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల వున్న ఇసుక డిపోల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి ఆదేశించారు. శనివారం సాయంత్రం సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో కలసి నక్కపల్లి ఇసుక డిపోను ఆమె పరిశీలించారు. ఇటీవల కాలంలో నక్కపల్లి ఇసుక డిపో వద్ద ఇసుకను అక్రమంగా కొంతమంది తరలించారనే ఆరోపణలున్నాయి. ఈ మేరకు జేసీ జాహ్నవి డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె తో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీ విజయ్ భాస్కర్, ఆర్డీవో జయరాం, డీపీవో శిరీషారాణి, ఆర్టీవో మనోహర్, మైన్స్ ఏడీ సుబ్బారాయుడు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అసిస్టెంట్ సూపరిటెండెంట్ శైలజారాణి బృందం ఇసుక డిపో నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం ఇసుక పరిమాణం ఎంత వుంటుందని జేసీ జాహ్నవి కి ఏడీ మైన్స్ పూర్తిస్థాయిలో వివరించారు. నక్కపల్లి డిపో వద్ద ప్రస్తుతం 26వేల టన్నుల ఇసుక వుందని చెప్పారు. పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్ విభాగాలకు సంబంధించిన సి బ్బందితో నిరంతరం నిఘా వుంచాలని సంబంధిత అధికారులకు జేసీ ఆదేశించారు. డిపో వద్ద తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఏడీ మైన్స్ కు ఆదేశించారు. పోలీస్ సిబ్బంది, వీఆర్వోలు, కార్యదర్శులు సహా ఇతర సిబ్బందిని నిఘాకు నియమించేటప్పుడు ఒకరినే కాకుండా, షిప్పుల వారీగా నియమించాలని సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శ్రీనివాస్, సీఐ అప్పన్న, డీటీ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## పెంపుడు జంతువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అనకాపల్లి, జులై 06, ప్రభాతవార్త

జంతువుల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన పెంపొందించుకుని పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్య అధికారి ప్రదీప్ సూచించారు. శనివారం వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, మానవులు, జంతువులపై జూనోటిక్ వ్యాధుల ప్రభావం గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రతీ యేటా జూనోసిస్ డేను నిర్వహించుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా వ్యాధులు సంక్రమించకుండా పెంపుడు జంతువులకు టీకాలు వేయడం జరుగుతోందని చెప్పారు. ప్రతీ ఒక్కరు తమ పెంపుడు జంతువుల సంరక్షణపై దృష్టి సారించి క్రమం తప్పకుండ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

గాజువాక, జులై 06, ప్రభాతవార్త




ఏక్ పేడ్ మాతాకే నామ్ అభియాన్ పేరిట ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకంలోని ప్రతి యూనిట్ చిత్త శుద్ధితో అమలు చేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథక ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హరినాథ్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని జాతీయ సేవా పథక కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటి మాట్లాడుతూ- మొక్కల వల్ల ఆక్సిజన్ లభిస్తుందని, పర్యావరణం పరిరక్షించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి , సీనియర్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్, డాక్టర్ ప్రభాకర్ , డాక్టర్ అర్చన, వై. అనసూయా దేవి, జాతీయ సేవా పథక కార్యాలయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి

-పూలమాల వేసి నివాళులర్పించిన జీవీఎల్



గాజువాక, జులై 06, ప్రభాతవార్త

జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగ శనివారం గాజువాక బిజెపి కార్యాలయంలో గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన ముఖ్య అతిధిగా పాల్గొన్న బిజెపి ఎంపి జీవీఎల్ నరసింహారావు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగ జీవీఎల్ మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. అమ్మ పేరుతో మొక్క నాటారు. పలువురు పేదలకు నిత్యవసర సరకులు చీరలు పండ్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,బాటా శ్రీను,కట్టా పద్మ,సోంబాబు,బొండా యల్లాజీరావు,శశిధరన్ పిల్లై,పావని,జిలకర్ర రమణ,భువనేశ్వరి, పేర్ల అప్పారావు , జగదీష్,ముసలయ్య ,దిలీప్,తాతారావు, సత్తిబాబు ,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి

గాజువాక, జులై 06, ప్రభాతవార్త



జీవీఎంసీ 66వ వార్డు అధ్యక్షులు ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కణితి రోడ్డు బివికే హైస్కూలు ఆవరణలో అమ్మ పేరుతో మొక్క ముగింపు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో బాగంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు ఐదు రోజుల్లో గాజువాక ఇరవై వార్డుల్లో ఆయా ప్రాంత నాయకుల ఆధ్వర్యంలో వేల మొక్కలు నాటామని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ ,మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు ,ప్రధాన కార్యదర్శి మోటూరు భారతి , ఉపాధ్యక్షులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 20నుంచి ఆమేజాన్ ఇండియా ప్రైమ్ డే

విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త

అమేజాన్ ఇండియా ప్రకటించిన ప్రైమ్‌డే 8వ ఎడిషన్ జూలై 20 ఉదయం ప్రారంభమవుతుంది. జూలై 21న రాత్రితో ముగుస్తుంది. వార్షిక విలాసం కస్టమర్స్ ఆనందం గుర్తిండానికి అతుల్యమైన షాపింగ్ డీల్స్ బ్లాక్ బస్టర్ వినోదం ఆదాలు ఇంకా ఎన్నో పొందదానికి అవకాశం ఇస్తుంది.



















## విశాఖను బాలల హక్కుల పరిరక్షణ జిల్లాగా తీర్చిదిద్దండి

జగదాంబ, జూలై 6, ప్రభాతవార్త



విశాఖను బాలల హక్కుల పరిరక్షణ జిల్లాగా తీర్చి దిద్దేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని నూతన కలెక్టర్‌గా భాధ్యతలు స్వీకరించిన ఎంఎన్ హరీందర్‌ప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండుసీతారాం కోరారు. కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో సీతారాం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీతారాం నూతన కలెక్టర్ దృష్టికి బాల కార్మికులు, బాల యాచకులు, బాలల అక్రమ తరలింపు, మాదకద్రవ్యాల నిర్మూలన తదితర అంశాలతోపాటు బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌లు సంయుక్తంగా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. కమిషన్ ఆదేశాలతో జిల్లాలోని అన్ని శాఖలను సమాయత్తం చేసి రాష్ట్రంలో విశాఖ జిల్లాను బాలల హక్కుల పరిరక్షణ జిల్లాగా శతశాతం తీర్చిదిద్దేందుకు ప్రణాళికాయుతంగా అడుగులు వేస్తామన్నారు. నూతన కలెక్టర్‌ను కలిసిన వారిలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం విశాఖ నగర కన్వీనర్ కె.ఎల్లయ్య, ఎఎస్సార్ జిల్లా కన్వీనర్ బాకా లవకుశ పాల్గొన్నారు.

## విద్యార్థులు సన్మార్గంలో పయనించాలి

ఆనందపురం, జూలై 6, ప్రభాతవార్త

విద్యార్థులు చెడు అలోచనలను దూరంగా ఉండి మంచి మార్గంలో పయనించాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంప నాగేశ్వరరావు చెప్పారు. మండలంలోని గిడిజాల లో ఉన్న సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం విద్య, వ్యక్తిత్వ వికాసంపై మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటే నవ సమాజ నిర్మాణములో భాగస్వాములు కాగలుగుతారని చెప్పారు. విద్యార్థి దశలో కాలానికి అనుగుణంగా వారి సృజనాత్మకతను వెలికి తీయగలిగితే మేధావి వర్గాన్ని సృష్టించిన చెప్పారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ ఎల్ మహేశ్వరరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆనందపురం, జూలై 6, ప్రభాతవార్త



పెంపుడు కుక్కలైనా కాటు వేస్తే వ్యాధులు సంక్రమిస్తాయని వాటిపట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని ఆనందపురం పశు వైద్యశాల అధికారి అనిల్‌కుమార్ సూచించారు. ప్రపంచ జూనోసిస్ దినోత్స వాన్ని పశు వైద్య కేంద్రంలో శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జంతువులు పక్షులు వలన సంక్రమించే రోగాలను జూనోసిస్ వ్యాధులు ఉంటారని అలాంటిదే కుక్క కాటు వలన సంభవించే రోగాలను జూనోసిస్ వ్యాధులు ఉంటారని అలాంటిదే కుక్క కాటు వలన సంభవించే రేబిస్ వ్యాధి అని చెప్పారు. ప్రతి పెంపుడు కుక్కకు వ్యాక్సిన్ వేయించాలని కుక్క కాటుకు గురైన వారు తప్పకుండా యాంటీ రాబిస్ వ్యాక్షిన్‌ను వేయించుకోవాలని చెప్పారు. అసందర్భంగా 185పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్షిన్ ను వేశారు. ఈకార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమం



ఆనందపురం, జూలై 6, ప్రభాతవార్త

మండలంలోని వెల్లంకిలో ఉన్న రవీంద్ర బారతి గ్లోబల్ పాఠశాలలో శనివారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోతపాధ్యాయుడు ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ మానవ మనుగడకు వృక్షాలు ఎంతో ముఖ్యమైన చెప్పారు. మొక్కలు పెంపకాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసికోవాలని వివరించారు. మొక్కలను విరివిగా నాటక పోయినా చెట్లను నాశనం చేసినా వాతావరణ కాలుష్యం ఏర్పడి మానవ మనుగడ దెబ్బ తింటుందన్నారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణంలో 100మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో సిజిఎం వసంత జోనల్ ఇంచార్జి వెంకటేశ్‌నాయడు జిఎం రమ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు మారుపేరు శ్యాం ప్రసాద్ ముఖర్జీ

ఆనందపురం, జూలై 6, ప్రభాతవార్త



జాతీయ సమైక్యతకు విశేషంగా కృషి చేసిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ అందరికీ ఆదర్శనీయమని పలువురు బిజెపీ నాయకులు కొనియాడారు. మండలంలోని పెద్దిపాలెం వెల్లంకి వేముల వలస గ్రామాలలో శనివారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయింతిని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ నాటిన మొక్కే నేడు సువిశాల భారతదేశాన్ని సుభిక్షంగా పరిపాలిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, జిల్లా కిషన్ మెర్చా అధ్యక్షుడు పివివి ప్రసాదరావు మండల పార్టీ అధ్యక్షుడు మీసాల రాము నాయుడు, పోతిన జీవన సంతోష్ బోర శ్రీను, మల్లారపు కృష్ణ నిమ్మకాయల అప్పలరాజు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకి గో కార్డులో కల్కి బుజ్జి వాహనం సందడి



ఆనందపురం, జూలై 6, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని వెల్లంకి వద్ద ఉన్న గోకార్ట్ ప్రాంగణంలో కల్కి సినిమాలో హీరో ప్రభాస్ నడిపిన బుజ్జి వాహనం సందడి చేసింది. అక్కడ గల ధియేటర్లో సినిమా ఆడుతుండగా సినిమా నిర్వాహకులు వాహనాన్ని ప్రదర్శనగా ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పిల్లలు అక్కడికి చేరుకోవడంతో సందడి నెలకొంది. ఈసందర్భంగా వాహనం తయారీ విధానం నడిపే విధానాన్ని సందర్శకులకు వివరించారు. చాలామంది వాహనం పక్కన నిలబడి సెల్ఫీలు తీసుకొని మురిసిపోయారు.

## గీతం డిగ్రీ, పిజి సైన్స్ కోర్సుల అడ్మిషన్లు

### జూలై 14న ప్రవేశ పరీక్ష

విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర వ్వహిస్తున్న డిగ్రీ పిజి కోర్సులలో ప్రవేశానికి ఈనెల 14వ తేదీన గీతం అడ్మిషన్ టెస్ట (గ్యాట్) నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ సైనస డీన్ ప్రొఫెసర్ కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేద వతి తెలిపారు శనివారంన ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ప్రవేశ పరీక్షకు సంబందించిన వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధిపతులు పాల్గొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయె కెమిస్ట్రీ బయో టెక్నాలజీ కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్ మైక్రోబయాలజీ ఫిజిక్స్ మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్విరాన్ మెంటల్ సైన్స్‌లలో 4సంవత్సరాల బిఎస్సీ (ఆనర్స్) కోర్సులు 3సంవత్సరాల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఆప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ, అండ్ మాలి క్యులర్ బయాలజీ, డేటా సైన్స్ బయోకెమిస్ట్రీ బయో టెక్నాలజీ కెమిస్ట్రీ ఎలక్ట్రానిక్స్, మైక్రో బయాలజీ, ఫిజిక్స స్టాటిస్టిక్స్ ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్విరాన్‌మెంట్ సైన్స్‌లలో 2సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు అవసరాలకు అనుగుణంగా బిఎస్సీ ఎమ్మెస్సీ కోర్సులనునిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సులలో ప్రవే శానికి జులై 12వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని వివరాల కోసం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని సంప్రదించాల్సిందిగా సూచించారు. గ్యాట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోదలచిన వారు గీతం వెబ్ సైట్‌ను పరిశీలించవచ్చునన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రభుత్వ ఉమ్మడి ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారు క్యాట్ జేఇఇ వంటి జాతీయ స్థాయి పరీక్షలలో ఉత్తీర్ణత పొందిన వారు తమ ర్యాంకు కార్డులతో నేరుగా ప్రవేశాలు పొంద వచ్చునని సూచించారు. ప్రతిభ గల విద్యార్థులకు గీతం స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నట్లు వెల్లడించారు.

### ఆధునాతన ప్రయోగశాలలపై డిగ్రీ, పిజి విద్యార్థులకు శిక్షణ

నూతన విద్యా విధానంలో భాగంగా నిర్వహిస్తున్న 4సంవత్సరాల బిఎస్సీ డిగ్రీ కోర్సు పూర్తి చేసిన వారు నేరుగా పిహెచ్‌డి కోసం ధరఖాస్తు చేసుకోవచ్చునని డీన్ ప్రొఫెసర్ కృష్ణ తెలిపారు. డిగ్రీ కోర్సు నుంచి నేరుగా పరిశోధక విద్యార్థిగా మారే క్రమంలో విద్యార్థులకు అత్యున్నత ప్రయోగశాలలో పని చేసే అనుభవం ఉపయోగపడుతుందని ఈ కారణంగా గీతంలో అండర్ గ్రాడ్యుయేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రత్యేక ప్రయోగశాలలు నెలకొల్పామన్నారు. అలాగే సెంట్రల్ రీసెర్చి, ల్యాబ్స్ మూర్తి ల్యాబ్స్ వంటివి విద్యార్థులకు అంతర్జాతీయ పరిశోధనశాలలపై అవగాహన పెంచుకునేందుకు ఉపయోగపడతాయన్నారు. గీతం నిర్వహిస్తున్న సైన్స్ కోర్సులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.

## ఆకట్టుకున్న స్వర్ణ మెలోడీస్ సినీ సంగీత విభావరి

జగదాంబ, జూలై 6, ప్రభాతవార్త

స్వర్ణ మెలోడీస్ నిర్వహణలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆహుతులను అలరించింది. సీనియర్ సిటిజన్ చింతాప్రభాకర్, సామాజిక విశ్లేషకులు సన్‌మూర్తి, గాయకుడు వెంకటేష్, కొణతాలరాజు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.గాయని స్వర్ణ, భయ్యాశ్రీనివాస్ నిర్వహణలో నగరానికి చెందిన గాయనీమణులు జ్యోతి, రంజిత,రజిని, గాయకులు ఎమ్మెస్ మాధవ్,మహమ్మద్ ఖాన్,లోకేశ్వరరావు, అప్పరావు, ప్రభాకర్ తదితరులు సినీ గీతాలను ఆలపించారు.












## నావెల్ బేస్ మత్స్యకారుల సమస్యలపై స్పందించండి..

**ప్రైవేట్ పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలపై దృష్టి పెట్టండి**
**జిల్లా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు సూచించిన హోం మంత్రి**



నక్కపల్లి, జులై 06,, ప్రభాతవార్త

రాష్ట్ర హోం శాఖ మంత్రి అనితమ్మ తో మంత్రి నివాసంలో ప్రత్యేక సమావేశమైన అనకాపల్లి జిల్లా నూతన కలెక్టర్ విజయకృష్ణన్ తో పలు విషయాలపై మాట్లాడారు. పలు విషయాలు చర్చించే సందర్భంలో ఎస్. రాయవరం మండలం బంగారమ్మపాలెం Naob నిర్వాసితుల సమస్యలను స్థానిక మత్స్యకారుల ద్వారా తెలుసుకున్న ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్ ఏ ఒ బి వలన నష్టపోతున్న మత్స్యకార కుటుంబాలకు చేపల వేట చేయడానికి అవకాశం కల్పించాలని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అనితమ్మ సూచించారు. నక్కపల్లి మండలం Apiic నిర్వాసిత రైతుల సమస్యలపై మాట్లాడారు. అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించే విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఉన్న కంపెనీల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకునేలా కంపెనీ యాజమాన్యాలతో చర్చించాలని తెలిపారు. హోం మంత్రి అనితమ్మ చెప్పిన అన్ని విషయాలపై కలెక్టర్ విజయకృష్ణన్ సానుకూలంగా స్పందించారు. నర్సీపట్నం ఆర్డీఓ సీఐ జి అప్పన్న, అంబటి విజయకుమార్ ,ఎస్సై విభూషణరావు తోపాటు నక్కపల్లి,యస్ .రాయవరం మండలాల నాయకులు వి. వినోద్ రాజు ,అమలకంటి అబద్దం, కొప్పిశెట్టి వెంకటేష్ ,బంగారమ్మపాలెం నిర్వాసిత మత్స్యకారులు పాల్గొన్నారు.

## హోంమంత్రి అనితమ్మను కలిసిన మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాస నాయుడు..

నక్కపల్లి, జులై 06,, ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనితమ్మను ఉత్తరాంధ్ర మాజీ ఉపాధ్యాయ ఎం.ఎల్. సి గాదె శ్రీనివాసుల నాయుడు మర్యాదపూర్వకంగా శనివారం క్యాంపు కార్యాలయంలో కలిసి ఘనంగా అభినందించారు. ఆదివారం అనకాపల్లి లో %భాఖ% ఆధ్వర్యంలో జరిగే ప్రతిభా అవార్డుల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమెను ఆహ్వానించారు. ఆయనతోపాటు కలిసిన వారిలో %భాఖ% జిల్లా అధ్యక్షులు గోపినాథ్ , ప్రధాన కార్యదర్శి పెద్ది నాయుడు , విశ్వేశ్వరరావు ,మాజీ జిల్లా అధ్యక్షులు కాశీ ,నక్కపల్లి మండల అధ్యక్షులు తోడ్పు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ప్రగడ శివాజీ,ఎస్.రాయవరం మండల అధ్యక్షులు వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి శ్రీను,నర్సీపట్నం మండల అధ్యక్షులు వరహాలు నాయుడు, సత్యనారాయణ, రమణ పాల్గొన్నారు.

## జూనోటిక్ వ్యాధులపై భద్రం





ఎలమంచిలి,జులై 06, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలం మోసాయిపేట పశు వైద్యశాలలో జూనోటిక్ వ్యాధులతో జర భద్రం కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. జూలై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు జిల్లాలో ప్రతి పశు వైద్యశాల నందు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేస్తున్నారని డా. ప్రసాద్ రావు చెప్పారు. జిల్లాకి 16,660 డోసులు టీకాలు సప్లై చేయబడినవని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జూనోటిక్ వ్యాధులు:పశువులు, జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే రోగాలను "జూనోటిక్ వ్యాధులు" అంటారని చెప్పారు. వ్యాధికారక జంతువులతో సన్నిహితంగా మెలగడం వలన మానవులకు ఈ రోగాలు వ్యాప్తి చెందుతాయని, జర భద్రంగా ఉండాలని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు అవసరెడ్డి శ్రీనివాసరావు త్రివేణి గోల్కొండ ప్రసాద్ రావు వైద్యశాఖ అధికారులు సిబ్బంది తదితర్లు పాల్గొన్నారు

## సీతం వేదికగా ముగిసిన "గణిత శాస్త్ర అంతర్జాతీయ వెబినార్"

మాధవధార, జులై 06, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు ప్రారంభమైన గణిత శాస్త్ర అంతర్జాతీయ వెబినార్ " నాన్ లీనియర్ ఎనాలసిస్ మరియు మ్యాథమెటికల్ అప్లికేషన్స్" శనివారం నాడు ముగిసింది. ఈ వెబినార్ లో భాగంగా రెండవ రోజు రిసోర్స్ పర్సన్ గా తమిళనాడులోని వెల్లూరు, వి ఐ టి యూనివర్సిటీ కి చెందిన గణిత శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ జి రవికుమార్ " న్యూమరికల్ సొల్యూషన్స్ ఆఫ్ బౌండరీ వ్యాల్యూ ప్రాబ్లమ్స్ యూజింగ్ మాట్ ల్యాబ్" అనే అంశంపై, అలాగే గీతం యూనివర్సిటీ గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.వి.ఆర్.కామేశ్వరి "కామన్ ఫిక్స్డ్ పాయింట్ థిరమ్స్ ఇన్ బై కాంప్లెక్స్ వాల్యూడ్ మెట్రిక్ స్పేసెస్" అనే అంశంపై, అలాగే కురుక్షేత్ర యూనివర్సిటీ గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పి.ఎస్.వి. రవికాంత్ " ఫ్రాక్షనల్ ఆర్డర్ డిఫరెన్షియల్ ఈక్వేషన్స్" అనే అంశంపై, తదుపరి సెంటర్ ఫర్ ఎక్సలెంట్ ఇన్ కంప్యూటర్ టెక్నాలజీ, రీసెర్చ్ డైరెక్టర్, హిరోషిమా డాక్టర్ ఎస్.సన్యాసిరావు "మ్యాథమెటిక్స్ మరియు టెక్నాలజీ అప్లికేషన్స్ టు వేరియస్ రియల్ -లైఫ్ ప్రాబ్లమ్స్" అనే అంశంపై, ఆగ్రో జపాన్ కు చెందిన రామ్ తేజ్ టెక్నాలజీస్ కార్పొరేషన్ నుండి శ్రీ బి.నాగేంద్ర కుమార్ మరియు శ్రీ జి.ఎన్.ఎస్.ఎస్ ప్రశాంత్ " బిహేవియర్ ఆఫ్ స్ట్రక్చర్ డ్యూ టు ఎక్స్టర్నల్ ఫోర్సెస్" హిరోషిమా, హెచ్‌బిటీ యూనివర్సిటీ కి చెందిన శ్రీ ఎస్. తేజేశ్వర సాయి " ఐడెంటిఫయింగ్ రైడ్ సస్పెన్షన్ ఫర్ మోటార్ బైక్స్" అనే అంశంపై వివరించారని వెబినార్ కన్వీనర్ డాక్టర్ జి. శ్రీధరుడని తెలిపారు. ఈ వెబినార్ ముగింపు సభలో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ రూప్సి లక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన ఉత్తరాంధ్ర మ్యాథమెటికల్ సొసైటీ మరియు ప్రొఫెసర్ మీనాక్షి సుందరం మెమోరియల్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అధ్యాపకులు , విద్యార్థులను కూడా పరిశోధనలలో ముందుకు సాగడానికి ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి, మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించండి .. వాహనదారులకు గులాబీలతో అభ్యర్థన



అనకాపల్లి, జులై 06, ప్రభాతవార్త

రహదారి భద్రతా నియమాలు పాటించాలంటూ ట్రాఫిక్ పోలీసులు శనివారం వినూత్న రీతిలో వాహనదారులకు గులాబీలు అందిస్తూ కోరారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ పైడపునాయుడు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలు మేరకు స్థానిక నెహ్రూ చౌక్ వద్ద రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని అవగాహన కల్పిస్తూ నియమాలు పాటించిన వాహనదారులకు గులాబీలు ఇచ్చి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. భద్రత మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగివుండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా తనిఖీలు ముమ్మరం చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రతకు సంబంధించి ఎలక్ట్రానిక్ పరికరాలైన స్పీడ్ కెమేరా, క్లోజ్ సర్క్యూట్ టీవీ, టెలివిజన్ కెమేరా, స్పీడ్ గన్, బాడీ వేరబుల్ కెమేరా, తదితర టెక్నాలజీ పరికరాల ద్వారా వాహనదారులపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. మునుపటి జరిమానా 100 కాగా ప్రస్తుత జరిమానా 500 రూపాయలని విధిస్తామని చెప్పారు. అధారిటీ ఆదేశాలను దిక్కరిస్తే రూ 2వేల వరకు జరిమానా ఉంటుందని తెలిపారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ. 5వేలు జరిమానా అని చెప్పారు. అతి వేగానికి వెయ్యి, ప్రమాదకరమైన డ్రైవింగ్ కు రూ. 5 వేలు మద్యం ప్రభావంతో డ్రైవింగ్ కు రూ. 10 వేలు జరిమానా ఉంటుందని చెప్పారు. హెల్మెట్ ధరించకపోతే మునుపటి జరిమానా రూ.100× జరిమానా ఉంటుందని చెప్పారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2024-2025 సంవత్సరానికి

## ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్‌కు దరఖాస్తుల ఆహ్వానం:

పాడేరు, జులై 06, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-2025 విద్య సంవత్సరానికి సంబంధించి ఒప్పంద ప్రాతిపదికను పనిచేస్తున్న అధ్యాపకులను రెన్యువల్ చేసేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. %జజజు% వారు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారము జిల్లాలో డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను మాత్రమే రెన్యువల్ నిర్వహించబడును. 2023-2024 విద్యా సంవత్సరానికి పనిచేసిన ఒప్పంద అధ్యాపకులు మాత్రమే దీనికి అర్హులని అన్నారు. ఆసక్తిగల అధ్యాపకులు ఈ నెల 9వ తేదీ లోగా వారి వారి కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కళాశాలకు అందిన దరఖాస్తులనుపాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కి ఈ నెల 11 వ తేదీ సాయంత్రం 5:00 గంటలోపు అందించాలన్నారు.రెన్యువల్ కొరకు జిల్లా సెలక్షన్ కమిటీ సమక్షంలో తేదీ:15.7.2024 నాడు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. రెన్యువల్ అయిన అధ్యాపకులు తేదీ:16.7.2024 నాడు అగ్రిమెంట్ చేసుకోనవలెనని ప్రిన్సిపాల్ తెలియజేశారు..

## నక్కపల్లి డిగ్రీ కళాశాలకు సొంత భవనం కేటాయించండి హోంమంత్రికి ఎస్ఎఫ్ఐ వినతి

నక్కపల్లి, జులై 05,, ప్రభాతవార్త



నక్కపల్లి డిగ్రీ కళాశాలకు సొంత భవనం కేటాయించేందుకు కృషి చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర హోం వంగలపూడి అనితమ్మ కు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. రమణ ఆధ్వర్యంలో శనివారం క్యాంపు కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేశారు. రమణ మంత్రి దృష్టికి పాయకరావుపేట నియోజకవర్గం లో నక్కపల్లి మండలం లో ఉన్నటువంటి డిగ్రీ కాలేజ్ కి సొంత భవనం ఏర్పాటు చేయాలని పాయకరావుపేటలో ఉన్నటువంటి బీసీ బాయ్స్ కళాశాల హాస్టల్ తోపాటు బాలికల హాస్టల్ లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ రెండు హాస్టల్ భవనాలకు సొంత భవనాలు లేకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సొంత భవనాలు కేటాయించాలని కోరారు. స్పందించి మంత్రి అనితమ్మ తప్పనిసరిగా నిధులు మంజూరు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం. బాలాజీ ,వై. సురేష్ ,కేశవ ,శ్రీను, కృప ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల వైకాపా పాలనలో రెచ్చిపోయిన రేషన్ మాఫియా



గాజువాక, జులై 06, ప్రభాతవార్త

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గాజువాకలో రేషన్ మాఫియా కొనసాగిందని,దీని వెనక అధికారుల హస్తం ఉందని గాజువాక తెదేపా ఆరోపించింది. ఈ మేరకు పాత గాజువాక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ తెదేపా సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాసరావు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ప్రజా ప్రతినిధులు,అధికారుల అండదండలతో రేషన్ మాఫియా విలయతాండవం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో ఇటువంటి నాటకాలకు అడ్డుకట్ట తప్పదని హెచ్చరించారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దసేంద్ర,చెరుకూరి నాగేశ్వరరావు,రట్టి వాసు,మణి,పంచదార్ల ఉగ్రం,సింగూరు అనంత్,బైపిల్లి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భవనం నిర్మాణానికి ప్రత్యేక పూజలు

గాజువాక, జులై 06, ప్రభాతవార్త



జీవీఎంసీ 62వ వార్డ్ అల్లూరి సీత రామరాజు కాలనీ లో జీవీఎంసీ నిధులతో నిర్వహిస్తున్న నూతన సామజిక భవనం (కమ్యూనిటీ హాల్)నకు శనివారం వార్డ్ తెదేపా అధ్యక్షులు మజ్జి మాలినాయుడు స్లాబ్ పూజ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన అధ్యక్షులు ఇంద్రాజిత్, సెక్రెటరీ నీలం రాజు, నాయుడు, చండి ప్రసాద్, రమణమ్మ, వెంకటలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



గాజువాక, జులై 06, ప్రభాతవార్త

మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 38 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య నేతలు మాట్లాడుతూ దళితుల ఆశజ్యోతి భారతమాత ముద్దు బిడ్డ,మాజీ భారత ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు, మొలకపల్లి పెంటయ్య, బిజెపి నాయకులు మల్కాపల్లి ప్రకాష్ ,ఎమ్మార్పీ నాయకులు రాజశేఖర్, టిడిపి నాయకులు రాట్టి వాసు, పంచదారల ఉగ్రం, కునా వెంకట్రావు, దొడ్డి సత్య రావు నమ్మి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రజ్ఞాశాలి మొకర నారాయణరావు...! టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం జులై 06,ప్రభాతవార్త



భీమిలి రాజకీయాల దురందురుడు, రాజకీయ ప్రజ్ఞాశాలి, అలుపెరగని రాజకీయ సేవకుడు మొకర నారాయణరావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. మొకర నారాయణరావు 12 వ వర్ధంతి సందర్భంగా భీమిలి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. భీమిలి జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న మొకర నారాయణరావు నిలువెత్తు విగ్రహానికి 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ నేటి యువతకు మొకర నారాయణరావు రాజకీయ జీవితం చాలా ఆదర్శమని అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ గా, వైస్ చైర్మన్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా, వుడా డైరెక్టర్ గా ఎన్నో పదవులు పొందారని అన్నారు. ఎన్ని పదవులు ఆయనను వరించినా ఒదిగి ఉండటం అనేది ఆయన నైజ్యమని అన్నారు. అటు రాజకీయాలకు, ఇటు ప్రజా సేవకు సముచిత స్థానం కల్పించారని అన్నారు. నేడు భీమిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంత పటిష్టంగా ఉందంటే నాడు మొకర నారాయణరావు వేసిన బీజమని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, బిజెపి నాయకులు కంటుబుక్త రామానాయుడు, కంటుబుక్త సునీత, టిడిపి జనరల్ సెక్రటరీ గొలగాని నరేంద్ర కుమార్, నాయకులు గాడు సన్యాసి నాయుడు, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, కనకల అప్పలనాయుడు, గండిబోయిన పోలిరాజు, షేక్ అన్వార్, కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, అప్పికొండ నర్సింగరావు, రాజగిరి రమణ, గాడు ఆనంద్, వియ్యపు పోతురాజు, అర్ధపాకల గురునాథ్, బొడ్డు రమేష్, జలగడుగుల మురళి, కుప్పిల గురుమూర్తి, కాసరపు ఎల్లాజీ, పిళ్ళా తాతారావు, కృష్ణారావు మాస్టర్, పైడిపల్లి నర్సింగరావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, మహేష్, నెక్కెళ్ళ వెంకటరావు, ఆవాల సూరిబాబు, సన్నిబాబు, నొల్లి రమణ, జరజాపు పాపారావు,, సురేందర్, అల్లిపిల్లి సతీష్, డింగి సత్యన్నారాయణ, వాసుపల్లి వంశీ, వాడమొదలు తవుడయ్య, కర్రి శివ, పుక్కళ్ళ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు మరియు మందుల దుకాణంలో ఆకస్మిక తనిఖీలు



కసింకోట జులై 06, ప్రభాతవార్త

వ్యవసాయ, విజిలెన్స్ మరియు ఎక్స్పిరిమెంట్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎరువులు మరియు పురుగుల మందుల దుకాణాలలో తనిఖీలలో భాగంగా శనివారం కసింకోట లో గల ఎరువులు మరియు పురుగుల మందుల దుకాణంలో కమిషనర్ ఆఫ్ అగ్రికల్చర్ గుంటూరు వారు ఏర్పాటు చేసిన జిల్లా టీం అధికారి అయిన సి సి హెచ్ వి చౌదరి, రంపచోడవరం మరియు వైఎస్ఆర్ జిల్లా ఏడిఏ రవి ప్రసాద్ సంయుక్తంగా కసింకోట్ల గల సత్యనారాయణ పెద్దిలైజర్స్, సైజ్ అండ్ సీడ్స్ స్టోర్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వీరి వెంట కసంకోట వ్యవసాయ అధికారిని స్వప్న పాల్గొన్నారు.

## జునోటిక్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పశు వైద్యాధికారిని. ఎం. సౌజన్య దేవి

ముంచంగిపుట్టు, జులై 06, ప్రభాతవార్త



జోనోటిక్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జంతువుల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన పెంపొందించుకుని పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పశువైద్యాధికారిని ఎం. సౌజన్య దేవి సూచించారు. శనివారం వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా పశు వైద్యాధికారిని సౌజన్య దేవి ఆధ్వర్యంలో పశు వైద్య సిబ్బంది పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి సోకకుండా ఉచితంగా యాంటీ రేబిస్ వ్యాధి నిరోధక వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. 116 పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జే.వి.వో. యమున,ఎల్.ఎస్ఏ. ధర్మారావుతోపాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన

## ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్.



చింతూరు, జులై 06, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని శనివారం చింతూరు మండలం నిమ్మలగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు జమాల్ ఖాన్ బుచ్చయ్య చౌదరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు సన్మానించుకున్నారు. రోగ పీడుతులకు న్యాయం చేసే వైద్యం తాను చేస్తున్నానని, పీడిత ప్రజానీకానికి తమరు సహకారం అందించాలని బుచ్చయ్య చౌదరి ని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా కోరినారు. దీనికి ఆయన హర్షం వ్యక్తం చేస్తూ జమాల్ ఖాన్ పేరు అనేకమార్లు తాను వినడం జరిగిందని, సేవా కార్యక్రమాలు బాధిత ప్రజలకు అండగా ఉంటూ సేవలు చేస్తూ మొండి రోగాలు న్యాయం చేస్తున్నట్లు పలువురు తన దృష్టికి తీసుకువచ్చారని తప్పకుండా ఆయుర్వేద ఆశ్రమం జమాల్ ఖాన్ వద్దకు వస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అధికారం ఒకవైపు ఆయుర్వేద సేవలో మరొకవైపు రెండు కలిసి ప్రజాసేవతో ముందుకు నడుద్దామని ఒకరినొకరు కరచాలనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నూర్బాషా ముస్లిం సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్,మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఉమర్, సీనియర్ తెలుగుదేశం నాయకులు షేక్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



**స్టడీ టూర్‌లో భాగంగా విశాఖ పోర్టును 21 మంది ట్రైనీ ఐపిఎస్‌ల బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా పోర్టు గురించి అధికారులు వివరించారు.**
**-విశాఖపట్నం, ప్రభాతవార్త**

## అక్రమంగా తరలిస్తున్న రాయి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్న రూరల్ ఎస్సై సింహాచలం





ఎలమంచిలి,జులై 06, ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న రాయి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నామని రూరల్ ఎస్సై సింహాచలం తెలిపారు. రూరల్ ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం ఎలమంచిలి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద రెండు ట్రాక్టర్లతో రాయిని తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నమని వీటిని మైన్స్ అధికారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు ఎవరైనా గ్రావెల్ గాని రాయిని గాని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై సింహాచలం తెలియజేశారు.

## అభివృద్ధి, సంక్షేమం చిట్టా చివరి స్థాయికి అందించేందుకు సంపూర్ణత అభియాన్

**దేశంలోఎంపికైన 112 జిల్లాలలో మన జిల్లా ఉండటం అదృష్టం**
**జిల్లాలో వై.రామవరం, గంగవరం, మారేడుమిల్లి ఎంపిక - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

పాడేరు, జులై 06, ప్రభాతవార్త





అభివృద్ధి సంక్షేమ ఫలాలు చిట్ట చివరి స్థాయి వరకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంపూర్ణత అభియాన్ పథకం ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. కలెక్టరేట్ లో శనివారం సంపూర్ణత అభియాన్ పథకాన్ని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్‌ను ఏర్పాటు చేసి దేశంలో ఎంపిక చేసిన 112 జిల్లాలతో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లాను కూడా ఎంపిక చేయడం హర్షనీయమన్నారు. (రాష్ట్రంలో అల్లూరి, పార్వతీపురం, కడప జిల్లాలు మాత్రమె). అదేవిధంగా దేశంలో 500 బ్లాకులు ఎంపిక కాగా జిల్లాలో వై. రామవరం, గంగవరం, మారేడుమిల్లి మండలాలను ఎంపిక చేసిందన్నారు (రాష్ట్రంలో 15 మండలాలు మాత్రమె). ముఖ్యంగా ఆరోగ్యం, పౌష్టికాహారంబీ వ్యవసాయ అనుబంధ శాఖలుబీ విద్యబీ మౌళిక సదుపాయాలు మొదలగు సూచికలలో ప్రగతి గుర్తించి ర్యాంకులు కేటాయిస్తారని వివరించారు. ఆయా శాఖల అధికారులు నిర్దేశిత ప్రజల వరకు ఫలాలు తీసుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఇండికేటర్స్ లో ప్రగతి మేరకు నీతి అయోగ్ నుండి నిధులు నేరుగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పూర్తి భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. ఆరోగ్య క్రమశిక్షణలో భాగంగా యుక్త వయసు మహిళలను నిర్ణీత వయసు నిండాక మాత్రమె వివాహం చేసుకొనేలా చూడాలని, గర్భం దాల్చడానికి ఆరోగ్యపరంగా అనుకూలంగా ఉండేలా చూడాలని, గర్భం దాల్చిన నాటినుండి బిడ్డ పుట్టి ఏడాది వరకు వారి ఆరోగ్య స్థితిగతులు ట్రాక్ చేసే విధంగా జిల్లా వైద్య ఆరోగ్యాధికారి, ఐసిడిఎస్ పిడి భాద్యత వహించాలని, వారికి అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రుల ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. అరకు పార్లమెంట్ సభ్యురాలు డా. జి. తనూజ రాణి మాట్లాడుతూ, నీతి అయోగ్ కు జిల్లా ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఈ పథకం జిల్లాలోని గిరిజనులకు, వారి అభివృద్ధి, సంక్షేమానికి ఉపయోగకరమని, పథకం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నీతి అయోగ్ ప్రతినిధి సాయితేజ మాట్లాడుతూ గత ఆగస్ట్ నెలలో నీతి అయోగ్ ర్యాంకులలో ఓవరాల్ గ మొదటి స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేస్తూ నీతి ఆయోగ్ నిర్దేశించిన ఆరు ఇందికేటర్లను అమలు చేసి ర్యాంకులు సాధించాలని కోరారు. ఈ ఆరు సూచికల అమలుకు, సమస్యల పరిష్కారానికి నీతి అయోగ్ సహకారం అందిస్తుందని తెలిపారు. మంచి ర్యాంకు సాధించి మరిన్ని ప్రాజెక్టులు తెచ్చుకొనేందుకు కృషి చేయాలని సూచించారు. ముందుగా ఐసిడిఎస్ పిడి ఎన్, సూర్యలక్ష్మి, జిల్లా విద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాష, జిల్లా వ్యవసాయాదికారి బి.ఎస్. నంద్ ఆయా శాఖలు నీతి అయోగ్ కింద అమలు చేస్తున్న అంశాలపై వివరించారు. జిల్లా ముఖ్య ప్రణాలికాదికారి ఎస్ఎస్ఆర్ కె పట్నాయక్ మాట్లాడుతూ నీతి అయోగ్ గూర్చి, ప్రస్తుతం ప్రారంభమైన సంపూర్ణత అభియాన్ గురించి వివరించారు. ముందుగా కలెక్టరేట్ ఆవరణలో వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన కలెక్టర్, ఎంపి ఆయా స్టాళ్ళలో ప్రదర్శించిన విత్తనాలు, మిల్లెట్లు, కూరగాయలు, చేక్కిలు, బాలసంజీవని కిట్లలో వస్తువులు పరిశీలించారు. అదేవిధంగా చిన్నారులకు బాలామృతం తినిపించి బాలింతలను ఆశీర్వదించారు. అదేవిధంగా గర్భిణీలకు సీమంతం చేసి పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసారు. అనంతరం సంపూర్ణత అభియాన్ పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞా పత్రంపై సంతకం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాలికాదికారి ఎస్ఎస్ఆర్ కె పట్నాయక్, స్టేటస్టికల్ అధికారి వెంకట రావు, ఐసిడిఎస్ పిడి ఎన్, సూర్యలక్ష్మి, ,జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి,జిల్లా విద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాష, జిల్లా వ్యవసాయాదికారి బి.ఎస్. నంద్, జెడ్బిఎన్ఎఫ్ డిపిఎం భాస్కర రావు, ఐసిడిఎస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, పలువురు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు

### నిరంతర పోలీసు పర్యవేక్షణ - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, జులై 06, ప్రభాతవార్త

జిల్లాలో ఇసుక పాయింట్ల వద్ద రవాణాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. ఉచిత ఇసుక పంపిణీ విధానం, తదితర అంశాలపై శనివారం ఉదయం విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఈ నెల 8వ తేది నుండి ఉచిత ఇసుక సరఫరా విధానం అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టరు చైర్మెన్ గా జిల్లా స్థాయి కమీటిలను ఏర్పాటు చేసి, ఆన్ లైన్ విధానంలో వినియోగదారులకు ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ పద్ధతిలో అందుబాటులో ఉన్న ఇసుక నిలువలను బట్టి సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక సరఫరా విధానం పై ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. అదే విధంగా ఇసుక రవాణాకు ఎటువంటి ఆటంకాలు ఏర్పడకుండా చూడాలన్నారు. అనకాపల్లి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుండి వర్చ్యువల్ విధానం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి మురళీకృష్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విజయభాస్కర్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, అనకాపల్లి రెవెన్యూ డివిజినల్ అధికారి చిన్నికృష్ణ, భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు సుబ్బారాయుడు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక రవాణాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఉండేందుకు సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా నిరంతరంగా పోలీస్ పర్యవేక్షణ ఉండేటట్లు చూడాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ను కోరారు. ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ విధానంలో ఇసుక ఉచిత సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇసుక రవాణా కొరకు వినియోగదారులకు అవసరమైన పర్మిషన్లు, బిల్లులను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## అమ్మ పేరుతో ఒక మొక్కను నాటుదాం..

### ఎంపీ సిఎమ్ రమేష్ పిలుపు...

అనకాపల్లి, జులై 06, ప్రభాతవార్త

ప్రధాని మోదీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం అమ్మ పేరుతో ఒక మ్నెక్కను నాటుదాం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ పిలుపునిచ్చారు. అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయం లో శనివారం ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రారంభించిన "అమ్మ పేరుతో ఒక మ్నెక్క " ( ఏక్ పెడ్ మా కే నామ్ ) కార్యక్రమంలో ఎంపి సీఎం రమేష్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న నేటి తరుణంలో ప్రధాని పిలుపుకు ప్రతీ ఒక్కరూ స్పందించి తమ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు.ఆ మొక్కను అమ్మకు ప్రతిరూపంగా భావించి దాని సంరక్షణా బాధ్యతను కూడా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వరావు, పరుచూరి భాస్కరరావు, సీఎం రాజేష్, సీఎం రిత్విక్, కేతినేని సురేంద్రమోహన్, బాలాజీ, వెన్నా శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్‌పై ఓ యువకుడు కత్తితో దాడి.. బాలిక మృతి





అనకాపల్లి, జులై 06, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. మైనర్ బాలికపై కత్తితో దాడి చేసి ఓ యువకుడు దారుణంగా హత్య చేశాడు. ఇంట్లోకి చొరబడి కత్తితో అతి దారుణంగా గొంతు కోసి యువకుడు పరారయ్యాడు. ఈ ఘటన అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కొప్పుగుండు పాలెం లోచోటుచేస్తుంది. 9వ తరగతి చదువుతున్న బద్ది దర్శిని(14) బాలికపై సురేష్ అనే యువకుడు ఈ దారుణానికి ఒడిగట్టాడు. దీంతో.. ఆ బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. కాగా.. సంఘటన స్థలంలోనే నిందితుడు కత్తి వదిలేసి పరారయ్యాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ హత్యకు గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## శ్రీపోతురాజు తండ్రి పండుగలో ఎమ్మెల్యే



శృంగవరపుకోట, జూలై 6 ప్రభాతవార్త :

ఎస్.కోట పట్టణంలోని కొట్టాన వీధిలో శనివారం నిర్వహించిన శ్రీ పోతురాజు తండ్రి పండుగ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెలే య్ కోళ్ళ లలితకుమారి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోళ్ళ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే టీడీపీ నాయకులు కార్యకర్తలు కోళ్ళకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార ్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రమణాజీ, టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు మల్లేశ్వరరావు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రికి అబ్కారీ శాఖ అధికారులు వినతి

సాలూరు, జూలై 6 ప్రభాతవార్త :



గత వైసిపి ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం ప్రొబిషన్ అబ్కారి శాఖను రెండు శాఖలుగా విభజించడం వలన పని వత్తిడితో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని స్త్రీ, శిశు గిరిజన సంక్షేమ మంత్రికి అబ్కారీ శాఖాధికారులు వినతి పత్రం అందజేశారు. శనివారం మంత్రి సంధ్యారాణి ఇంటి వద్ద అబ్కారీ అధికారులు ఆమెకు బొకే అందించి సత్కరించారు. అనంతరం వారు ఎదుర్కొంటున్న సమస్యలు వివరిస్తూ మాశాఖలో అప్పటికి ఉద్యోగుల కొరత ఉన్నప్పటికీ కొత్త నియామకాలు జరపకుండా ఉన్న శాఖని గత ప్రభుత్వం రెండు శాఖలుగా విభజించిందని తెలిపారు. అలాగే నిర్లక్ష్యంతో మ్యాచింగ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో వందల కోట్ల నిధులు కేంద్రం వద్ద ఆగిపోయాయని వివరించారు. సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం దిశగా ప్రయత్నిస్తారని మంత్రి భరోసా కల్పించారు. అబ్కారీ శ్రాఖ అదికారులు స్థానిక విలేకర్లకు తెలిపారు.

## కక్ష సాధింపు కాదు ప్రజా సంక్షేమమే ముఖ్యం



చీపురుపల్లి, జూలై 6 ప్రభాతవార్త :

చంద్రబాబునాయుడు పాలనలో ప్రజా సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అన్ని శాఖల అధికారులు దృష్టి సారించాలని చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళావెంకటరావు అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనం నందు నిర్వమించిన మండలస్థాయి వివిధ శాఖల అదికారులు సమీక్ష సమావేశం నందు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో గల అన్ని శ్రాఖాధికారులు ఆయా శాఖల పురోగతి పనితీరుపై వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో గల అన్ని గ్రామాలకు అన్ని శాఖల నుంచి సంక్షేమ అభివృద్ధి పనులు అమలుపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. సంక్షేమ అభివద్ధి జరిగేందుకు నాయకులకు సహకరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రహదారులు విద్యుత్ తగునీరు, శానిటేషన్ రైతులకు సందించిన సమస్యలను వెంటను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మండలంలో గల రైతులు అందరికీ వవ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వాణిజ్య పంటలపై రైతులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్‌నాయుడుతో పాటు టీడీపీ కూటమి నాయకులు, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఆర్‌సిఎస్ మాజీ చైర్మన్ దర్నాన రామచంద్రుడు, జనసేన చీపరుపల్లి నియోజకవవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, గవిడి నాగరాజు, శానపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన విక్రయాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

రామభద్రపురం, జూలై 6 ప్రభాతవార్త :



రైతన్నలకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు గరిష్ట చిల్లర ధరకు మాత్రమే విక్రయించాలని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంటు డిఎస్పీ తాతారావు ఆదేశించారు. శనివారం మండలం కేంద్రంలో వాసవి పెస్టిసైడ్స్ అండ్ జనరల్ స్టోర్స్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గంగాధరరావు, ఏడిఎ శ్యాంసుందర్ల ఆధ్వర్యంలో స్టాక్ రిజిష్టర్ పరిశీలించి విత్తనాలు, పురుగు మందులు ఎరువుల నిల్వలు స్టాక్ రిజిస్టర్ మేరకు ఉననది లేనిదీ పరిశీలించారు. అయితే చాలా వాటిలో వ్యత్యాసాలు ఉననట్లు గమనించారు. దీరిపై ఆయా కంపెనీ వారి వివరణలు తీసుకోవాల్సి ఉన్నట్లు తెలిపారు. అలాగే లైసెన్స్‌లో పేర్నొన్న డోర్ నెంబర్ ప్రస్తుతం నడుస్తున్న డర్ నెంబర్‌లలో కూడా వ్యత్యాసం ఉన్నట్లు గమనించారు. ఈ తనిఖీల్లో స్థానిక ఎవో వెంకటయ్య సహాయకులు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మందులు ఎరువులు రైతులకు అమ్మితే చర్యలు తప్పవు

పాచిపెంట, జూలై 6 ప్రభాతవార్త :



పెర్టిలైజర్స్ పురుగుల మందులు దుకాణాల్లో నకిలీ మందులు, ఎరువులు బిల్లుల్లేఇ మందులు ఎరువులు అమ్మినట్లయతే ఆ దుకాణల యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ వారి పురుగుల మందులు ఎరువులు లైసెన్స్‌లను రద్దు చేస్తామని వ్యవసాయశాఖ విలిలెన్స్ అధికారులు హెచ్చరించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం పాచిపెంట మండల కేంద్రమైన పాచిపెంట పాతబస్టాండ్‌లో కృష్ణ పెర్టిలైజర్స్ దుఖాణాన్ని శనివారం వ్యవసాయ శాఖ అసిస్టెంట డైరెక్టర్, విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ దుకాణంలో ఎరువులు రికార్డులలో సరిపోయాయయనానరు. ఉదయం 12 గంటల నుంచి ఎన్ని గంటల వరకు దుఖాణంలో ఎరువులను పరిశీలించి రికారుడ్లను పరిశీలించారు. అలాగే మన్యం జిల్లాలో సాలూరు పట్టణంలో ఎరువుల దుఖానం, పురుగుమందలు దుఖాణాలు తనిఖీ చేసినప్పటికీ ఇక దుఖానంలో 113 టన్నుల విలువ 34 లక్షల 92 వేల రూపాయలు తేడా కనిపించడంతో ఆ దఖాణ యజమానికి లెక్కలు తేలే వరకు ఆ దుఖాణంలో ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేయాలన్నారు. వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.జె.వి రామ్మోహనరావు, విజిలెన్స్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

కురుపాం, జూలై 6 ప్రభాతవార్త :

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం గిరిసీమలలో విసృతంగా ప్రచారం జరుగుతోంది. శనివారం మండలంలో జి.శివడ, మొండెంఖల్ పంచాయతీలలో దెప్పిగుడా, అంటిజోల గుజ్జువాయి గ్రామాల్లో వారం రోజులు త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవసామివి హిందూ జ్ఞాన వేదిక భ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యయనం నందు 16వ శ్లోకంలో క్షర పురుషుడు అని జీవాత్మ గురించి, అక్షర పురుషుడు అని ఆత్మ గురించి, 17వ శ్లోకంలో పురుషోత్తముడు అని పరమాత్మ గురించి చెప్పారు. అంటే జీవాత్మ పరమాత్మ అనే మూడు ఆత్మలు ఆధ్యాత్మికంలో ముఖ్యయమైనవని అర్థం దీని ఆధారంలోనే త్రైత సిద్ధాంత భగవద్గీతను గురువు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రాశారు. ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదన చేసి శస్త్ర బద్ధతతో కూడిన జ్ఞానంను అందించారు. మద్యాత్మ ఆరాధనతో దర్మముల స్థాపన జరుగుతుంది. అదే త్రైత సిద్ధాంతం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

## రామతీర్థంలో ఘనంగా పునర్వసు నక్షత్ర పూజా కార్యక్రమాలు

నెల్లిమర్ల, జూలై 6 ప్రభాతవార్త :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో శనివారం సీతారామచంద్రస్వామి వారికి పట్టాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గత నెల 9వ తేదీన పునర్వసు నక్షత్రం నుంచి ఈ నెల పునర్వసు నక్షత్రం శనివారం వరకు ప్రతి రోజు ఆలయంలో మద్రామాయణ పారాయణ నిర్వహించారు. శనివారం ప్రాతఃకాలార్చన బాలభోగం అనంతరం యాగశాలలో సుందర కాండ హవనాన్ని నిర్వహించారు. ఉత్సవ మూర్తుల వద్ద నిత్య కళ్యాణం జరిగిన తర్వాత శ్రీరామచంద్రస్వామి వారికి పట్టాభిషేక విన్నపాన్ని అర్చకులు నిర్వహించారు. అలాగే పంచామృతాలతో అభిషేక ం , పట్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులతో పాటు కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, సుదర్శనం పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు నిర్వహించారు

## ప్రభుత్వ రేషన్ వాహనాపైల మాజీ సీఎం చిత్రం తొలగింపు



లక్కవరపుకోట, జూలై 6 ప్రభాతవార్త :

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మారిపోయి టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు కావస్తున్నా ఇంకా మండలంలో ప్రభుత్వ రేషన్ పంపిణీ చేసే వాహనాలపై మాజీ సీఎం జగన్ బొమ్మను అధికారులు తొలగించకపోవడంతో టీడీపీ నాయకులు అధికారులు కొంత అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రాలను చూసి వైసీపీ నాయకులు ఇదే మా జగన్ పెట్టిన పథకం అందుకే జగన్ బొమ్మ ఇంకా ఉంచారని ఎద్దేవా చేస్తున్నారని టీడీపీ నాయకులు అంటున్నారు. అధికారులు నిర్లక్ష్యం కారణంగా జగన్ బొమ్మ వాహనాలపై ఇప్పటికి ఉందని వెంటనే తొలగించాలని కోరుతున్నారు.

## సీజనల్ జ్వరాలు అదుపులో ఉండేలా చర్యలు

పార్వతీపురం, జూలై 6 ప్రభాతవార్త :



సీజనల్ వ్యాధులు అదుపులో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.విజయపార్వతి ఆదేశించారు. ఈ మేరకు పెదబొండపల్లి, డోకిశీల, పిహెచ్‌సిలను డిఎంఒ డాక్టర్ టి.జగన్మోహనరావుతో కలిసి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించి ప్రతిరోజు నమోదు అవుతున్న రోగుల సంఖ్య అందులో జ్వర లక్షణాలతో ఎంత మంది వస్తున్నారు చేపడుతున్న ఆరోగ్య పరీక్షలు తదితర వివరాలపై వైద్యాధికారులు, సిబ్బందిని ఆరా తీశారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ జ్వరాలను గురిస్తే సత్వరమే చికిత్స అందజేయాలని ఆదేశించారు. ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి మలేరియాగా నిర్ధారణ అయిన కేసుల వివరాలు పరిశీలించారు. మలేరియా మండల లభ్యతను పరిశీలించి ఆసుపత్రిలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వార్డులో చికత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. డయేరియా లక్షణాలు గుర్తిస్తే వెంటనే ఐవి ఫ్లూయిడ్స్ చికిత్స అందజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి నిర్వహణలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవన్నారు. ఈ పర్యటనలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు, ఉమాయోగేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కలిశెట్టికి ఘనస్వాగతం

విజయనగరం, జూలై 6 ప్రభాతవార్త ప్రతినిధి :



విజయనగరం లోక్‌సభ సభ్యునిగా పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారి విజయనగరం విచ్చేసిన కలిశెట్టి అప్పలనాయుడుకి చెల్లూరు గ్రామం వద్ద విజయనగరం నియోజకవర్గ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకుని విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజు, పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పూసపాటి అదితిగజపతిరాజు, లోకం మాధవి, నెల్లిమర్ల టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, టీడీపీ నాయకులు ఐ.వి.పి.రాజు, కె.త్రిమూర్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ -మంత్రి

విజయనగరం, జూలై 6 ప్రభాతవార్త ప్రతినిధి :



మార్కెట్ అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఎం.ఎస్ఎంఈ, సెర్ప్ ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. నిరుద్యోగ యువతకు త్వరలో భారీ ఎత్తున ఉపాధి శిక్షణ కల్పించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. స్థానిక వి.టి అగ్రహారం మహిళా ప్రాంగణంలో టిటిడిసి స్కిల్ కాలేజిను, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజులతో కలిసి శనివారం ఉదయం మంత్రి సందర్శించారు. తరగతి గదులను వసతులను పరిశీలించారు. ఇక్కడ సీడాప్ ద్వారా జరిగే శిక్షణా కార్యక్రమాలను, విజయగాధలను డిఆర్‌డిఎ పిడి ఎ.కల్యాణచక్రవర్తి మంత్రికి వివరించారు. ప్రభుత్వ ప్రైవేటు బాగస్వామ్యంతో దీనదయాల్ పథకం కింద ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో సైతం నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు కొరవడ్డాయన్నారు. మార్కెట్‌లోని డిమాండ్‌కు అనుగుణంగా సరికొత్త కోర్సులతో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజుపాటు, డిఆర్‌డిఎ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఏపిడి సావిత్రి, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, జిల్లా ఉపాది అధకిఆరి డి.ఆరుణ, జిల్లా నైపుణ్య అధికారి గోవిందరావు, డిఆర్‌డిఎ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డీసీసీబీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం -మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, జూలై 6 ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) అభివృద్ధికి అన్ని విధాల సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. బ్యాంకు సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నాబార్డు సహకారంతో డీసీసీబీ ఏర్పాటు చేసిన రెండు సంచార వాహనాలను శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర ్భంగా బ్యాంకు ఆవరణలో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే గత పదేళ్ళుగా సహకార బ్యాంకు ఎంతో అభివృద్ధి సాధించిందని ప్రశంసించారు. బ్యాంకు సేవలు ప్రజలకు చేరువ అయ్యాయన్నారు. నిరక్షరాస్యులైనప్పటికీ వేలాది మంది రైతులకు సహకార బ్యాంకులు ఎంతో విలువైన సేవలను అందిస్తున్నాయని అభినందించారు. ప్రతి మండలంలో డీసీసీబీ బ్యాంకు శాఖను ప్రారంభించేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఎమ్మెల్యే అదితిగజపతిరాజు మాట్లాడుతూ రైతులకు ఎంతగానో సహాయ సహకాలను అందిస్తున్న డీసీసీబీని అభినందించారు. సహకార దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సహకార అధికారి పి.రమేష్ మాట్లాడుతూ సహకార బ్యాంకుకు అనుబందంగా జిల్లాలో 65 ప్రాథమిక సహకార సంఘాలు పని చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ సి.హెచ్ ఉమామహేశ్వరరావు, సబల రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షురాలు సరస్వతి, జాయింట్ కలెక్టర కె.కార్తీక్, నాబార్డు డిడిఎం టి.నాగార్జున, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## విద్యుత్ ఘాతంతో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన చిన్న శ్రీను

విజయనగరం జూలై 6 ప్రభాతవార్త ప్రతినిధి :



మెంటాడ మండలంలోని మీసాల పేటలో నిన్న విద్యుత్ ఘాతంతో అకాల మరణం చెందిన దంపతులు కోరాడ ఈశ్వరరావు, బార్య ఆదిలక్ష్మి కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు పరామర్శించారు. శనివారం ఆయన మీసాల పేటలోని ఈశ్వరరావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల్ని కలుసుకుని వారి స్థితి గతులు తెలుసుకుని వారికి అండగా ఉంటామని తెలియజేస్తూ వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, మండల పరిషత్ అధ్యక్షుడు సన్యాసినాయుడు, జిల్లా ప్రాదేశిక సభ్యుడు ప్రతినిధి రత్నాకరనాయుడు, వైస్ ఎంపిపి ఇతర మండల వైఎస్సాఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన సర్పంచ్



శృంగవరపుకోట, జూలై 6 ప్రభాతవార్త :

మండలంలోని అమ్మపాలెం, మెట్టపాలెం గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు బ్యాగులు, బెల్ట్‌లను సర్పంచ్ దేవాపురపు మీనా ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇందుకూరి సుధారాజు, బుద్దరాజు మురళీమోహనరాజు, వార్డు మెంబర్లు దేవాపురపు శ్రీరాము, గ్రామస్తులు, సత్యం, సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## పురుగుల మందు తాగి మహిళ మృతి

చీపురుపల్లి, జూలై 6 ప్రభాతవార్త :



మండలంలోని పేరు గ్రామానికి చందిన బొమ్మిరోతు పార్వతి పురుగుల మందు తాగి ఆత మ్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనలో శనివారం ఉదయం విజయనగరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్.ఐ కె.కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఎస్.ఐ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పేరిపి గ్రామానికి చెందిన బొమ్మరోతు పార్వతీ జూలై 1వ తేదీన పురుగులు మందు సేవించి ఆత్మహత ్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. మృతురాలికి మెంటల్ డిసీజ్‌తో బాధపడుతున్నట్లు ఆయన తెలిపారు. వ్యాధిలో తగ్గుదల కనిపించకపోవడంతో ఇక నయం కాదన్న ఆందోళన చెంది తన కుమార్తె బొంగురోతు పార్వతీ విషం తాగినట్లు తల్లి గొర్రె సత్యవతి తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## ఎందుకీ హేల...ఎందుకింత గోల...!.

### బొంకుల దిబ్బ-బాతాఖానీ-

విజయనగరం, జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి



కలిశెట్టికి కలిసొచ్చింది...అప్పల నాయుడికి ఎంపీ అభ్యర్థిత్వం దక్కింది...ఆయన అనుకోకుండానో...లేక జనమంతా అనుకుంటేనో ఎకాఎకిన ఎంపీ పదవి కూడా అక్కున చేరింది...ఇక్కడి వరకూ బాగానే ఉంది..కానీ ఆ తర్వాతే కాస్త ఎబ్బెట్టుగా అనిపిసో ్తంది...ఎందుకంటే, ఆయన వ్యవహరిస్తున్న తీరు అలా ఉంది కాబట్టి...ఎంపీగా గెలిచిన తర్వాత ఆయన సాధించిందీ...శోధించిందీ ఏమీ లేదు...కేంద్ర మంత్రులను కలిసి ఉత్తరాలు ఇవ్వడం తప్పించి పార్లమెంటులో ఆయన మాట్లాడింది ఒక్క ముక్క కూడా లేదు...ఇదే కూటమికి చెందిన శబరి పార్లమెంటులో బెనర్జీని ఉతికి ఆరేసిన సందర్భాన్ని ఉటంకిస్తూ మన వాడు ఇలా ఎందుకు చెయ్యలేదు అనుకోవడంతో పాటు "ఉత్తరాయణంలో ఈ ఉత్తరాల గోలేంటి మహాప్రభో" అని నసుగుతున్నారు...అయితే, రాజధాని అమరావతి నిర్మాణానికి ఆయన తొలి జీతం అందించడాన్ని మాత్రం జనం అభినందిస్తున్నారు..అంత మాత్రాన ప్రతీదాన్నీ భూతద్దంలో చూపించడాన్ని మాత్రం తప్పుబడుతున్నారు...ప్రత్యేకించి ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయన తొలిసారిగా పార్లమెంటరీ నియోజకవర్గానికి వచ్చారు. అయితే, ఈ రావడం అనేది మామూలు రేంజ్‌లో లేదు...విశాఖ విమానాశ్రయం నుంచి పదుల సంఖ్యలో కార్లతో ర్యాలీగా విజయనగరం వచ్చారు...విశాఖలో ఎవడి గోల వాడిదే అనే చందంగా ఉంటుంది. ఎవడి గురించి ఎవడూ పట్టించుకోడు...కానీ మన అప్పల నాయుడు మాత్రం విశాఖలో కార్ల ర్యాలీలో విక్టరీ సింబల్ చూపిస్తూ విజయనగరం చేరుకున్నారు....ఇదే జనంలో చర్చనీయాంశమైంది...సింపుల్‌గా ఉండమని, ఉండాలని ఓ పక్క సీఎం చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ చెబుతుంటే ఈయనేమో తగుదునమ్మా అంటూ ఇంత రచ్చ చెయ్యడం ఎందుకని, ఇంత అవసరమా అని జనం గుసగుసలాడుతున్నారు... విజయనగరం వచ్చాక ప్రెస్‌మీట్ పెట్టారు...అందులో కూడా ఉత్తరాంధ్రా గురించి గానీ, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని సమస్యలు, వాటి పరిష్కారం గురించి ఏమైనా చెప్పారా అంటే అదీ లేదు...ఎంతసేపూ "పరనింద-ఆత్మస్తుతి"లాగానే సాగింది...కొనసాగింది...జనరంజకమైన పాలన అందించలేక పోయాడు కాబట్టే జగన్ ఓడిపోయాడనేది జగమెరిగిన సత్యం...గెలిచిన కూటమి సభ్యుడిగా ఏం చేస్తామో అది స్పష్టంగా చెప్పకుండా సాగదీశారు...వీటన్నింటినీ నిశితంగా అవలోకిస్తున్న జనం ఆయనకో సలహా ఇస్తున్నారు...మంచి సూచన చేస్తున్నారు...కనీసం ఇప్పటికైనా "అతి వినయం-ధూర్త లక్షణం" లాంటి వాటినన్నీ ఆపి ఉత్తరాంధ్రా గురించి, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని సమస్యలు, వాటి పరిష్కారంపై దృష్టి సారించడమే కాకుండా పదవికి వన్నె తెచ్చే విధంగా పార్లమెంటులో గళం విప్పాలని కోరుతున్నారు..ఆశిస్తున్నారు...ఆకాంక్షిస్తున్నారు..మరి ఆయన, ఆయనకు వంత పాడుతున్న వంది మాగధులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి...!.

## పాఠశాలల విద్యే ఉన్నత భవిష్యత్‌కు పునాది

చీపురుపల్లి, జూలై 6 ప్రభాతవార్త :



మండలంలోని మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో చీపురుపల్లి మండల స్థాయి స్టూడెంట్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కళా వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వద్యార్థుల దశ మార్చేది విద్యేనని చీపురుపల్లి ఎమ్మెల్యే కమిడి అన్నారు. పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తాని ఆయన అన్నారు. విద్యతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యత వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కూటమి నాయకులు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు రౌతు కాఉనాయుడు, ఆర్‌సిసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము సెట్ల చోరీ కేసులో నిందితులు అరెస్టు

### బొబ్బిలి డిఎస్‌పి శ్రీనివాసరావు వెల్లడి

గజపతినగరం, జూలై 6 ప్రభాతవార్త



ట్రాక్టరుతో పాటు దమ్ము సెట్లు చోరీకి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బొబ్బిలి డిఎస్పి పి.శ్రీనివాసరావు వెల్లడించారు. స్తానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన మనిపురి గోవింద, జిన్నాం గ్రామానికి చెందిన ఇజ్జురోతు సత్యనారాయణ తమ తమ దమ్ము సెట్లు చోరీకి గురయినట్లు గజపతినగరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారని తెలిపారు.దీంతో దర్యాప్తులో భాగంగా బొలేరా వాహనంలో విజయనగరంలో అమ్మకానికి తీసుకువెళ్తుండగా గజపతినగరం పైడితల్లి అమ్మవారి గుడి వద్ద తమకు లభించిన సమాచారంతో దాడులు నిర్వహించామన్నారు. గుర్ల మండలం లవిడాం గ్రామానికి చెందిన మీసాల గోవింద, మెరకముడిదాం మండలం భైరిపురానికి చెందిన కొంద్రు గౌరినాయుడుతో పాటు వీరికి సహకరించిన లవిడాం గ్రామానికి చెందిన గొర్లె నరేంద్ర, కొంకి పైడిరాజులను అదుపులోనికి తీసుకుని విచారించగా నేరం అంగీకరించినట్లు డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. అలాగే గరివిడి, గుర్ల, బుదరాయవలస పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వీరు చేసిన నేరాలు కూడా అంగీకరించడంతో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని జరిగిన దొంగతనాల చోరీ సొత్తు చేపట్టే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ 5 లక్షల 5 వేల రూపాయిల వరకు ఉంటుందని అలాగే వారి నుంచి ట్రాక్టర్ , బొలేరో వాహనాలను సీజ్ చేయడం జరిగిందని డిఎస్పి వివరించారు. ఈ దాడుల్లో సిఐ ఎస్‌వి ప్రభాకర్ ఆధ్వర ్యంలో చేపట్టిన బృందాన్ని ఆయన అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యు.మహేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలతోనే చిన్నారులకు మనో వికాసం : సిడిపిఓ ప్రసన్న

నెల్లిమర్ల, జూలై 6 ప్రభాతవార్త :



అంగన్‌వాడీల కేంద్రాలతోనే చిన్నారులకు మనో వికాసం కలుగుతుందని సిడిపిఓ ప్రసన్న అన్నారు. మండలంలోని కొత్తపేట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చిన్నారులను ప్రత్యేక ఆకర్షణగా తయారు చేసి వారి తల్లిదండ్రులతోనూ, గ్రామస్తులతోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ప్రసన్న మాట్లాడుతూ మూడేళ్ల వయసు నిండిన ప్రతి చిన్నారిని తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె సూచించారు. మంచి పౌష్టికాహారంతో పాటు మనో వికాస ఆటపాటలు ఉంటాయని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య అందుతుందని అన్నారు. విద్యపై ఆసక్తి పెరిగేలా అంగన్‌వాడీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కమిటి ప్రధాన కార్యదర్శి గురాన చక్రి, ఎంపీటీసీ మిరప శాంతకుమారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ బోధకురాలు గురాన లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.